ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

గురువారం 16 జులై 2026 | సంపుటి: 1 సంచిక: 29 పేజీలు 12 వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

## 1.27 లక్షల కోట్లతో సెమికాన్ 2.0

**రూ. 62,500 కోట్లతో మొబైల్ తయారీ స్కీమ్**

**కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు**

సెమీకండక్టర్లు, మొబైల్ తయారీ రంగానికి ఊతమిచ్చేలా కేంద్ర క్యాబినెట్ రూ. 1.9 లక్షల కోట్ల భారీ ప్యాకేజీని ప్రకటించింది. బుధవారం న్యూఢిల్లీలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో దేశాన్ని గ్లోబల్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పలు ప్రోత్సాహకాలను రూపొందించారు.

**- న్యూఢిల్లీ, జులై 15 (సింగిడి)**

2





అమెరికాలో ట్రంప్ చిత్రంతో

## కొత్త డాలర్ నాణెం

**అమెరికా 250వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా కొత్త నాణెం**

**ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ చిత్రంతో 1 డాలర్ నాణెం విడుదల**

**దేశభక్తికి, స్వేచ్ఛకు ప్రతీకగా ఈ నాణెం అని తెలిపిన ట్రెజరీ**

2

గులాబీ రచ్చకు

# అమెజాన్ బ్రేక్!

## ఫ్యూచర్ సిటీలో భారీ పెట్టుబడులకు శ్రీకారం

గ్లోబల్ కంపెనీల దృష్టి తెలంగాణ వైపు

విమర్శల మధ్య పెట్టుబడుల పాలిటిక్స్‌కి కొత్త మలుపు

ఫ్యూచర్ సిటీకా... పాలిటిక్స్‌కా?... ప్రశ్నిస్తున్న నెటిజన్లు

**తెలంగాణ రాజకీయాల్లో ఫ్యూచర్ సిటీ చుట్టూ సాగుతున్న వాదోపవాదాల మధ్య ఇప్పుడు పెట్టుబడులే అసలు చర్చగా మారుతున్నాయి. ఒకవైపు ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు గుప్పిస్తుండగా... మరోవైపు గ్లోబల్ సంస్థల ఆసక్తిని చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని తన అభివృద్ధి అజెండాకు ప్రతీకగా నిలబెట్టే ప్రయత్నం చేస్తోంది. ఇలాంటి సమయంలో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులకు అమెజాన్ ముందుకు రావడం... రాజకీయ చర్చను ఒక్కసారిగా కొత్త దిశలోకి మళ్లించింది. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే... విమర్శలు బలమా? పెట్టుబడులే సమాధానమా?**

**- హైదరాబాద్ బ్యూరో,జులై 15 (సింగిడి)**



**ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టా? రాజకీయ ప్రతిష్ఠా?**

ఫ్యూచర్ సిటీని తెలంగాణకు భవిష్యత్ ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు, గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌లకు కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టును కేవలం మరో నగర విస్తరణగా కాకుండా... తన పాలనకు గుర్తింపుగా నిలిచే అభివృద్ధి చిహ్నంగా మలచాలనే సంకల్పంతో ఉన్నారనే చర్చ జరుగుతోంది.

**బీఆర్ఎస్ అభ్యంతరాలు... కాంగ్రెస్ ప్రత్యుత్తరం**

ఫ్యూచర్ సిటీ కోసం భూసేకరణ, ప్రణాళిక, అమలు విధానాలపై బీఆర్ఎస్ మొదటి నుంచీ ప్రశ్నలు లేవనెత్తుతోంది. రైతుల ప్రయోజనాలు, భూముల విలువ, పారదర్శకత వంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తోంది. అయితే కాంగ్రెస్ మాత్రం ఇవన్నీ అభివృద్ధిని అడ్డుకునే రాజకీయ విమర్శలేనని కొట్టిపారేస్తోంది. తెలంగాణకు ప్రపంచ స్థాయి పెట్టుబడులు తీసుకురావడమే తమ లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది.

**విమర్శలకు పెట్టుబడులతో సమాధానం..**

ఈ నేపథ్యంలో అమెజాన్ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నట్లు వెలువడిన పరిణామం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రభుత్వం దీన్ని తమ పారిశ్రామిక విధానంపై అంతర్జాతీయ సంస్థల విశ్వాసానికి నిదర్శనంగా ప్రచారం చేస్తోంది. విమర్శలకు మాటలతో కాదు... పెట్టుబడులతో సమాధానం చెప్పాలని చూస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**భవిష్యత్తు రాజకీయంలా రేవంత్ లక్ష్యం.?**

ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు విజయవంతమైతే... అది తెలంగాణ ఆర్థిక వ్యవస్థతో పాటు రాజకీయ సమీకరణాలపైనా ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఉద్యోగాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు పెరిగితే... అదే కాంగ్రెస్‌కు రాజకీయ బలంగా మారే అవకాశం ఉంది. అందుకే ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందనే చర్చ సాగుతోంది.




**ప్రాజెక్టుపై పోరు... అసలు లక్ష్యం ఏమిటి?**

ఒకవైపు బీఆర్ఎస్ ప్రశ్నలు... మరోవైపు కాంగ్రెస్ సమాధానాలు... మధ్యలో గ్లోబల్ పెట్టుబడులు. ఈ మూడు పరిణామాలు కలిసి ఫ్యూచర్ సిటీని తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన అంశంగా మార్చేశాయి. ఇప్పుడు చర్చ కేవలం భూసేకరణ గురించి కాదు... తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి నమూనా గురించీ సాగుతోంది. చివరిగా రాజకీయాలు ఎన్నికలు గెలిపించొచ్చు... కానీ పెట్టుబడులే అభివృద్ధిని నిలబెడతాయి. విమర్శలు శీర్షికలు అవుతాయి... పరిశ్రమలు ఉద్యోగాలు ఇస్తాయి. ఫ్యూచర్ సిటీపై తుది తీర్పు రాజకీయ సభలు ఇవ్వవు... అక్కడికి వచ్చే పెట్టుబడులు, ఏర్పడే ఉపాధి, కనిపించే అభివృద్ధే ఇస్తాయి.



ప్రభుత్వ పాఠశాలల్లోనే

## భవిష్యత్

స్కూళ్లను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది

**ఇక్కడ చదివితేనే మెరుగైన భవిష్యత్**

**సిఎం కావచ్చనడానికి నేనే ఉదాహరణ**

**కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలకు ప్రారంభం**

**క్రీడల్లో అయినా రాణించాలని సిఎం రేవంత్ హితవు**

గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు చేరలేదని.. ఎక్కువ మంది ప్రైవేటుకు వెళ్లారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించామని రేవంత్ చెప్పారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలను సీఎం ప్రారంభించారు.

**మహబూబ్‌నగర్, జూలై 15 (సింగిడి)**

2

పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా

## ప్రోత్సాహం

**గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నాం**

**మా ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదు**

**పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు 9 టిఎంసిల నీటికి యత్నం**

**దివిటిపల్లిలో అమరరాజా బ్యాటరీ ప్రారంభించిన సిఎం రేవంత్**

## విద్యాసంస్థల్లో డ్రగ్స్ నిరోధానికి కఠిన చర్యలు

జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాల్సిందే

**ఈగిల్ అధికారులకు డిజిపి ఆనంద్ సూచన**

విద్యాసంస్థల్లో డ్రగ్స్‌పై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలని ఈగల్ విభాగంలోని అధికారులకు తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ స్పష్టం చేశారు. డ్రగ్స్ నిరోధించడంపై బుధవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో ఈగల్ అధికారులతో సి.వి. ఆనంద్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో 'యాంటీ డ్రగ్స్ అండ్ సేఫ్టీ కమిటీలు' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి విద్యాసంస్థలో క్యాంపస్ సేఫ్టీ కో ఆర్డినేటర్ నియామకం తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు.

**హైదరాబాద్,జూలై15 (సింగిడి):**



2

## సమర్థవంతంగా పోక్సో చట్టం అమలు

**షాబాద్ ఘటనలో బెయిల్ రావడం పోలీసుల వైఫల్యం**

**పోక్సో కేసుల్లో కఠినంగా వ్యవహరిస్తే మంచిది**

**సిఎం రేవంత్‌కు పవన్ కళ్యాణ్ లేఖ**

పోక్సోచట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు చిన్నారులపై లైంగిక నేరాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. బాధితులకు వేగవంతమైన న్యాయం అందించేందుకు పలు కీలక ప్రతిపాదనలను ఆయన లేఖలో పొందుపరిచారు.

**హైదరాబాద్,జూలై15 (సింగిడి)**



2

## భారత్ పెట్టుబడుల్లో 25 శాతం మనరాష్ట్రానికే



**త్వరగా అనుమతులు ఇవ్వడం వల్ల పెట్టుబడుల రాక**

**దాల్మియా సిమెంట్ పరిశ్రమ రెండో ప్లాంట్ విస్తరణ**

**శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్**

**జగన్‌ది హింట్ అండ్ రన్ పార్టీ అంటూ విమర్శలు**

రాష్ట్రంలో అనుమతులు త్వరగా ఇవ్వడం వల్లే భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. భారత్‌కు వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయని అన్నారు. పొరుగు రాష్ట్రాలతో పోటీపడి పరిశ్రమలను తీసుకొస్తున్నామని చెప్పారు. వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలం చిన్నకొమెర్లలో దాల్మియా సిమెంట్ పరిశ్రమ రెండోప్లాంట్ విస్తరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. దాల్మియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో పునీత్ దాల్మియాతో కలిసి లోకేశ్ భూమిపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

**కడప,జులై 15 (సింగిడి)**

2

ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై

## కేంద్రమంత్రితో కేటీఆర్ భేటీ

కేంద్ర, రాష్ట్రాలు చెరో రూ.250 కోట్లు ఇస్తే ప్లాంట్ ప్రారంభించవచ్చని ప్రతిపాదన

2

**ప్లాంట్ తెరిస్తే 6,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుందని వివరణ**

**కేటీఆర్ వినతిపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి కుమారస్వామి**

**హామీ నెరవేర్చకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించిన కేటీఆర్**



తెలంగాణలోని ఆదిలాబాద్‌లో గత కొన్నేళ్లుగా మూతపడి ఉన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కర్మాగారాన్ని తక్షణమే పునరుద్ధరించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

**- న్యూఢిల్లీ, జులై 15 (సింగిడి)**




అమృత్ భారత్ కింద

## రైల్వే స్టేషన్ల ఆధునీకరణ

**రూ.26 కోట్లతో హై-టెక్ సిటీ రైల్వే స్టేషన్ పునరుద్ధరణ**

**దక్షిణ మధ్య రైల్వే అధికారుల వెల్లడి**

హైదరాబాద్‌లో రూ. 26 కోట్ల వ్యయంతో పునరుద్ధరించిన హై–టెక సిటీ రైల్వే స్టేషన్ భారతీయ రైల్వే' అమృత్ భారత్ స్టేషన్ పథకం' కింద రైలు మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం జరిగింది. ప్రయాణీకుల అనుభవాన్ని మెరుగుపరచడం పట్ల తన సంకల్పంలో భాగంగా, దేశవ్యాప్తంగా వివిధ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధిని చేపట్టింది. ఈ దిశలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో, 40 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధికి ఎంపిక చేయబడినాయి. వీటిలో, బేగంపేట్ , వరంగల్ మరియు కరీంనగర్ అనే మూడు స్టేషన్లను ఇప్పటికే పునరాభివృద్ధి చేయడం ప్రారంభించారు.

**హైదరాబాద్,జూలై15 (సింగిడి)**

2

## సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు చేపట్టాలి

రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, జూలై 15(సింగిడి)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, రైతులను ఉద్దేశించి సీఎం చేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని ఆరోపించారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)–2023లోని సంబంధిత నిబంధనల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలని పోలీసులను కోరారు. చట్టం ముందు అందరూ సమానమేనని, ముఖ్యమంత్రి సహా ఎవరూ చట్టానికి అతీతులు కాదని చందర్ పేర్కొన్నారు.

## నదుల అనుసంధానంతోనే కరువు నివారణ

పెన్నా- వంశధార నదుల అనుసంధానం లక్ష్యం

**పట్టిసీమతో గోదావరి తరలింపు చేపట్టి చూపాం**

**గంగా-కావేరి నదుల అనుసంధానం చేస్తే తిరుగుండదు**

**కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి**

**మార్చి 2027 నాటికి పోలవరం జాతికి అంకితం చేస్తామన్న చంద్రబాబు**

నదుల అనుసంధానం పూర్తి చేస్తే.. రాష్ట్రానికి కరవు ఉండదని స్పష్టం ముఖ్యమంత్రి చంద్రబాబు చేశారు. పెన్నా–వంశధార నదుల అనుసంధానం చేయాల నేది లక్ష్యమని పేర్కొన్నారు.

**విజయవాడ,జూలై15 (సింగిడి)**

2



ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం
16 జులై 2026



## అమృత్ భారత్ కింద రైల్వే స్టేషన్ల ఆధునీకరణ

ఇదే ఉత్సాహంతో, హైదరాబాద్‌లోని హై-టెక సిటీ రైల్వే స్టేషన్‌లో రూ.26 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఈ స్టేషన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై 17న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి,'అమృత్ భారత్ స్టేషన్ పథకం' కింద హైటెక సిటీ రైల్వే స్టేషన్‌లో జరిగిన రూపాంతరాన్ని ప్రదర్శించడానికి మరియు పునరాభివృద్ధి ప్రాజెక్ట ముఖ్యవిశిష్టతలు మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇన్‌ఫ్రా) కె. ముత్యాల నాయుడు, దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక రిలేషన్స్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. శివ హర్ష,సికింద్రాబాద్ డివిజన్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (గతి శక్తి) శ్రీ ఆర్. మల్లికార్జున, సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కో-ఆర్డినేషన్) శ్రీ ఎస్.వరుణ్ బాబు మరియు ఇతర ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు. సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీధర్ మీడియా ప్రతినిధులకు ముఖ్యమైన వివరాలు తెలియజేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద భారతదేశవ్యాప్తంగా 1300కు పైగా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనిలో భాగంగా, తెలంగాణ రాష్ట్రంలో రూ. 2000 కోట్లకు పైగా వ్యయంతో 40 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.హైదరాబాద్ నగర పశ్చిమ కారిడార్‌లో ఉన్న హై-టెక సిటీ రైల్వే స్టేషన్‌ను రూ.26 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి చేసినట్లు సీపీఆర్‌ఓ తెలియజేశారు. ఈ స్టేషన్‌లో ప్రస్తుతం 12 మీటర్ల వెడల్పు గల పాదచారుల వంతెన, అదనపు లిఫ్టులు, ఎస్కలేటర్లు, ప్రయాణీకులకు అనుకూలమైన సూచికలు, మెరుగైన స్టేషన్ ముఖభాగం, కొత్త పోర్టికో వంటి ఆధునిక సౌకర్యాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రయాణీకులకు గానీ, రైలు సేవలకు గానీ ఎలాంటి పెద్ద అసౌకర్యం కలగకుండా ఉండేందుకు పునరాభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. హైటెక సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి భారతీయ రైల్వేల దూరదృష్టికి ప్రతీకగా నిలుస్తూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశ ఆర్థిక కేంద్రాలకు ప్రపంచ స్థాయి పట్టణ రవాణా మౌలిక సదుపాయాలను అందించాలనే సంకల్పానికి మరో మైలురాయిగా నిలిచింది. విశాలమైన ప్రయాణికుల ప్రాంగణాలు, విమానాశ్రయ స్థాయిలో ఆధునిక సౌకర్యాలు, సమకాలీన శిల్పకళా వైభవం, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన స్మార్ట్ ప్రణాళికతో ఈ స్టేషన్ సరికొత్త రూపును సంతరించుకుని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హైదరాబాద్ ఐటీ కారిడార్ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రయాణికులకు అత్యున్నత ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది.దేశంలోని అగ్రశ్రేణి సాంకేతిక మరియు ఆవిష్కరణకేంద్రాలలో ఒకటిగా వ్యాపారాలను, నిపుణులను, విద్యార్థులను మరియు ప్రపంచవ్యాప్త ప్రతిభావంతులను ఆకర్షిస్తూనే ఉన్నందున, ఈ స్టేషన్ యొక్క ఆధునిక మౌలిక సదుపాయాలు సుస్థిర పట్టణ రవాణాకు మరియు నిరాటంకమైన బహుళ రవాణా అనుసంధానానికి మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రూపాంతరం చెందిన ఈ రైల్వే స్టేషన్ కేవలం ఒక రవాణా కేంద్రం మాత్రమే కాదు; భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్నవికసిత భారతానికి ప్రతిబింబం. ఆవిష్కరణలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అత్యాధునికంగా తీర్చిదిద్దుతూ, ప్రపంచ ఐటీ గమ్యస్థానంగా హైదరాబాద్ స్థానాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రయాణికులకు మరింతస్మార్ట్, సురక్షితమైన, ప్రపంచ స్థాయి వాస్తవ రైలు ప్రయాణ అనుభవాన్నిఅందించేలా ఈ స్టేషన్ రూపుదిద్దుకుందన్నారు.

## అమెరికాలో ట్రంప్ చిత్రంతో కొత్త డాలర్ నాణెం

అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం 250వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చిత్రంతో కొత్త ఒక డాలర్ ($1) నాణేన్ని ముద్రించనున్నట్లు యునైటెడ్ స్టేట్స్ మింట్ ప్రకటించింది. ఈ విషయాన్ని ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ బుధవారం వెల్లడించారు.

ఈ నాణేనికి ఒకవైపు ట్రంప్ చిత్రం ఉండగా, దానిపై "లిబర్టీ", దిగువన "1776-2026" అనే సంవత్సరాలను ముద్రించారు. చిత్రానికి పక్కన "ఇన్ గాడ్ వుయ్ ట్రస్ట్" అని వాక్యం ఉంటుంది. నాణేనికి రెండో వైపు రెక్కలు విప్పిన గద్ద, దాని మధ్యలో 250వ సంఖ్యతో కూడిన రక్షణ కవచం (షీల్డ్) ఉంటుంది. దానిపై "యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా", "వన్ డాలర్" అనే అక్షరాలు ఉంటాయి.

ఈ సందర్భంగా స్కాట్ బెస్సెంట్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, "అమెరికా 250 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల వేళ, స్వేచ్ఛకు, దేశభక్తికి చిహ్నంగా ఈ కొత్త బంగారు నాణేన్ని యూఎస్ మింట్ ముద్రించనుంది. ట్రంప్ చిత్రంతో కూడిన ఈ నాణెం అమెరికా విలువలను, స్వేచ్ఛను పరిరక్షిస్తామన్న దేశ నిబద్ధతను చాటుతుంది" అని పేర్కొన్నారు. సాధారణంగా అమెరికాలో జీవించి ఉన్న అధ్యక్షుల చిత్రాలను కరెన్సీపై ముద్రించకూడదనే నిబంధన ఉంది. అయితే, 250వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికల కోసం చట్టంలో మినహాయింపులు ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. గతంలో 1926లో అప్పటి అధ్యక్షుడు కాల్విన్ కూలిడ్జ్ చిత్రంతో నాణేన్ని విడుదల చేసిన ఉదాహరణను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ట్రంప్ చిత్రంతో డాలర్ నాణేన్ని ఎప్పుడు విడుదల చేస్తారు, ఎన్ని ముద్రిస్తారు అనే వివరాలను ప్రభుత్వం ఇంకా వెల్లడించలేదు. కాగా, ఈ నిర్ణయంపై ప్రస్తుతం మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి.

## సమర్థవంతంగా పోక్సో చట్టం అమలు

తెలంగాణలో జరిగిన షాబాద్ ఘటనను ఉదాహరణగా ప్రస్తావించిన పవన్, బెయిల్‌పై విడుదలైన నిందితుడు ఆరుగురిని హత్య చేసిన సంఘటన తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. పోక్సో కేసుల్లో నిందితుల బెయిల్‌ను మరింత కఠినంగా పరిశీలించాలని, బాధితులు మరియు వారి కుటుంబాలకు పటిష్టమైన భద్రత కల్పించాలని సూచించారు. పోక్సో కేసులను దర్యాప్తు చేసే అధికారులకు తప్పనిసరిగా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆయన ప్రతిపాదించారు. బాలలతో సున్నితంగా వ్యవహరించడం, ఫోరెన్సిక ఆధారాలు, డిజిటల్ సాక్ష్యాల సేకరణ, కేసుల నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ అవసరమని పేర్కొన్నారు. బాధితుల వైద్య పరీక్షలను 24 గంటల్లో పూర్తి చేయాలని, కిట్ల వినియోగంతో పాటు ఆటెం, నివేదికలను వేగంగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు పవన్.. ఘటన స్థలాన్ని ఫొటోలు, వీడియోలతో తప్పనిసరిగా నమోదు చేయాలని, పోక్సో కేసుల్లో దర్యాప్తు, ఛార్జిషీట్ గడువులోగా పూర్తి కావాలని పవన్ పేర్కొన్నారు. సాధారణ కేసులను 60 రోజుల్లో, క్లిష్టమైన కేసులను 90 రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్ కేసులను జిల్లా ఎస్పీలు, రేంజ్ ఐజీలు ప్రతి నెల సమీక్షించాలని సూచించారు. ప్రతి పోక్సో కేసులో బాధితుల రక్షణ ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలని, అవసరమైతే పోలీసు పహారా, ఎస్కార్ట్ సౌకర్యం కల్పించడంతో పాటు వన్‌స్టాప్ సెంటర్లతో అనుసంధానం చేయాలని పవన్ ప్రతిపాదించారు. బెదిరింపులకు పాల్పడే లేదా నేర చరిత్ర ఉన్న నిందితులపై రౌడీషీట్లు తెరవాలని సూచించారు. పోక్సో కేసుల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ విడుదల చేయాలని, జిల్లా, రేంజ్, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక పోక్సో మానిటరింగ్ సెల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. పోలీసు, ప్రాసిక్యూషన్, మహిళా-శిశు సంక్షేమ శాఖల మధ్య సంయుక్త సమీక్ష సమావేశాలు నిర్వహించాలని కూడా సూచించారు. పోక్సో కేసుల్లో ప్రాథమిక విచారణ పేరుతో ఆలస్యం చేయకుండా వెంటనే ఈఎఫ్ఐ నమోదు చేయాలని, ఈఎఫ్ఐ నమోదు ఆలస్యం చేసిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ లేఖలో పేర్కొన్నారు. అలాగే పాఠశాలలు, హాస్టళ్లు, కోచింగ్ సెంటర్లు, ప్రార్థనా మందిరాల్లో పిల్లలపై లైంగిక నేరాల నివారణకు తప్పనిసరి రిపోర్టింగ్ వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. పిల్లలపై లైంగిక నేరాలను సాధారణ పరిపాలనా అంశంగా కాకుండా అత్యంత ప్రాధాన్యంతో చూడాలని పవన్ స్పష్టం చేశారు. తాను సూచించిన చర్యల అమలుపై 30 రోజుల్లో కార్యాచరణ నివేదిక అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. పోక్సో చట్టం సమర్థవంతమైన అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి వేగవంతమైన, ఖచ్చితమైన న్యాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

# పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా ప్రోత్సాహం

### గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నాం
### మా ప్రభుత్వానికి పాలసీ పెరాలసిస్ లేదు
### దివిటిపల్లిలో అమరరాజా బ్యాటరీ ప్రారంభించిన సిఎం రేవంత్

**మహబూబ్‌నగర్,జూలై15 (సింగిడి):**

తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా గత ప్రభుత్వాల పాలసీలను కొనసాగిస్తున్నామని, అందులో మంచివుంటే మరింత మెరుగ్గా ముందుకు సాగుతున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మా ప్రభుత్వానికి పాలసీపెరాలసిస్ లేదని అన్నారు. గత ప్రభుత్వాల పాలసీలను మరింత మెరుగుపర్చి ముందుకు తీసుకెళ్తున్నాం అని అన్నారు. 1994 నుంచి 2004వరకు చంద్రబాబునాయుడు, 2004 నుంచి 2014వరకు వైస్ రాజశేఖర్ రెడ్డి, 2014 నుంచి 2023డిసెంబర్ వరకుగత ప్రభుత్వాలు తీసుకువచ్చిన పాలసీలను మా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు. గతప్రభుత్వాలపాలసీల్లో ఉన్న మంచి మేం కూడా ప్రోత్సహిస్తున్నాం.. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మంత్రులు శ్రీధర్ బాబు,జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి,అమర రాజా గ్రూప్ ఛైర్మన్ గల్లా జయదేవ్,ప్రభుత్వ విప్ యన్నం శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ లు డీకే అరుణ,మల్లు రవి, ఉమ్మడి జిల్లా ఎంఎల్ఏ లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజరు జాజు హాజరయ్యారు. అమర రాజా గిగా కారిడార్‌లో కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ తయారీ యూనిట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ప్లాంట్ ఆవరణలో ముఖ్యమంత్రి మొక్క నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరరాజా అద్భుతమైన పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేసిందని, 1983 లో అమరరాజా చిత్తూరు జిల్లాలో మొదటిసం




స్థను ఏర్పాటు చేసిందన్నారు. అమర రాజా సంస్థ ఏర్పాటు చేసి 40 యేళ్లు అవుతోందన్నారు. అమర రాజా గ్లోబల్ సంస్థ.. అంటూ అమర రాజా కు దేశంలో పోటీ లేదన్నారు. చైనా, జపాన్, జర్మనీ, కొరియా లాంటి దేశాలను ఆదర్శంగా తీసుకుని అమర రాజా సంస్థ పనిచేస్తోందన్నారు. ప్రపంచంలో చైనా ఈవీవెహికిల్స్ కు లీడర్ గా ఉంది.. ఈవీ లో చైనాతో అమర రాజా సంస్థ పోటీ పడిపనిచేస్తోంది.. కాలుష్యం వేగంగా విస్తరిస్తోంది.. వాతావరణంలో మార్పులు వేగంగా వస్తున్నాయి.. ఎలినినో ప్రభావం కారణంగా వర్షాలు పడటం లేదు.. రైతులు ఇబ్బంది పడుతున్నారు.. కోవిడ్ తర్వాత వాతావరణంలోచాలా మార్పులు వచ్చాయని సిఎం అన్నారు. కాలుష్యం తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది.. కాలుష్య నియంత్రణలోఈవీవెహికిల్స్అవసరం ఉంది.. దివిటిపల్లి అమర రాజా యూనిట్ లో 700 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు..ఇందులో 400 మంది మహిళా ఉద్యోగులు ఉండటంమహిళా సాధికారిత కు నిదర్శనం.. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా పాలసీలుతీసుకువస్తున్నాం.. ప్రస్తుతం దేశ జీడీపీలో5 శాతం తెలంగాణ వాటా గా ఉంది.. కాని నేను దీనిపైన సంతోషంగా లేను.. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం.. 2034 నాటికి తెలంగాణను వన్ట్రిలియన్డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్నదే మా ధ్యేయం అన్నారు. అమర రాజా లాంటి సంస్థలు తెలంగాణ రైజింగ్ కు మద్దతుగా ఉంటున్నాయి.. తెలంగాణనుక్యూర్, ప్యూర్, రేర్ గా విభజించి పాలసీలు రూపొందించి ముందుకు వెళ్తున్నాం.. తెలంగాణ పరిశ్రమలు పెట్టాలంటే మౌలిక సదుపాయాలు ముఖ్యం.. పారదర్శకంగా విధానాలు రూపొందించుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.. ఢిల్లీకి రాజు అయినా తల్లికి బిడ్డ అన్నట్లు గా నేను పాలమూరుబిడ్డను. ఆదర్శవంతంగా జిల్లా గా మహబూబ్నగర్ ను తీర్చిదిద్దుతున్నాం.. ఒకప్పుడుకరువు జిల్లాగా ఉండే మహబూబ్నగర్ ఇప్పుడు ఇతరజిల్లాలనుదత్తత తీసుకునే స్థాయికి ఎదిగాం.. విద్య లో భాగంగా ట్రిబుల్ ఐటీ, ఇంజనీరింగ్ కాలేజీలు,ఏటీసీసెంటర్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ జిల్లాలో ఏర్పాటు చేశాం.. బ్లూ కాలర్ జాబ్ ల కోసం ఏటీసీలు, పాలిటెక్నిక లు ఏర్పాటు చేస్తున్నాం.. ఉమ్మడి జిల్లాలోని కల్వకుర్తి, బీమా, ఆర్డీఎస్, నెట్టంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం.. త్వరలోనే మహబూబ్‌గర్ జిల్లా ప్రజలకుశుభవార్త వినిపిస్తున్నాం. పక్క రాష్ట్రంతో సంప్రదింపులుజరుగుతున్నాయి.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు 90 టీఎంసీ లు సాధించే దిశగాచర్చలుజరుగుతున్నాయి.. డిండి ప్రాజెక్టుకు 30 టీఎంసీ కేటాయింపుల పై చర్చలుజరుపుతున్నాం.. పరిశ్రమలకు అనుకూల వాతావరణంసృష్టించి జిల్లా లో ఉపాధి అవకాశాలుకల్పిస్తాం.. పాలమూరు జిల్లాలో చాలా మంది రైతులు అమర రాజా కు భూములు ఇచ్చారు.. అత్యధిక ఉద్యోగాలు వాళ్లకుఇవ్వాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ఆర్ అండ్ బీ మినిస్టర్ గా గల్లాజరు దేవ్ తల్లి గల్లా అరుణ కొడంగల్ లో చాలా రోడ్లు మంజూరు చేశారు.. నేను రెండో సారి గెలవడానికి నాకు అవి ఉపయోగపడ్డాయని రేవంత్ అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే భవిష్యత్

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఒక్కో విద్యార్థినిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ.1.08లక్షలు ఖర్చు చేస్తోంది. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలి. చదువుల్లో రాణించకపోతే క్రీడల్లో రాణించాలి. క్రీడాకారులు మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలోని మాణిక్యాలను వెలికితీయాలి. విద్యార్థులు మైదానాల్లోనూ పోటీపడాలి. మీ భవిష్యత్తుకు నాదీ హామీ. క్రీడల్లో రాణించేవారిని ఉన్నతస్థాయిలో నిలిపే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ ప్రాంతంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతాం అని రేవంత్ అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివితే ముఖ్యమంత్రి అవ్వచ్చని... అందుకు తానే ఉదాహరణ అని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రభుత్వ స్కూళ్ళు కీలక పాత్ర పోషించాయని... చదివితే విద్యార్థులకు



ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు సీఎం రేవంత్. మొన్న గోల్డ్ మెడల్ సాధించిన ఈషా సింగ్ కు రూ.3 కోట్లు ఇచ్చామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని అన్నారు. 26వేల ప్రభుత్వ స్కూళ్లలో 18 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని..ప్రైవేట్ లో 11 వేల స్కూళ్ళు ఉంటే...33 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు సీఎం రేవంత్. ప్రభుత్వ స్కూళ్ల టీచర్ల అర్హతతో సగం కూడా ప్రైవేట్ టీచర్లకు లేదని.. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు లేక జనం ప్రైవేట్ బాట పడుతున్నారని అన్నారు సీఎం రేవంత్. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూళ్ళు పునరుద్ధరిస్తున్నామని... ప్రభుత్వ స్కూళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల్లో డ్రగ్స్ నిరోధానికి కఠిన చర్యలు

డ్రగ్స్ నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అవసరమైతే గుర్తింపును రద్దు చేసేందుకు సిఫార్సు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతతో పాటు డ్రగ్స్ నివారణ చర్యలపై సేఫ్టీ కమిటీలు ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీసు, విద్య, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను డీజీపీ సి.వి. ఆనంద్ ఆదేశించారు. విద్యార్థులకు సైకాలజిస్టులు, కౌన్సెలర్ల సేవలను అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. విద్య, ఆరోగ్య శాఖల సమన్వయంతో డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యమని తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ తెలిపారు. డ్రగ్స్ రహిత విద్యాసంస్థల కోసం త్వరలోనే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ విడుదల చేయనున్నారు. ప్రభుత్వానికి తుది ప్రతిపాదనలు సమర్పించే ముందు మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఐజీ పద్మజా రెడ్డి, ఎస్పీ గిరిధర్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ సీసీఐ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై కేంద్రమంత్రితో కేటీఆర్ భేటీ

బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమైన ఆయన, ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.కేటీఆర్‌తో పాటు సీసీఐ సాధన సమితి ప్రతినిధులు, రైతులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జోగు రామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తదితరులతో కూడిన ప్రతినిధి బృందం కేంద్రమంత్రిని కలిసింది. ఈ ప్లాంట్ పునరుద్ధరణ ద్వారా వెనుకబడిన ఆదిలాబాద్ ప్రాంతం యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, తద్వారా ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని కేటీఆర్ వివరించారు. దాదాపు 2,300 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్లాంట్‌కు ఏటా 4 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉందని, సుమారు 100 ఏళ్లకు సరిపడా సున్నపురాయి నిల్వలు అక్కడ ఉన్నాయని కేటీఆర్ గుర్తుచేశారు. ఇంతటి విలువైన ప్రభుత్వ ఆస్తి నిరుపయోగంగా మారి తుప్పు పట్టకుండా కాపాడాలని ఆయన కోరారు. సుమారు రూ.2,000 కోట్ల పెట్టుబడితో అక్కడ అత్యాధునిక ప్లాంట్‌ను ఏర్పాటు చేయవచ్చని ప్రతిపాదించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ.250 కోట్ల చొప్పున 'వయబిలిటీ గ్యాప్ ఫండింగ్' అందిస్తే, ప్లాంట్ కార్యకలాపాలను పునఃప్రారంభించవచ్చని కేటీఆర్ సూచించారు. దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 6,000 మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కేటీఆర్ విన్నపంపై కేంద్రమంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు అందించిన తరహాలోనే ఇక్కడి ప్లాంట్‌కు కూడా మద్దతు ఇవ్వాలని, లేనిపక్షంలో ఫ్యాక్టరీని తెరిపించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ పోరాటం, ఆందోళన తెలంగాణ ప్రయోజనాల కోసమే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వ్యక్తిగతంగా తనకు ఎలాంటి ద్వేషం లేదని, అయితే ఆయన తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను మాత్రమే తాము ప్రశ్నిస్తున్నామని తెలిపారు. ప్రజల దృష్టిని మళ్లించడంలో రేవంత్ రెడ్డి అందెవేసిన చేయి అని, ఆ విద్యలో ఆయన ఇప్పటికే నాలుగైదు పీహెచ్‌డీలు చేశారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 31 నెలలు గడుస్తున్నా, ఇప్పటికీ తమ పార్టీనే లక్ష్యంగా చేసుకోవడంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ చచ్చిన పార్టీ అని వ్యాఖ్యానిస్తున్న ముఖ్యమంత్రి, మరి మళ్లీ తమ పార్టీనే ఎందుకు టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని, దీనిపై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం కావాలనే రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి 76 పర్యాయాలు ఢిల్లీకి వెళ్లినా, రాష్ట్రానికి కనీసం 76 పైసలైనా తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ సహా పలు అంశాల్లో ఆధారాలు లేకుండా తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.




## భారత్ పెట్టుబడుల్లో 25 శాతం మనరాష్ట్రానికే

అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. సిమెంట్ ఉత్పత్తి రంగంలో దాల్మియా గ్రూప్ బలమైందన్నారు. దీంతో ఎంతో మందికి ఉపాధి లభిస్తోందని చెప్పారు. వైకాపా హయాంలో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ చాలా దెబ్బతిందన్నారు. మళ్లీ అభివృద్ధి స్థాయికి రాష్ట్రాన్ని తీసుకురావడానికి రెండేళ్లు అహర్నిశలు కష్టపడ్డామని చెప్పారు. రూ.3,100 కోట్లతో చేపడుతున్న ఈ పరిశ్రమ విస్తరణ పనులతో మరో 700 మందికి ఉపాధి లభించనుంది. ఈ సందర్భంగా మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నారా లోకేశ్ మరోసారి విరుచుకుపడ్డారు. జగన్ కడపకు పట్టిన క్యాన్సర్ గడ్డ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సొంత బాబాయి వివేకానంద రెడ్డిని చంపింది జగనే అని ఆరోజు పాదయాత్రలో చెప్పానని... ఈరోజు కూడా చెబుతున్నానన్నారు. జగన్ పార్టీ.. హిట్ అండ్ రన్ పార్టీ అంటూ దుయ్యబట్టారు. 'మాజీమంత్రి కొడుకు రోడ్డు ప్రమాదం చేసి ఒకరిని చంపితే తప్పుకాదా కొడుకు తప్పు చేస్తే ఒక కేంద్రమంత్రి వెంటనే సరెండర్ చేశారు. మీ మాజీమంత్రి తప్పు చేస్తే.. మీరేం చేశారు గతంలో జగన్ కారు టైర్ల కింద నలిగి ఒకరు చనిపోయారు. ఇవన్నీ వీళ్లకు చిన్న విషయాలులానే ఉంటాయి' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రాహ్మణీ స్టీల్స్‌కు అప్పట్లో ఎకరాకు రూ.19 వేల చొప్పున 11 వేల ఎకరాలు కేటాయించారని మంత్రి తెలిపారు. బ్రాహ్మణీ వల్ల లబ్ధి పొందింది.. గాలి జనార్దన్ రెడ్డి, జగన్ రెడ్డిలు మాత్రమే అని అన్నారు. లీగల్ ప్రాసెస్ చూసుకొని ఆ భూములను స్వాధీనం చేసుకుంటున్నామని చెప్పారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో చేసిందేమీ లేదని విమర్శించారు. జగన్ హయాంలో 250 మంది మత్స్యకారులు చనిపోతే ఒక్కరికీ పరిహారం ఇవ్వలేదని అన్నారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో బాధిత మత్స్యకారుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఒక్కొక్కరికీ రూ.10 లక్షల పరిహారం ఇచ్చినట్లు తెలిపారు. జగన్ హయాంలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని.. కూటమి ప్రభుత్వ హయాంలో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. మళ్లీ నోటిఫికేషన్‌లు ఇస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## తుంగతుర్తి వ్యవహారంలో వేలు పెట్టను

### జగ్గారెడ్డితో మంత్రి కోమటిరెడ్డి భేటీ
### గెలుపు లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు హితవు

**హైదరాబాద్,జూలై15(సింగిడి):**

తుంగతుర్తిలో నెలకొన్న వివాదాన్ని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చూసుకుంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ విషయంలో తాను జోక్యం చేసుకోనని స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని కోమటిరెడ్డి నివాసంలో ఆయనతో జగ్గారెడ్డి భేటీ అయ్యారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవుల విషయంలో నెలకొన్న వివాదంపై చర్చించారు. కోమటిరెడ్డితో భేటీ అనంతరం జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. తుంగతుర్తి అంశంలో కలగజేసుకునేందుకు కోమటిరెడ్డి ఆసక్తి చూపించడం లేదన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావాలంటే వరుసగా మూడేళ్లు పార్టీ కార్యకర్తగా కొనసాగాలనే ఏఐసీసీ నిబంధన ఉందన్నారు. తుంగతుర్తిలో మూడు, నాలుగు మండలాల్లో ఆ నిబంధనల ప్రకారం నియామకాలు జరగలేదన్నారు. ఈ వ్యవహారంపై ఈనెల 20లోపు నివేదిక ఇస్తానని తెలిపారు. ఇకపోతే చ్చే ఎన్నికల్లో తమ 120 సీట్లని... దక్షిణ తెలంగాణ, ఉత్తర తెలంగాణ స్వీప్ చేస్తామని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. బుధవారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి కోమటిరెడ్డి. రాహుల్ గాంధీ ప్రధాని కావడం తమ లక్ష్యమని... రాహుల్ గాంధీ గెలుపు కోసం అందరు కలిసి పని చేయాలని అన్నారు. కొంతమంది మంత్రి పదవి కోసం ఢిల్లీకి వెళ్లారని... తాను మంత్రి పదవి కోసం ఢిల్లీకి వెళ్లలేదని అన్నారు మంత్రి కోమటిరెడ్డి. తుంగతుర్తి విషయం అన్ని తెలిసిన వ్యక్తి జగ్గారెడ్డి చూసుకుంటారని.. లోకల్ ఎమ్మెల్యే అందరితో సమన్వయం చేసుకుంటాడని అన్నారు. .రోడ్ల మీదకు వచ్చి కొట్టుకోవద్దని... సమస్యలు ఉంటే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ దృష్టికి తేవాలని అన్నారు కోమటిరెడ్డి. 35ఏండ్ల నుండి ప్రజా జీవితంలో ఉన్నానని... 13వేల కోట్ల నిధులు,7వేల కోట్ల పంచాయితీ రాజ్ రోడ్లకు నిధులు తీసుకొచ్చానని అన్నారు.

## 1.27 లక్షల కోట్లతో సెమికాన్ 2.0

సెమీకండక్టర్లు, మొబైల్ తయారీ రంగానికి ఊతమిచ్చేలా కేంద్ర క్యాబినెట్ రూ. 1.9 లక్షల కోట్ల భారీ ప్యాకేజీని ప్రకటించింది. బుధవారం న్యూఢిల్లీలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో దేశాన్ని గ్లోబల్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పలు ప్రోత్సాహకాలను రూపొందించారు. సెమికాన్ 2.0 పథకం కింద సెమీ కండక్టర్ల డిజైన్, తయారీ సామర్థ్యాలను పెంచేందుకు ప్రభుత్వం రూ. 1.27 లక్షల కోట్లు కేటాయించింది. చిప్ డిజైన్, ఫ్యాబ్రికేషన్, ప్యాకేజింగ్, పరీక్షలు, పరిశోధన, అభివృద్ధి తదితర ఆరు రంగాలపై ఈ పథకం దృష్టి సారిస్తుంది. దీని ద్వారా రూ. 4 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రావాలని, రూ.2 లక్షల కోట్ల విలువైన సెమీకండక్టర్ ఉత్పత్తిని సాధించాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి ఐదేళ్ల పాటు అమలులో ఉండనుంది.

## నదుల అనుసంధానంతోనే కరువు నివారణ

వచ్చే మూడేళ్లలో రూ.35వేల కోట్లు ఖర్చు చేసి.. 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. గంగా-కావేరి నదుల అనుసంధానం చేయగలిగితే దేశానికి తిరుగుండదన్నారు. రెండేళ్లలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై రూ.24వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని కృష్ణా- గోదావరి జలాల పవిత్ర సంగమం వద్ద జలహారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తుల్లో కృష్ణవేణి - గోదావరి నదుల సంగమ ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జలాలకు పుష్పమాల, వస్త్రాలు, పసుపు- కుంకుమ సమర్పించారు. కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి ఇచ్చారు. మార్చి 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. గుంటూరు ఛానల్ ఆధునికీకరణకు ఈనెలలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తయ్యాయని, ఆగస్టు 14న అనకాపల్లిలో గోదావరి జలాలకు జలహారతి ఇస్తామని ప్రకటించారు. సెప్టెంబరు 1న వెలిగొండ ఫేజ్-1ప్రాజెక్టు జాతికి అంకితం చేస్తామన్నారు. ఎక్కడ నాకు పేరొస్తుందోనని.. నాడు పట్టిసీమ నిర్మిస్తుంటే అందరూ నన్ను విమర్శించారు. పట్టిసీమ ఒట్టిసీమ అన్నారు. విమర్శలు పట్టించుకొని ఉంటే పదేళ్లలో కృష్ణాడెల్టా ఏమయ్యేదో. వారి విమర్శలు పట్టించకోకుండా రూ.1300 కోట్లు ఖర్చు పెట్టి పట్టిసీమ పూర్తిచేశా. గోదావరి నుంచి కృష్ణానదికి 450 టీఎంసీలు తీసుకొచ్చాం. పట్టిసీమ వల్ల కరవు సీమ.. హార్టికల్చర్ హబ్‌గా తయారైంది. నీళ్లుంటే పరిశ్రమలు వస్తాయి, ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆపై ప్రముఖ ఇంజినీర్ కేఎల్ రావు 124వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ..శ్రీశైలం, నాగార్జునసాగర్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టుల నిర్మాణంలో కేఎల్ రావు కీలకపాత్ర పోషించారు. ఆయన విజయవాడలో జన్మించడం మన అదృష్టం. ముగ్గురు ప్రధానుల దగ్గర పనిచేసిన గొప్ప వ్యక్తి. నీళ్లు ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి జరుగుతుంది.ఆంధ్రప్రదేశ్‌కు అన్నపూర్ణగా ఖ్యాతి గడించిందటే కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలే కారణం. శ్రీశైలం, నాగార్జునసాగర్ నిర్మించకుంటే ఏపీ ఇబ్బంది పడేది. ఏడాదిలో పట్టిసీమ పూర్తి చేసి కృష్ణాడెల్టాను కాపాడిన ఘనత తెలుగుదేశం పార్టీదని వివరించారు. 80 టీఎంసీలతో 13 లక్షల ఎకరాలు స్థిరీకరించాం. గోదావరి నుంచి ఏటా 2వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తాయి. ఏడాదిలో గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి.. కియా ఫ్యాక్టరీ ఏర్పాటు చేశాం. అమరావతిని నిర్మిస్తుంటే విమర్శిస్తున్నారు. విజయవాడ, గుంటూరు, మంగళగిరి కలిపితే అమరావతి. 99శాతానికి పైగా రైతులు అమరావతికి భూములు ఇచ్చారు. ఆగస్టు 15 నాటికి సీడ్ యాక్సిస్ రోడ్డు పూర్తవుతుంది. సీడ్ యాక్సిస్ రోడ్డులో ప్రయాణిస్తే.. అమరావతి విశిష్టత తెలుస్తుందని సీఎం అన్నారు. ఇంజినీర్‌గా కేఎల్ రావు స్ఫూర్తి ప్రతి గ్రామానికీ తీసుకెళ్లేలా ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. పట్టిసీమ నుంచి గోదావరి జలాలు కృష్ణమ్మ చెంతకు చేరి ఈ డెల్టాను సస్యశ్యామలం చేస్తున్నాయన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు కృష్ణా నది నుంచి నీటి ప్రవాహం తగ్గిందని తెలిపారు. రైతులు పండించిన పంటలు తుఫాన్ల బారిన పడి నష్టపోతున్న దుస్థితి నుంచి రక్షించాలనే పట్టిసీమ ప్రాజెక్టు చేపట్టామని సీఎం వెల్లడించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్, హీరాకుడ్, కోసీ లాంటి ప్రధానమైన డ్యామ్‌ల నిర్మాణంలో కేఎల్ రావు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఐక్యరాజ్య సమితి తరఫున అంతర్జాతీయ జల నిపుణులుగా ఈజిప్ట్, సూడాన్ లాంటి దేశాల్లోనూ సేవలందించారన్నారు. విజయవాడలో పుట్టి ఎంపీగా ఎన్నికై ముగ్గురు ప్రధానుల వద్ద కేఎల్ రావు కేంద్రమంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు.

ప్రభాతవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం
16-7-2026



## ప్రభుత్వ పాఠశాలల్లోనే..

# అనుభవం గల ఉపాధ్యాయులు

**ఎఫ్‌డీఆర్ 'విజ్ఞాన్ సేతు సైన్స్ సెంటర్'ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల, విజయేంద్ర ప్రసాద్**

### సైన్స్ విప్లవంలో భాగస్వాములు కావాలని దాతలకు జేపీ విజ్ఞప్తి

**అల్వాల్, జూలై 15 (సింగిడి):** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయివేటు స్కూళ్ల కన్నా ఎక్కువ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని, ఇప్పుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ నేతృత్వంలోని ప్రజాస్వామ్య పీఠం (ఎఫ్‌డీఆర్) అల్వాల్ జెడ్.పి (బాలికలు) హైస్కూల్‌లో ప్రారంభించిన 'విజ్ఞాన్ సేతు సైన్స్ సెంటర'లు తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైతే విద్యాప్రమాణాలు ఫీజుల భారం లేకుండా మరింత మెరుగుపడతాయని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సైన్స్ పట్లభయం పోయి, శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించే శక్తి వస్తే.. విద్యలో గొప్పగా రాణించవచ్చన్నారు. పరిశోధన కేవలం స్కూల్ చదువుల్లోనే ఉండదని ఎండ, వాన, గాలి, వంటగది. అన్నిట్లో ఉందన్నారు. అందరికీ అన్ని సదుపాయాలూ అందించటం అసాధ్యమని మన పూర్వీకులు అనుకునేవారని, కానీ సైన్స్ వల్ల అందరికీ నచ్చిన ఆహారం, అన్ని రకాలసౌకర్యాలూ అందుబాటులోకి వచ్చాయన్నారు. ఒకప్పుడు అమెరికా నుండి ఓడ వస్తే తప్ప మనదేశంలో తినటానికి ఆహారం ఉండేది కాదని, కానీ శాస్త్రవేత్తల కృషి వల్ల ఎగుమతులు చేయగలుతున్నామన్నారు. అమ్మాయిల స్కూల్‌ని తమ సైన్స్ సెంటర్ ప్రారంభించటానికి జేపీ ఎంచుకోవటం అభినందనీయమన్నారు. సరైన లక్ష్యాలను ఏర్పరచుకుని ఈ బృహత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలోని అల్వాల్ జెడ్.పి బాలికల హైస్కూల్‌లో ఎఫ్‌డీఆర్ ఆధ్వర్యంలో 'విజ్ఞాన్ సేతు సైన్స్ సెంటర'ని శ్రీధర్ బాబు ప్రారంభించారు. మల్కాజ్‌గిరి లోక్‌సభ సభ్యులు ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యులు, ప్రముఖ సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్, పారిశ్రామికవేత్త కృష్ణ ప్రసాద్, డీఈఓ, జేసీ, రెవెన్యూ అధికారులు, స్కూలు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. ఎఫ్‌డీఆర్ బృందం ల్యాబ్ విశేషాలను అతిథులకు, ఉపాధ్యాయులకు వివరించారు. ఎఫ్‌డీఆర్, లోక్‌సత్తా వ్యవస్థాపకులు జేపీ మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో ఎదగటానికి వంద మార్గాలున్నాయని, కానీ వారిలోని మేధస్సు వికసిస్తేనే అది సాధ్యమవుతుందని అన్నారు. ఆ మేధస్సుకు అవసరమైన పాఠశాల విద్య సరిగా అందకపోవటం వల్ల తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో 80 శాతం మంది పిల్లల



తెలివితేటలు వృథా అవుతున్నాయన్నారు. ప్రభుత్వాలు ఏటా ఒక్కో పాఠశాల విద్యార్థిని మీద రూ.లక్ష పైగా ఖర్చు చేస్తున్నాచదువు రావటం లేదన్నారు. విషయాన్ని అర్థం చేసుకోవటం, ఆ పరిజ్ఞానాన్ని జీవితంలో ఉపయోగించ గలగటం విద్య లక్ష్యమని, అలాంటి నిజమైన విద్యకు సైన్స్ సబ్జెక్ట్ కీలకమన్నారు. అందుకోసమే బ్రిడ్జింగ్ ది గ్యాప్‌గా 'విజ్ఞాన్‌సేతుసైన్స్సెంటర'నిప్రారంభిస్తున్నామన్నారు. సైన్స్ సక్రమంగా నేర్చుకోవటం వల్ల మిగతా సబ్జెక్టులలో కూడా అవగాహన పెరుగుతుందని, భవిష్యత్తులో కెరీర్‌కి కీలకమైన 'స్టెమ్' (సైన్స్–టెక్నాలజీ –ఇంజినీరింగ్–మ్యాథ్స్) విభాగాల్లో అద్భుతంగా రాణించగలరన్నారు. ప్రభుత్వోద్యోగాల కోసం సమయం వృథా చేసుకోకుండా, అసలైన ఉపాధి అవకాశా లున్న మార్కెట్‌లో గొప్ప అవకాశాలను అందుకోగలరన్నారు. ఎన్నిసార్లు, ఎన్నిచోట్ల విఫలమైనా. అవకాశాలకు ముగింపు ఉండదనే ఆత్మవిశ్వాసం మంచి పాఠశాల విద్య ఉన్నవారిలోనే సాధ్యమవుతుందన్నారు.

తెలుసుకోవాలనే జిజ్ఞాస, ప్రశ్నించటం, శోధించటం, బట్టీపట్టి కాగితం మీద మార్కులు కాకుండా, నిజంగా కాన్సెప్ట్‌లను అర్థం చేసుకుని ఉపయోగించటం, క్లిష్ట సమస్యలను అవకాశాలుగా మలచుకోవటం, జీవితకాల శాస్త్రీయ దృక్పథం ఇటువంటి సైన్స్ సెంటర్ల ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఈ సైన్స్ విప్లవంలో అందరూ భాగస్వాములు కావాలని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో వీలైనన్నిచోట్ల స్కూళ్లలో ఎఫ్‌డీఆర్, లోక్‌సత్తా ఇటువంటి సైన్స్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తాయన్నారు. ఎన్నారైలు, కాస్త వనరులున్నవారు గ్రామాలు, మండ కేంద్రాల్లో, చిన్న పట్టణాలలో ఇటువంటి సైన్స్ సెంటర్‌లను ఏర్పాటు చేసేందుకు చొరవ తీసుకోవాలని, అవసరమైన సమాచారాన్ని, సాధనాసంపత్తి కోసం హైదరాబాద్‌లోని ఎఫ్‌డీఆర్ కార్యాలయాన్ని ఫోన్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించవచ్చన్నారు (98660 74025). తద్వారా లక్షలాది మంది పిల్లల భవిష్యత్తుకి తోడ్పడినవారవుతారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోను ఒక వెయ్యి (1000) ఇలాంటి విజ్ఞాన్ సేతులను ప్రారంభించాలని పిలుపునిచ్చారు. విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, తాను రోజువారీ జీవితంలో 'డబ్ల్యూ'ని ఎక్కువ ఇష్టపడతానని, ఎందుకు, ఏమిటి తదితర అనేక మౌలిక ప్రశ్నలు అందులో ఉండటమే అందుకు కారణమన్నారు. సినిమా, సైన్స్ విడదీయలేనివన్నారు. శాస్త్రీయ దృక్పథం లేకుండా సినిమా తీయలేమన్నారు. మంచి సినిమా చాలామందికి స్ఫూర్తినిస్తుందన్నారు.

విజయాన్ని, అపజయాన్నీ సహజంగా భావించి.. విద్యార్థులు థామస్ అల్వా ఎడిసన్‌లా పోరాడి గెలవగలగాలన్నారు. విద్య మీద ఖర్చు చేసే ప్రతి రూపాయి భవిష్యత్తుకు పెట్టుబడి అని ఈటల రాజేందర్ అన్నారు. విద్యార్థులు సాంకేతికతను సానుకూలతతో సద్వినియోగం చేసుకోవాల న్నారు. విమర్శనాత్మక దృష్టి పెరిగేలా చదువుకోవాలన్నారు. పిడుగు పడితే ఆకాశం నుండి అర్జునుడి రథం సీల జారిపడిందనే రోజుల్లా ఆలోచిం చవద్దన్నారు. కరోనా సమయంలో వేగంగా వ్యాక్సిన్ తయారుచేసింది హైదరాబాద్ అని, అటువంటి సామర్థ్యాన్ని సైన్స్ సెంటర్ల ద్వారా పాఠశాల విద్యార్థులు నేర్చుకుంటే తెలంగాణ అన్ని రంగాల్లో వేగంగా ప్రపంచస్థాయికి ఎదుగుతుం దన్నారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా అడిగిన పలు ప్రశ్నలకు పెద్దలు సమాధానం చెప్పారు. ఎటువంటి శాలువాలూ, సత్కారాలూ లేకుండా బిల్ బ్రైసన్ రాసిన 'ఎ షార్ట్ హిస్టరీ ఆఫ్ నియర్లీ ఎవ్రీథింగ్' పుస్తకాన్ని అతిథులకు జేపీ బహూకరించారు.

# ఆ ఫైలు ఏడుంది..?

## సమస్య నెలలోపే పరిష్కరిస్తా - సీఎం

## సింగిడి ఎఫెక్ట్.. కదిలిన ప్రభుత్వం..!






**హైదరాబాద్, జూలై 15 (సింగిడి):** మెప్మా ఉద్యోగుల వేతనాల సమస్యపై వెలుగులోకి వచ్చిన కథనం ప్రభుత్వ స్థాయిలో చర్చకు దారితీసింది. జూలై 8న సింగిడి ప్రచురించిన కథనంలో మెప్మా సిబ్బంది ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, నెలల తరబడి కొనసాగుతున్న వేతన వివక్ష, పరిపాలనా నిర్లక్ష్యం స్పష్టంగా ప్రస్తావించబడింది. ఆ కథనాన్ని ఆధారంగా చేసుకుని మెప్మా ఉద్యోగులు వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ సమస్యలను నేరుగా వివరించారు.

ఉద్యోగుల వినతిని శ్రద్ధగా విన్న ముఖ్యమంత్రి.. సంబంధిత ఫైలు ఎక్కడ పెండింగ్‌లో ఉందని ఆరా తీసి, మున్సిపల్ పరిపాలన శాఖ కార్యదర్శి వద్ద ఉందని తెలుసుకున్న వెంటనే దానిని పరిశీలించి నెల రోజుల్లో పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. సమస్యపై ప్రభుత్వం స్పందించేలా చేయడంలో బాధిత ఉద్యోగుల నిరంతర ప్రయత్నాలతో పాటు సింగిడి కథనం కీలక పాత్ర పోషించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సెర్ప్, మెప్మా సంస్థల విధులు ఒకే తరహాలో ఉన్నప్పటికీ, సెర్ప్‌కు వర్తించిన ఉత్తర్వులను మెప్మాకు అమలు చేయకుండా ప్రత్యేక జీవో లేదనే కారణంతో గత 15 నెలలుగా సగం వేతనాలే చెల్లించడం వందలాది మంది ఉద్యోగుల కుటుంబాలను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టింది. దాదాపు 280 మంది అధికారులు, సిబ్బంది ఈ వివక్షపై ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసినా ఆశించిన ఫలితం కనిపించలేదు.

## ఓటరు జాబితా సవరణను

# సద్వినియోగం చేసుకోండి

**ఆమనగల్లు, జూలై 15(సింగిడి):** ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్ ) కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిఆమనగల్ మున్సిపాలిటీలో 8వ వార్డు కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్, పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని కోరారు. కొత్త నమోదు, పేరు సవరణ, చిరునామా మార్పు, తొలగింపు వంటి ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత బూత్ లెవల్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కమటం రాధామ్మ వెంకటయ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుకు అత్యంత ప్రాధాన్యం ఉందని, ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా ప్రతి కుటుంబం బాధ్యతగా



వ్యవహరించాలని కోరారు. ప్రజల సహకారంతో సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌ఓ చంద్రకళ, గ్రామస్తులు రాజశేఖర్, మల్లేష్, జ్యోతి, మహబూబమ్మ, జంగయ్య పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తొలగింపునకు సంపూర్ణ మద్దతు

**మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**



**జవహర్ నగర్, జూలై 15 (సింగిడి):** ఆసియా ఖండంలోనే అతి పెద్ద డంపింగ్ కొండ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ తొలగింపునకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాడుతున్న అఖిలపక్ష జేఏసీ నాయకులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. బుధవారం స్థానికులు జేఏసీ ప్రతినిధులు ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ పట్టణీకరణలో భాగంగా జవహర్ నగర్ అతిపెద్ద పట్టణంగా వెలిసినందున ప్రజలకు ఇబ్బందిగా మారిన డంపింగ్ యార్డ్ ను ఇకనైనా దూర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఇంత పెద్ద డంపింగ్ యార్డ్ ఏ నగరంలో లేదని అది కేవలం హైదరాబాదులోని జవహర్ నగర్ లో ఉండడం జవహర్ నగర్ ప్రజలు బాధ వర్ణనాతీతమన్నారు. ఇప్పటికైనా పార్టీలకతీతంగా డంపింగ్ యార్డ్ తరలింపునకు ప్రతి ఒక్కరు సహకరించాలని డంపింగ్ యార్డ్ తరలింపునకు ప్రభుత్వం సహకరించేలా ఒత్తిడి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ నమోదు ను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



**కొడంగల్, జులై 15(సింగిడి):** బొంరాస్ పేట్ మండలం లోని వివిధ గ్రామ పంచాయతీ లలో ఎస్ ఐఆర్ నమోదు సరళిని మండలంలోని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కోట్ల యాదగిరి, శేరినారాయణ రెడ్డి లు పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. మండలంలోని బొంరాస్ పేట్, తుంకిమెట్ల, నాందార్ పూర్, తదితర గ్రామాల్లో బూత్ ల వారిగా సందర్శించి, బూత్ అధికారుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. బూత్ ఏజెంట్ ల సహకారాన్ని తీసుకుని, ప్రతి ఓటర్ వివరాలను తప్పుల్లేకుండా, ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. గడువు లోగా ఒక్క ఓటరు తప్పిపోకుండా ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు సుదర్శన్ రెడ్డి, హీరు నాయక్, రమణరెడ్డి, మాసాని వెంకటయ్య, బండశ్రీనివాస్, సలాం, సలీం, రామకృష్ణ, మల్లేష్ గౌడ్, శ్రావణ్ గౌడ్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**



**ఆమనగల్లు, జులై 15(సింగిడి):** ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక ఓటర్ జాబితా ప్రక్రియను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని బిఎల్ఏ నియోజకవర్గం కో ఆర్డినేటర్ ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ కోరారు. కడ్తాల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బివీల్ఏ కోఆర్డినేటర్ ఆయిళ్ళ % గౌడ్ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్ ) ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సూచనల మేరకు, నియోజకవర్గంలోని 271 మంది బిఎల్ఏలు క్షేత్రస్థాయిలో అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఓటరు జాబితా సవరణలో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను పరిశీలించుకుని, మార్పులు చేర్పుల కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం డిసిసి ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ ముదిరాజ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి కడ్తాల్ సర్పంచ్ బిక్షపతి, మైసిగండి సర్పంచ్ ప్రేమాల, యాదగిరి రెడ్డి, హీరా నాయక్, రామచంద్రనాయక్, మల్లేష్ గౌడ్, బ్రహ్మచారి బిచ్చ నాయక్ రాజేష్ మల్లయ్య సత్యం, జాంగిర్ అలీ రమేష్ గౌడ్, మల్లేష్, మ హేష్, తదితరులు పాల్గొన్నారు.

# బి.డి.ల్ భానూర్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు ప్రశంసనీయం





**ఎస్పీ పరితోష్ పంకజ్**


**వార్షిక తనిఖీలలో భాగంగా బి.డి.ల్ భానూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**పటాన్చెరు, జూలై 15 (సింగిడి):** వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ బి.డి.ల్ భానూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బి.డి.ల్ భానూర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పటాన్ చెర్వు డీఎస్పీ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేస్తూ, సర్వీస్ కాలమంతా ఉపయోగపడే ఈ కిట్ ఆర్టికల్ జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న, స్వాధీనపరుచుకున్న లేదా కేసులకు సంబంధించిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. అనంతరం స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని, మిస్సింగ్, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని అన్నారు. ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు అండగా నిలవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ కోసం పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామ పెద్దలు, యువతతో సత్సంబంధాలు కలిగి శాంతిభద్రతలకు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ హిస్టరీ షీటర్ల వివరాలను పరిశీలిస్తూ, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు కు భానూర్ పరిసర ప్రాంతం అత్యంత సమీపంలో ఉండటంతో, ఈ ప్రాంతంలో ఐటీ ఉద్యోగులు అధిక సంఖ్యలో నివాసం ఉండే అవకాశం ఉందని, వారి రాకపోకల కారణంగా ట్రాఫిక్ రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు తరచూ ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహిస్తూ, ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని సూచించారు. అదేవిధంగా, ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో పరిశ్రమలు ఉండటంతో వలస కార్మికులు (మైగ్రెంట్ లేబర్) ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఆస్తి సంబంధిత నేరాలు జరిగే అవకాశాలు కూడా అధికంగా ఉంటాయని తెలిపారు. ఆస్తి సంబంధిత నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను (క్రైమ్ ప్రోన్ ఏరియాలు) బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, పగలు–రాత్రి బీట్ విధుల్లో నిఘా పెంచాలని ఆదేశించారు. నేరాల నియంత్రణ, నేరాల ఛేదనలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎస్‌హెచ్‌ఓకు సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినప్పుడే పోలీస్ శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్–2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్–కాప్, హెచ్‌ఆర్‌ఎంఎస్, ఈ–సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి పట్టు సాధించి, నేరాల నియంత్రణలో సమర్థవంతంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు.

స్టేషన్ రికార్డులైన పార్ట్–1 నుండి పార్ట్–5 వరకు ఎలాంటి పెండింగ్ లేకుండా సీసీటీఎన్ఎస్–2.0లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సిబ్బందికి వర్టికల్ వారీగా విధులు కేటాయించాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు సూచించడం జరిగింది. విధుల పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. వెహికల్ నడిపేటప్పుడు, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీల సందర్భంగా జిల్లా ఎస్పీ గారి వెంట పటాన్ చెర్వు డీఎస్పీ ప్రభాకర్, బి.డి.ల్ భానూర్ ఎస్.హెచ్.ఓ విజయ్ కృష్ణ, ఎస్ఐ నాగలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

# "సర్" ఓటర్ మ్యాపింగ్ ను పర్యవేక్షించిన కూన శ్రీనివాస్ గౌడ్

**కుత్బుల్లాపూర్, జూలై 15 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్‌లో "సర్" ఓటరు మ్యాపింగ్ కార్యక్రమాన్ని డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ చంద్రగిరి నగర్‌లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు రషీద్ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమానికి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ఓటర్లతో మాట్లాడుతూ "సర్" కార్యక్రమం ఉద్దేశ్యం, ఓటరు వివరాల మ్యాపింగ్ ప్రాముఖ్యతను వివరించారు. అర్హుడైన ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. ప్రజలు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉండేలా చూసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు "సర్" కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు ( బి ఎల్ ఓ), కాంగ్రెస్ పార్టీ మైనార్టీనాయకులు రషీద్ బేగ్, లాల్ మహమ్మద్, రాజేందర్ పటేల్, ఖదీర్, నవాబ్ , సుఖ్ దేవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్, సతీష్ పాల్గొన్నారు.

## వర్షాభావ పంటలను పరిశీలించినవ్యవసాయాధికారులు



**వికారాబాద్, జూలై 15(సింగిడి):** తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్న ఖరీఫ్ పంటలను బుధవారం జిల్లా పరిధిలోని నవాబు పేట మండలంలోని ఆయా గ్రామాల్లో ఏవో జ్యోతి, ఏఈవో లక్ష్మీ స్థానిక నాయకులు రైతులు ఖరీఫ్ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలను రక్షించుకునేందుకు చేపట్టాల్సిన చర్యలు అధికారులు సూచించారు. ఎల్ నినో ప్రభావం పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. పంటల కీలక ఎదుగుదల దశల్లో ప్రాణాధార నీటిపారుదల అందించడం, వరుస పంటల్లో స్కిప్ రో ఇరిగేషన్ అమలు చేయడం, దీర్ఘకాలిక పొడి పరిస్థితుల్లో 2 శాతం యూరియా లేదా 1 శాతం పొటాషియం నైట్రేట్ (ఖమీ3) ద్రావణాన్ని ఆకులపై పిచికారీ చేయడం, ప్రతి 3.6 మీటర్లకు ఒక డెడ్ ఫరో ఏర్పాటు చేసి వర్షపు నీటిని సంరక్షించడం, వ్యవసాయ కుంటల్లో నిల్వ చేసిన నీటిని అవసరమైన సమయంలో వినియోగించడం, అంతర పంటలను ప్రోత్సహించడం, వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలను అందించారు. వరి రైతులకు ప్రత్యేక సూచనలు చేశారు. శాస్త్రవేత్తలు సూచించనట్టుగా ప్రస్తుతం వరి పంట నారుమడి దశలో ఉన్నరైతులు నారు పీకడానికి వారం రోజుల ముందు ఎకరానికి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జ+ గ్రాన్యూల్స్ వేయాలని, నాటే సమయంలో నారు ఆకుల చివరలను కత్తిరించి నాటాలని, 15ఐ10 సెంటీమీటర్ల దూరంతో దగ్గరగా నాటి ప్రతి గుంతలో 6--8 మొక్కలు ఉంచాలని, సిఫార్సు చేసిన మోతాదుతో పోలిస్తే 25 శాతం అదనపు నత్రజని ఇవ్వాలని, మొత్తం నత్రజనిలో 70 శాతం నాటే సమయంలో, మిగిలిన 30 శాతం పూత ప్రారంభ దశలో వేయాలని మంత్రి అన్నారు. నీటి పొదుపు కోసం ఏ డబ్ల్యూడీ పద్ధతిని అమలు చేయాలని తెలిపారు. ఇంకా నారు వేయని రైతులు తక్కువ కాలంలో పండే రకాలతో డ్రై డైరెక్ట్ సీడెడ్ రైస్ విధానాన్ని అనుసరించాలని సూచించారు. మొక్కజొన్న, పత్తి రైతులకు అప్రమత్తత అవసరమని ఇప్పటికే సాగుచేసిన మొక్కజొన్న, పత్తి పంటలు ప్రస్తుతం మొలక దశలో ఉన్నందున రాబోయే రెండు వారాల్లో వర్షాభావ పరిస్థితులు కొనసాగితే నేల తేమను కాపాడేందుకు కలుపు నియంత్రణ చర్యలు రైతులకు సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాలకు సంబంధించిన సర్పంచులు ఉప సర్పంచ్లు రైతులు పాల్గొన్నారు.



ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం 16-7-2026

# ఎడిటోరియల్

Editorial

## నదుల అనుసంధానమే పరిష్కారం


ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు వెనక్కిపోయాయి. ఇప్పట్లో వానలు పడతాయన్న భరోసా లేదు. ఈ క్రమంలో తాగు,సాగునీటి సమస్యలతో పాటు ఆహార పదార్థాల లభ్యతపైనా ఆందోళన కలుగుతోంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ చర్యలపై కేంద్రం నిర్ణయాలు తీసుకోవాలి. ఈ నెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ సమావేశాల్లో ఎల్‌నినో పరిస్థితులు, ప్రత్యామ్నాయాలపై చర్చించాలి. సాగు,తాగునీటికి శాశ్వత ప్రణాళికలపై చర్చించాలి. కేవలం రాజకీయ ఎజెండాలతో ముందుకు సాగకుండా, వాటిని పక్కన పెట్టి ప్రజల కోసం నేతలు ఆలోచన చేయాలి. నదుల అనుసంధానం ఇందులో ప్రధానమైన సమస్య. మనదేశంలో ఎన్నో జీవనదులు ఉన్నాయి. వీటిని సన్మార్గం పట్టిస్తే దేశంలో కరువు కాటకాలకు వీలుండదు. నదులను అనుసంధానించడం, జలరక్షణను జాతీయ విధానంగా తీసుకోవడం తక్షణావసరంగా గుర్తించాలి. రాష్ట్రాల మధ్య తగవులు తీరాలంటే ఇదే మంచి పద్దతి. నదుల్లో నీరు సముద్రంలోకి వృథాగా పోకుండా మళ్లింపు చర్యలు తీసుకోవాలి. దీనికి నదుల అనుసందానం చేయాలి. అలాగే నీటి సంరక్షణను కేంద్రం ఆధీనంలోకి తీసుకుని ఆయా రాష్ట్రాల అవసరాలను నెరవేర్చగలగాలి. ఇది చాలా ప్రధానమైన సమస్య. ఈ వర్షాకాల సమావేశంలో పార్లమెంట్ దీనిపై ఎన్నిరోజులైనా చర్చించాలి. అలాగే సమగ్ర ప్రణాళికలు సిద్దం చేయాలి. ఎన్నివేల కోట్లు అయినా నిధులు కేటాయించాలి. అప్పుడే దేశం ఎల్‌నినో లాంటి పరిస్థితులు వచ్చినా తట్టుకుంటుంది. ఎల్‌నినో ప్రభావాన్ని మనం ఆపలేం కనుక, దాని వల్ల కలిగే నష్టాన్ని తగ్గించవచ్చు. అందుకు ఇప్పటి నుంచే సరైన ప్రణాళిక, శాస్త్రీయ దృష్టి, సమర్థమైన ప్రభుత్వ విధానాలు, రైతులకు సకాలంలో మద్దతు అత్యవసరం. లేకపోతే వాతావరణ సంక్షోభం కేవలం వ్యవసాయాన్నే కాదు.. దేశ ఆహార భద్రతను, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, కోట్లాది ప్రజల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉంది. భారతదేశంలో దాదాపు 60 శాతం వ్యవసాయం ఇప్పటికీ వర్షాలపైనే ఆధారపడి ఉంది. ముఖ్యంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు, పత్తి వంటి పంటలు ఎక్కువగా వర్షాధార ప్రాంతాల్లోనే సాగవుతాయి. వర్షాలు తగ్గితే దిగుబడులు పడిపోతాయి. రైతుల ఆదాయం తగ్గుతుంది. అప్పులు పెరుగుతాయి. చివరకు దేశ ఆహార భద్రత కూడా ప్రమాదంలో పడుతుంది. అందుకే వాతావరణ మార్పు అనేది కేవలం ప్రకృతి సమస్య కాదు.. అది ఆర్థిక, సామాజిక, ఆహార భద్రతకు సంబంధించిన పెద్ద సవాల్‌గా గుర్తించాలి. ఇటీవలి సంవత్సరాల్లో భారతదేశం తీవ్ర వాతావరణ వైపరీత్యాలను వరుసగా చూస్తోంది. ఒకవైపు రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, మరోవైపు కొద్ది గంటల్లోనే నెల రోజుల వర్షం కురిసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జూన్‌లో భారీ వర్షాలు, ఆగస్టు లేదా అక్టోబరులో తీవ్ర పొడి వాతావరణం వంటి అసాధారణ పరిస్థితులు సాధారణమైపోతున్నాయి. పశ్చిమ వాతావరణ కల్లోలాలు, వేడి గాలులు, ఆకస్మిక తుఫాన్లు సంప్రదాయ వాతావరణ చక్రాన్ని పూర్తిగా మార్చేశాయి. ఈ పరిస్థితుల్లో రైతులు గత అనుభవాల ఆధారంగా పంటలు వేయడం ప్రమాదకరంగా మారుతోంది.

ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గితే దాని ప్రభావం కేవలం రైతులకే పరిమితం కాదు. మార్కెట్లో ధరలు పెరుగుతాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతుంది. గోధుమలు, బియ్యం, పప్పులు, వంటనూనెల ధరలు పెరిగితే ద్రవ్యోల్బణం కూడా అధికమవుతుంది. గతంలో గోధుమలు, కొన్ని రకాల బియ్యం, చక్కెర ఎగుమతులపై ఆంక్షలు విధించాల్సి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం దేశీయ అవసరాలను ముందుగా తీర్చాల్సిన పరిస్థితి ఏర్పడటమే. వాతావరణ మార్పులు ఇప్పుడు భవిష్యత్ ప్రమాదం కాదు.. వర్తమాన వాస్తవం. ఒకప్పుడు ఋతువులు సమయానికి వచ్చేవి. వర్షాలు ఒక క్రమంలో కురిసేవి. రైతులు వాటిని ఆధారంగా చేసుకుని సాగు ప్రణాళికలు రూపొందించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రపంచ పరిస్థితులు కూడా భారత్‌కు కొత్త సవాళ్లు విసురు తున్నాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, యుద్దాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు కారణంగా ఇంధనాలు, ఎరువులు, ఖనిజాల ధరలు పెరుగుతున్నాయి. ఇవి వ్యవసాయ వ్యయాన్ని మరింత పెంచుతున్నాయి. ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల నిల్వలు ఉన్నప్పటికీ, రబీ సీజన్‌కు సరిపోతాయా అనే సందేహాలు ఉన్నాయి. వాతావరణ మార్పుల కారణంగా పంటలపై తెగుళ్లు పెరిగితే పురుగుమందుల అవసరం కూడా అధికమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు మాత్రమే సరిపోవు. రైతులు వాతావరణానికి అనుగుణంగా పంటల ఎంపిక, సాగు పద్ధతులు మార్చుకోవాలి. మట్టిలో సేంద్రియ పదార్థాన్ని పెంచడం కూడా అత్యంత అవసరం. ఆవు పేడ, కంపోస్ట్, పెరటి ఎరువులు, జీవబొగ్గు వంటి సహజ వనరులను వినియోగించడం ద్వారా నేల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది. దీంతో వర్షాలు ఆలస్యమైనా పంటలకు రక్షణ లభిస్తుంది. రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గిస్తూ సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో పంటల బీమా వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. ముఖ్యంగా వర్షాధార ప్రాంతాల్లోని రైతులంద రికీ బీమా రక్షణ కల్పించాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు త్వరితగతిన పరిహారం అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలి. అలాగే బహుళ పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా ఒకే పంటపై ఆధారపడే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. దేశ ఆహార భద్రతను కాపాడాలంటే ఉత్పత్తి పెరగడం మాత్రమే కాదు.. నిల్వ సామర్థ్యం కూడా పెరగాలి. ప్రస్తుతం పంట కోత తర్వాత సరైన గిడ్డంగులు లేక లక్షల టన్నుల ధాన్యం వృథా అవుతోంది. ప్రతి గ్రామం లేదా మండల స్థాయిలో ఆధునిక గిడ్డంగులు నిర్మించి, రైతుల భాగస్వామ్యంతో నిర్వహించే విధానాన్ని అమలు చేయాలి. యువ పారిశ్రామికవేత్తలను ఈ రంగంలో ప్రోత్సహిస్తే గ్రామీణ ఉపాధి పెరగడంతో పాటు ఆహార నిల్వ వ్యవస్థ కూడా బలపడుతుంది. వాతావరణ మార్పులు ఇక తాత్కాలిక సమస్య కాదు. రాబోయే దశాబ్దాల్లో ఇవే వ్యవసాయ విధానాలను నిర్ణయించే ప్రధాన అంశంగా మారనున్నాయి. అందువల్ల ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు, రైతులు, సమాజం కలిసి ముందస్తు ప్రణాళికతో పనిచేయాలి.

కుల గణన రొంపి.. కేంద్రం తప్పిదాలు...

# రాష్ట్రాలకే అసలైన హక్కు!

2027 జనాభా గణనలో ఇతర జనాభా వివరాలతో పాటు కుల సమాచారాన్ని కూడా చేర్చనున్నారు. కుల గణనను నిలిపివేయడానికి వ్యతిరేకంగా అత్యున్నత న్యాయస్థానం పలుమార్లు తీర్పునిచ్చినప్పటికీ, గణన ప్రక్రియలో ఉపయోగించే సాధనాల ప్రామాణికతను అది ప్రశ్నించలేదు. ఇక్కడే అసలు చిక్కు దాగి ఉంది. ప్రజలు స్వయంగా పేర్కొనే కులం యొక్క ప్రామాణికతను అధికారికంగా ధృవీకరించడం చాలా ముఖ్యం. గతంలో కుల గణనతో భారతదేశానికి ఉన్న అనుభవం అంత ప్రోత్సాహకరంగా ఏమీ లేదు. స్వతంత్ర భారతదేశం 2011 లో సామాజిక-ఆర్థిక, కుల గణన ద్వారా తన మొదటి దేశవ్యాప్త కుల గణనను నిర్వహించింది. అయితే, ప్రజలు స్వయంగా ఇచ్చిన సమాచారం ఆధారంగా 46 లక్షలకు పైగా భిన్నమైన కులాల నమోదులు రావడంతో, సాంకేతిక లోపాలను సాకుగా చూపి ఆ కుల సమాచారాన్ని ఎన్నడూ బహిర్గతం చేయలేదు. 2027 జనాభా గణన కోసం ముందస్తు పరీక్షా ప్రశ్నావళిలో




ప్రజలు తమ కులాన్ని గుర్తించడానికి ఒక స్వయం ప్రతిపాదన విభాగం ఉందని నివేదికలు సూచిస్తున్నాయి, అయితే అసలు విధానం జనాభా గణన దశలోనే వెల్లడవుతుంది. జనాభా గణన అనేది జనాభా నిర్మాణానికి సంబంధించిన ఒక మంచి చిత్రాన్ని అందించినప్పటికీ, కులాల వారీగా సామాజిక-ఆర్థిక, విద్యపరమైన స్థితిగతుల గతిశీలతను అర్థం చేసుకోవడం కొత్త వివాదాలకు కూడా దారితీయవచ్చు. ఒకవేళ ఏదైనా రాష్ట్రం కేంద్రం యొక్క కులాల జాబితాతో లేదా విద్యా, సామాజిక వెనుకబాటుతనం యొక్క సాపేక్ష కొలమానంతో విభేదిస్తే, ఒక ప్రామాణికమైన సమాచార నిధి---అంటే కేంద్ర జనాభా గణన లేదా రాష్ట్ర కుల సర్వే---అనే ప్రశ్న తలెత్తుతుంది. అయినప్పటికీ, రిజర్వేషన్ల నిష్పత్తిని నిర్ణయించడానికి జనాభా గణన అధికారుల గణనే ప్రాతిపదికగా ఉంటుంది. దీనిని ఇతర మార్గాల ద్వారా మరింత సమర్థవంతంగా సాధించవచ్చు, ముఖ్యంగా రాష్ట్రాలే ఇటువంటి సర్వేలను నిర్వహిస్తే ఇంకా బాగుంటుంది.

జాతీయ జనాభా గణన కంటే కుల సర్వేలను నిర్వహించడానికి రాష్ట్రాలే అన్ని విధాలా సరిగ్గా సరిపోతాయి. ఇది నిర్వచనాలపై కేంద్ర-రాష్ట్ర వివాదాలను నివారిస్తుంది మరియు రాష్ట్రాలవారీగా వెనుకబాటుతనంలో ఉన్న వైవిధ్యాన్ని పరిగణనలోకి తీసుకుంటుంది. అలాగే ప్రతి రాష్ట్రం సేకరించే భారీ పరిపాలనా సమాచారాన్ని కూడా ఇది అనుసంధానించగలదు. రిజర్వేషన్ విధానాలు రాష్ట్రాల బట్టి మారుతుంటాయి కాబట్టి, కుల సర్వేలను నిర్వహించడానికి రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలనే ప్రతిపాదన బలంగా వినిపిస్తోంది. ఒక రాష్ట్ర కుల సర్వే రిజర్వేషన్ పరిమాణాన్ని నిర్ణయించడానికి ఐదు ప్రాథమిక ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి. మొదటిది, రాష్ట్ర జనాభాలో సదరు కులం వాటా ఎంత అనేది స్పష్టంగా తెలియాలి. రెండవది, రాష్ట్రంలో ఆ కులం భౌగోళికంగా ఎలా విస్తరించి ఉందో అర్థం చేసుకోవాలి. మూడవది, ఆ కులం యొక్క విద్యా, సామాజిక వెనుకబాటుతనం యొక్క పరిమాణాత్మక కొలమానం ఏమిటో అంచనా వేయాలి. నాల్గవది, ప్రభుత్వ రంగ ఉద్యోగాలలో ఆ కుల సమూహానికి ఉన్న ప్రాతినిధ్య నిష్పత్తి ఎంతో లెక్కించాలి. ఐదవది, రిజర్వేషన్లు అమలు చేయబడుతున్న ప్రభుత్వ, ప్రభుత్వ సహాయం పొందే, స్వయం విత్త విద్యాసంస్థల్లో ఉన్నత విద్యలో ఆ కులం యొక్క ప్రాతినిధ్య నిష్పత్తి ఎంతో తేలాలి. రాష్ట్ర కుల సర్వే యొక్క ఉద్దేశ్యం ప్రామాణికమైన, ధృవీకరించదగిన వాస్తవాల ఆధారంగా ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడమే కావాలి, అంతేకానీ ఏదైనా ఒక రిజర్వేషన్ పథకం కోసం లబ్ధిదారులను గుర్తించడం కాకూడదు. ఈ ప్రయోజనం కోసం, చక్కగా ప్రణాళికాబద్ధంగా రూపొందించిన నమూనా సర్వే లేదా పరిపాలనా సమాచార విస్తృత వినియోగం సరిపోతుంది. మనం దీనిని ఆహార రాయితీ కార్యక్రమాల్లోని నమూనాలతో పోల్చి చూడవచ్చు. జాతీయ నమూనా సర్వే కార్యాలయం యొక్క ఐదేళ్ల వినియోగదారుల వ్యయ సర్వే అనేది ప్రతి, రాష్ట్రంలో పేదరిక నిష్పత్తిని లెక్కించడానికి, ఆహార రాయితీని నిర్ణయించడానికి ఉపయోగించే ఒక పెద్ద నమూనా సర్వే. అయితే ఆహార రాయితీ యొక్క అసలు లబ్ధిదారులను ఒక పరిపాలనా సర్వే, రికార్డుల ధృవీకరణ ద్వారా గుర్తిస్తారు. ఈ ప్రక్రియలో లోపాలు లేకపోలేదు. సంపన్నులను మినహాయించడానికి రాజకీయ సంకల్పం లేకపోవడం, కుటుంబ ఆదాయాలలో హెచ్చుతగ్గుల వల్ల సాధారణంగా లబ్ధిదారుల కుటుంబాల నిష్పత్తి పేదరిక నిష్పత్తి కంటే చాలా ఎక్కువగా పెరుగుతుంది. సహజంగానే, కులాల సాపేక్ష వెనుకబాటుతనాన్ని లెక్కించడానికి ఇటువంటి నమూనా సర్వే చేయడం చాలా సంక్లిష్టమైనది. ఈ ఇబ్బందిని అధిగమించడానికి, ఒక రాష్ట్రంలో కులాల విద్యా మరియు సామాజిక వెనుకబాటుతనాన్ని లెక్కించడానికి వివిధ వనరుల నుండి పరిపాలనా సమాచారాన్ని కలపడం ఒక మంచి మార్గం. ఒక రాష్ట్రం ప్రతి సంవత్సరం తన సేవా కేంద్రాల ద్వారా లక్షలాది మందికి కుల ధృవీకరణ పత్రాలను జారీ చేస్తుంది. అన్ని రాష్ట్రాలు ఈ ప్రక్రియను కంప్యూటరీకరణ చేశాయి. విద్య, ఉపాధిలో రిజర్వేషన్లు పొందని సామాజిక వర్గాలకు చెందిన వారు మినహా, మిగిలిన మెజారిటీ ప్రజలు ఇటువంటి సర్టిఫికేట్లను పొందుతారు. ఒక వ్యక్తికి జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం ద్వారా, వారి తల్లిదండ్రులు మరియు తోబుట్టువులు కూడా అదే కులానికి చెందినవారని మనం ఖచ్చితంగా చెప్పవచ్చు. ఇటువంటి సమాచారాన్ని దరఖాస్తులోనే పొందవచ్చు. ఇతర రికార్డుల నుండి అదనపు సమాచారాన్ని సేకరించడానికి ఇది ఒక నమూనాగా ఉపయోగపడుతుంది.

సాధారణంగా, కుల ధృవీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు దరఖాస్తుదారు, తల్లిదండ్రుల గుర్తింపు కార్డులు, తల్లిదండ్రుల కుల ధృవీకరణ పత్రాలు, నివాస చిరునామా, తల్లిదండ్రుల వృత్తి వంటి సమాచారం అవసరమవుతుంది. ఆహార భద్రతా కార్డులు, వంటగ్యాస్ కనెక్షన్లు, మహిళలు, వృద్ధులు, నిరాశ్రయులు, వితంతువులకు ఇచ్చే ఆర్థిక సహాయం, విద్యార్థి వేతన పథకాల వంటి ఇతర వ్యక్తిగత లబ్ధిదారుల పథకాలు కూడా గుర్తింపు కార్డులు, బ్యాంకు వివరాలు, విద్యా అర్హతలు మరియు ఆదాయ వివరాలతో కూడిన సమాచారాన్ని సేకరిస్తాయి. ఈ భారీ పరిమాణంలో ఉన్న సమాచారంతో, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపు సంఖ్యను ఉపయోగించి వివిధ పథకాల కింద దరఖాస్తుదారు అందించిన సమాచారాన్ని పరస్పర ధృవీకరణ చేస్తాయి. అంతేకాకుండా, వాహన చోదక పత్రాలు, భూమి వివరాలు, విద్యుత్ వినియోగం, పన్ను చెల్లింపుల చరిత్ర వంటి ఇతర పరిపాలనా సమాచారం కూడా రాష్ట్రాల వద్ద అందుబాటులో ఉంటుంది. ఇవే కాకుండా, రాష్ట్రాల వద్ద తమ ఉద్యోగులు మరియు విద్యార్థుల కులాల వివరాలు కూడా ఉంటాయి. వీటన్నింటినీ క్రోడీకరించడం ద్వారా పైన పేర్కొన్న ఐదు ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం సులువవుతుంది. ఇందులో లోపించిన ఒకే ఒక్క లింక్ ఏంటంటే, ఇప్పటివరకు రిజర్వేషన్లు పొందని కులాల సమాచారం. ఆ మినహాయించబడిన కుల సమూహాలపై చేసే ఒక మంచి నమూనా సర్వే, ఒక సమగ్రమైన సర్వేను పూర్తి చేయడానికి సహాయపడుతుంది. తమిళనాడు ప్రభుత్వం సామాజిక న్యాయం సర్వే కోసం చేసిన ప్రకటన ఒక మంచి అడుగు. ఒక ప్రయోగంగా, ఇది ఈ పరిపాలనా సమాచార నిధులను క్రోడీకరించి, పరిశోధకులు విశ్లేషించడానికి, ప్రశ్నలకు సమాధానాలు కనుగొనడానికి పేర్లు వివరాలు లేని సమాచార నిధులను ప్రచురించవచ్చు. కులాలు, జనాభా నిష్పత్తులు, భౌగోళిక ప్రొఫైళ్లు మరియు సాపేక్ష వెనుకబాటుతనంపై చక్కగా నమోదు చేయబడిన, ప్రామాణికమైన సమాచారాన్ని సృష్టించవచ్చు. వివిధ పథకాల సమర్థతను అంచనా వేయడానికి క్రమమైన వ్యవధిలో దీనిని పునఃపరిశీలించవచ్చు. అది మనం ప్రస్తుతం కోరుకుంటున్న దానికంటే మరింత స్పష్టమైన చిత్రాన్ని నిజంగా ఆవిష్కరిస్తుంది.

--వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ 9848559863

# కాగితం కాదు... కెమెరా మాట్లాడాలి...

### న్యాయ వ్యవస్థలో పారదర్శకత
### 'చీశీ'తో జీవితాలు నాశనం కావద్దంటే డిజిటలైజేషన్ ఎఫ్ఐఆర్ తప్పనిసరి.!

ఉత్తరప్రదేశ్ లోని "షాజహాన్పూర్" లో జరిగిన ఘటన యావత్ దేశాన్ని కదిలించింది. "× ఎఆఎ స్త్రశీ శీట ఎఎ శీషఅ షఆశ్రీశ్రీ" అనే వాక్యంలో ఒక 'చీశీ' చేర్చడం వల్ల ఒక అమాయక యువకుడు జైలుపాలయ్యాడు. ఇది వ్యక్తిగత తప్పు కాదు. ఇది వ్యవస్థలోని పెద్ద లోపం. నేటికీ చాలా పోలీస్ స్టేషన్లలో ఎఫ్ ఐ ఆర్ లు చేతితో రాస్తున్నారు. సాక్షుల వాంగ్మూలాలు కాగితంపై ఉంటున్నాయి. ఇక్కడే అక్షర దోషాలు, కావాలని చేసే మార్పులు చోటు చేసుకుంటున్నాయి. బీ ఎన్ ఎస్ సెక్షన్ 218 ప్రకారం అధికారి తప్పుడు రికార్డు సృష్టిస్తే 3 సంవత్సరాల జైలు శిక్ష ఉంది. కానీ రుజువు చేయడం కష్టం.



**సమస్య ఏమిటి?**

మానవ తప్పిదం:
ఒత్తిడిలో, అలసటలో చిన్న పదం మిస్ అవుతుంది

ఉద్దేశపూర్వక మార్పు:
ప్రభావితుల ఒత్తిడితో ఎ ఐ ఆర్ లో మార్పులు రుజువు లేకపోవడం, ఏమి మాట్లాడారు, ఏమి రాశారు అనడానికి సాక్ష్యం లేదు.

**పరిష్కారం – 4 అడుగుల సంస్కరణ**

**100% డిజిటల్ ఎఫ్ఐ ఆర్ :**
ఫిర్యాదు ఇచ్చిన వెంటనే ఆన్‌లైన్ లో రిజిస్టర్. ఒకసారి సబ్మిట్ అయ్యాక సవరణకు అవకాశం లేకుండా లాక్ చేయాలి

**బాడీ క్యామ్ ం సీసీ టీవీ :**
విచారణ, అరెస్ట్, వాంగ్మూలం ప్రతిదీ రికార్డ్ అవ్వాలి.

న్యాయస్థానంలో ఇదే ప్రధాన సాక్ష్యం కావాలి

**వీడియో వాంగ్మూలం:**
సాక్షి మాటలను వీడియో తీసి, ట్రాన్స్‌క్రిప్ట్ తో జత చేయాలి. అప్పుడు 'చీశీ' చేర్చే అవకాశం ఉండదు.

**కఠిన శిక్ష:**
సెక్షన్ 218 దుర్వినియోగం చేసిన అధికారిపై వెంటనే సస్పెన్షన్ ం క్రిమినల్ కేసు నమోదు చేయాలి. ప్రపంచ న్యాయ ప్రాజెక్ట్ ప్రకారం భారత్ స్కోరు 0.46. పారదర్శకత లేకపోవడమే ప్రధాన కారణం. తెలంగాణ పోలీస్ ఇప్పటికే కొన్ని స్టేషన్లలో బాడీ క్యామ్ లు ప్రారంభించింది. దీన్ని రాష్ట్రమంతా విస్తరించాలి.

'అక్షరం ఆయుధమైతే' డిజిటల్ సాక్ష్యం కవచం అవ్వాలి.
కాగితంపై పెన్ కంటే, కెమెరా లెన్స్ న్యాయానికి ఎక్కువ నమ్మకం ఇస్తుంది. చట్టం ముందు అందరూ సమానులే అనే మాటను నిజం చేయాలంటే, ముందు వ్యవస్థను పారదర్శకం చేయాలి.

ఉక్కల్కర్ రాజేందర్ నాథ్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9440287170



# బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక

గ్రామదేవతల పూజలకు ఉద్దేశిత మైనది, తెలుగు జానపదుల సంస్కృతిక వైభవానికి ఉత్తుంగ శిఖరంలా నిలుస్తున్నది బోనాల పండుగ. ఇది తెలంగాణ సాంప్రదాయాల ప్రత్యేకతను, విశిష్టతను చాటిచెప్పే పండగ. జూలై లేదా ఆగస్టు మాసంలో వచ్చే ఆషాడం వచ్చిందంటే, తెలంగాణ లోని అన్ని ప్రాంతాలలో జాతర సందడి నెలకొంటుంది. ఎక్కడ చూసినా భక్తిశ్రద్ధలతో మహిళలు సమర్పించే బోనాలే దర్శన మిస్తాయి. ప్రాచీన కాలంలో ఋతువులు మారి, ఆషాడంలో వర్షాలు కురిసి, వాతావరణ మార్పులతో, కలరా ప్లేగు లాంటి మహమ్మారి వ్యాధులు సంక్రమించే క్రమంలో, వైద్య సౌకర్యాలు లేని స్థితిలో, దేవతలను కొలవడం జరిగేది. 1813 లో భాగ్యనగరంలో వేలాది మంది గురైన సందర్భంలో, మహంకాళిని కొలవడం వల్ల వ్యాధి తగ్గుముఖం పట్టిందని, అప్పటి నుండి రాష్ట్ర రాజధాని లోనూ, బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు వాడుక. గోల్కొండ కోటలో జగదాంబికా ఆలయంలో, అబుల్ హసన్ తానీషా పాలనా సమయంలో, ప్రధాని సైనికాధికారులుగా ఉన్న అక్కన్న, మాదన్నల కాలంలో, బోనాల ఉత్సవాలు ప్రారంభమైనట్లు కథనాలు. 1908లో మూసీకి వరదలు వచ్చినప్పుడు, నిజాం మీర్ మెహబూబ్ అలీ ఖాన్, మంత్రి కిషన్ ప్రసాద్ ను, ఏమి చేయాలని సలహా కోరగా, ఇది అమ్మవారి ఆగ్రహం ఫలితమేనని, ఆమెను శాంతింప చేయడానికి, పూజలు నిర్వహించాలని మంత్రి, ప్రభువుకు వివరించిన సందర్భంలో, నిజాం ప్రభువు లాల్ దర్వాజా సింహ వాహిని మహంకాళి అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, ముత్యాలు, పట్టు వస్త్రాలు, సమర్పించి పూజలు నిర్వహించిన ఫలితంగా, వరదలు తగ్గుముఖం పట్టాయని చెబుతారు. తర్వాత కాలంలో, స్థానికులు సదరు ఆలయాన్ని పునరుద్ధరించి, 1968లో కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురువులచే, విగ్రహ ప్రతిష్ట చేయించడం జరిగింది. 7వ నిజాం కాలం నుండి, సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి ఆలయం లో, బోనాల ఉత్సవాలు జరుగు తున్నాయి. హైదరాబాద్ లో ప్రస్తుతం వందలాది చిన్న, పెద్ద ఆలయాలలో ఉత్సవాలు కొనసాగు తున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావ అనంతరం, తెలంగాణ సాంస్కృతిక వారసత్వ అనుసరణీయమైన పండగైన బోనాలను, "రాష్ట్ర పండుగ"గా నిర్వహిస్తున్నారు. "భోజనం" ప్రకృతి కాగా "బోనం" వికృతి. జానపదులు తమకు ఇష్టమైన గ్రామ



దేవతలకు సమర్పించే "నివేదనలే బోనాలు". పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, అంకాలమ్మ, డొక్కలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ, నాయకమ్మ, మొదలైన పేర్లతో పిలిచే దేవతల గుళ్ళను, ఈ సందర్భంగా దేదీప్య మానంగా అలంకరిస్తారు. బోనాన్ని కొత్త కుండలో వండి, దానితోపాటు పాలు, పెరుగు, బెల్లం, కొన్ని చోట్ల ఉల్లిపాయలతో కలిపిన బోనాన్ని, మట్టి లేక రాగి కుండలో నుంచి తమ తలపై ఉంచుకొని, ఆటగాళ్ళతో, డప్పుల తదితర వాద్యాలతో, గుడికి చేరుకుంటారు. ఈ బోనాల కుండలను, చిన్న చిన్న వేప రెమ్మలతో, పసుపు, కుంకుమ లేక తడి తెల్ల ముగ్గుతో, అలంకారం చేసి, దానిపై దీపాన్ని ఉంచుతారు. ఆషాడ మాసంలో అమ్మవారు తన పుట్టింటికి వెళుతుందని గ్రామీణుల విశ్వాసం. అందుకే తమ కూతురు తమ సొంత ఇంటికి లేదా ఆమె పుట్టింటికి వచ్చిన భావనతో ప్రేమానురాగాలు, పుట్టి పడగా, భక్తిశ్రద్ధలను మేళవించి, బోనాలను నివేదిస్తారు. గత కొంత కాలంలో వేరు వేరు ప్రాంతాలలో దీనిని "పెద్ద పండగ", "ఊర పండగ" లాంటి పేర్లతో పిలిచేవారు. తర్వాతి కాలాన బోనాలుగా పిలుస్తున్నారు. పూర్వకాలంలో దుష్టశక్తులను పారద్రోలేందుకు, ఆలయ ప్రాంగణం బలి ఇవ్వడం జరిగేది. నేడు యాటల పేరున మేకలను లేదా కోడిపుంజులను బలి ఇవ్వడం ఆచారమైంది. పండుగ సందర్భంగా, స్త్రీలు కొత్త బట్టలు, పట్టు చీరలు, నగలు ధరించి, బోనాలు మోస్తూ వెళుతుండగా, మోసుకెళ్తున్న కొందరికి పూనకం (అమ్మవారు ఆ వహిస్తారని నమ్మక) రాగా, వారిని శాంతింప చేసేందుకు, ఆలయ సమీపాన వారి పాదాలపై నీళ్ళు కుమ్మరిస్తారు. అమ్మవారి ఇ సోదరుడైన పోతరాజును, ప్రతిబింబించే ఒక బలిష్టకాయుడు, ఒంటిపై పసుపు, నుదుటిపై కుంకుమ, కాళ్ళకు గజ్జలు కలిగి, చిన్న ధోవతి ధరించి, వాద్య ధ్వనులకు అనుగుణంగా నర్తిస్తాడు. పూజారంభకునిగా, భక్త జన రక్షకునిగా భావించబడతాడు. కొరడాలతో కొట్టుకుంటూ, వేపాకులను చుట్టుకుని, పూనకం వచ్చిన భక్తులను, అమ్మవారి సన్నిధికి తీసుకెళ్తాడు. అమ్మవారికి నివేదన అనంతరం విందు భోజనాలు ఆరగిస్తారు. ఈ కార్యక్రమంలో జాతర అనంతరం, పోతరాజుకూ పూనకం రాగా, వికృతమైన ఆగ్రహాన్ని శాంత పరచుటకు, కొమ్ములున్న మేకపోతును అందించగా, పోతరాజు తన దంతాలతో, మేక తల మొండెం వేరు చేసి, పైకి ఎగరవేస్తారు. పండుగ మొదటి రోజు నుండి, చివరి నిమజ్జనం దాకా, అత్యంత భక్తి తత్పరతతో వాతావరణం ఉంటుంది. బోనాల సమర్పణ వల్ల, ప్రధానంగా దేవతలు శాంతించి, అంటురోగాల బారిన పడకుండా కాపాడుతానని భక్తుల విశ్వాసం.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన 2026 ఆషాఢ బోనాలు జూలై 16 నుండి ఆగస్టు 13 వరకు వైభవంగా జరుగుతాయి. తొలి బోనం జూలై 16న గోల్కొండ కోటలో ప్రారంభం కాగా, ప్రధాన ఉత్సవాలు ఆషాఢ ఆదివారాలైన జూలై 19, 26 మరియు ఆగస్టు 2, 9 తేదీల్లో నగరంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతాయి.

రామ కిష్టయ్య సంగనభట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494

ప్రభాతవర్ణ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం 16-7-2026

## పుణ్యక్షేత్రాల యాత్రకు ప్రత్యేక బస్సు ప్రారంభం



**గోదావరిఖని, జూలై 15(సింగిడి):** భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కర్ణాటక పుణ్యక్షేత్రాల ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును డిపో మేనేజర్ కవిత బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. భక్తులకు అన్ని సౌకర్యాలతో యాత్రను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 30 మంది బృందంగా ఉంటే కోరుకున్న ప్రదేశాలకు సూపర్ లగ్జరీ లేదా రాజధాని బస్సులను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. యాత్ర వివరాలకు 7013504982, 7382847596 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి

### 6మంది అరెస్ట్..

### రూ.7,450 నగదు, రెండు బైక్‌లు, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జూలై 15 (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం --ఆజాంనగర్ అటవీ ప్రాంతం మధ్య నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై జిల్లా సీసీఎస్ పోలీసులు బుధవారం ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ. 7,450 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు విశ్వసనీయ సమాచారంతో దాడి చేపట్టారు. దాడి సమయంలో మరో ఏడుగురు నిందితులు అక్కడి నుంచి పరారయ్యారని పోలీసులు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను, స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాలు, మొబైల్ ఫోన్లను తదుపరి చట్టపరమైన చర్యల కోసం భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు వెల్లడించారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. జిల్లాలో జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని, ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్--100కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు

### అందుబాటులోకి డిజిటల్ విద్య




**మహాముత్తారం, జూలై 15(సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల (ఎంపీపీఎస్)లో విద్యార్థుల డిజిటల్ విద్యాభ్యాసాన్ని మరింత మెరుగుపరిచేందుకు మూడు కంప్యూటర్లు బుధవారం అందుబాటులోకి వచ్చాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ప్యానెల్ బోర్డులు, టీవీలు, కంప్యూటర్ల ద్వారా ఆధునిక సాంకేతికతతో విద్యాబోధన జరుగుతోందని తెలిపారు. విద్యార్థులు కేవలం వినడం కంటే చూడడం, చూడడం కంటే స్వయంగా కంప్యూటర్లపై ప్రాక్టీస్ చేయడం ద్వారా పాఠ్యాంశాలపై మెరుగైన అవగాహన పెంపొందడంతో పాటు ఎక్కువ కాలం గుర్తుంచుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కంప్యూటర్ల ద్వారా విద్యార్థుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం, డిజిటల్ నైపుణ్యాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయని, మహాముత్తారం పరిసర ప్రాంతాల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల యాజమాన్యం కోరింది. కొత్తగా ఏర్పాటు చేసిన కంప్యూటర్లను చూసిన విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆసక్తిగా తరగతి గదిలోకి వెళ్లి వాటి వినియోగంపై అవగాహన పొందారు. దీంతో పాఠశాలలో విద్యార్థుల్లో డిజిటల్ విద్యపై మరింత ఉత్సాహం నెలకొంది.

# మూగ జీవం... ప్రసవ వేదన..

## సకాలంలో వైద్య సేవలు అందించిన ప్రశాంత్‌కుమార్

- గో మాతలను సంరక్షించాలి
- మున్సిపల్ చైర్మన్





**జమ్మికుంట, జూలై 15 (సింగిడి):** ప్రసవ వేదన అనుభవిస్తున్న ఓ గోవును సంరక్షించడమే కాకుండా పశువైద్యాధికారి రాజ్ కుమార్ పర్యవేక్షణలో గోవుకు ప్రసవం చేసి తల్లి బిడ్డను కాపాడి మానవత్వం చాటుకున్నాడు మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఓ గోవు ప్రసవంతో ఇబ్బంది పడుతుండగా అటుగా వెళుతున్న చైర్మన్ ప్రశాంత్ కుమార్ గమనించి దానిని సంరక్షించాడు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవుల యజమానులు తమ ఆవులను రోడ్లపై వదిలివేయడంతో రాత్రివేళలా ఇబ్బంది కలగడమే కాకుండా ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలుగుతుందని పేర్కొన్నాడు. గోవు యజమానులు వాటిని ఇంటి వద్దనే సంరక్షించే బాధ్యతను తీసుకోవడంతోపాటు బయటికి రాకుండా చూసుకోవాలని సూచించారు. వారం రోజుల్లో ఆవుల యజమానులు అందరూ రోడ్డుపై తిరుగుతున్న వాటిని సంరక్షించుకోవాలని అలా కాకుండా రోడ్లపైనే గోవులను వదిలివేస్తే యజమానులపై మున్సిపల్ చట్టాల ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**శభాష్ చైర్మన్... అభినందించిన పట్టణ ప్రజలు**

బుధవారం ఒక మూగ జీవి ప్రసవ ఆవేదనను అర్థం చేసుకొని సకాలంలో పశువైద్యాధికారి చేత వైద్యం అందించి ఆ గోమాతను రక్షించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ను పట్టణ ప్రజలు అభినందించారు. నూతన చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన ప్రశాంత్ కుమార్ పట్టణ అభివృద్ధి తో పాటు మానవత్వంతో ఒక మూగజీవి ప్రసవ ఆవేదనను అర్థం చేసుకొని దానికి సేవలందించడం ఆయన మానవత్వానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. సకాలంలో వైద్య సేవలు అందించిన పశు వైద్యాధికారి రాజకుమార్ ను కూడా ప్రజలు అభినందించారు.

# ఆస్తి కోసం అఘాయిత్యం

## తండ్రిని చంపిన కొడుకు అరెస్ట్

**మహాముత్తారం, జూలై 15 (సింగిడి):** ఆస్తి వివాదం నేపథ్యంలో కన్నతండ్రిని గొడ్డలితో హత్య చేసిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆ ముత్తారం మండలం మహబూబ్‌పల్లిలో ఈ ఘటన ఈ నెల 13 తెల్లవారుజామున జరిగింది. పరారీలో ఉన్న నిందితుడిని బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. మహబూబ్‌పల్లికి ఇల్లరికం వచ్చిన రత్నం సారయ్య (65)కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య మృతి చెందిన అనంతరం కుదురుపల్లి గ్రామానికి చెందిన పోషక్కను రెండో వివాహం చేసుకున్నాడు. పెద్ద కుమారుడు రవీందర్‌కు వివాహం జరిగినప్పటికీ, సుమారు ఆరు సంవత్సరాల క్రితం భార్య విడిచి వెళ్లడంతో తండ్రి వద్దే నివసిస్తున్నాడు. కొంతకాలంగా తండ్రి--కొడుకుల మధ్య ఆస్తి పంపకాల విషయంలో వివాదం కొనసాగుతోంది. ఈ విషయమై పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగినప్పటికీ, సారయ్య ఆస్తి పంపకాలకు నిరాకరించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో తండ్రిని హత్య చేస్తే ఆస్తి మొత్తం తనకే దక్కుతుందనే ఉద్దేశంతో రవీందర్ పథకం రచించినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నెల 13వ తేదీ తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో సారయ్య ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గొడ్డలితో తలపై బలంగా నరికి హత్య చేశాడు. ఘటన సమయంలో పక్కనే నిద్రిస్తున్న పోషక్క మేల్కొనేలోపే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్రంగా గాయపడిన సారయ్యను భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ సూచనల మేరకు కాటారం సీఐ



నాగార్జునరావు, శ్రీ ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం ఉదయం సుమారు 11 గంటలకు యామన్‌పల్లి శివారులోని అటవీ ప్రాంతంలో రవీందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు తన తండ్రిని ఆస్తి వివాదం కారణంగానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన గొడ్డలి, ఘటన సమయంలో ధరించిన దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపర్చగా, న్యాయమూర్తి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించి నిందితుడిని పట్టుకున్న కాటారం సీఐ నాగార్జునరావు, ఎస్సై రమేష్‌తో పాటు పోలీసు సిబ్బందిని కాటారం డీఎస్పీ సూర్యనారాయణ అభినందించారు.

## పోక్సో కేసు నిందితులను నడిరోడ్డుపై ఉరితీయాలి

### ఆకినపల్లి శిరీష స్వేరో

### హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం



**జమ్మికుంట, జూలై 15 (సింగిడి) :** సభ్య సమాజం తలదించుకునేలా 9 నెలల పసికందు నుండి మొదలుకొని పండు ముసలి వరకు ఆడపిల్లలు,మహిళలపై నిరంతరం జరుగుతున్న అత్యాచారాలు,హత్యలు చేసిన వారిని నడిరోడ్డు పైన ఉరితీయాలని స్వేరోస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ బుధవారం హుజరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాసంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల కాలంలో పసిపిల్లల నుండి మొదలుకొని ముసలి వాళ్ళ పైన పలు హత్యాచారాలు జరుగుతున్నాయని కనులు మూసుకుపోయి కామంతో విచక్షణ కోల్పోయి పసిపిల్లలను సైతం వదిలిపెట్టని మానవ మృగాలను కాలయాపన చేయకుండా కఠిన శిక్షలు అమలు చేయాలని నడిరోడ్డుపై ఉరితీయాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి కఠినమైన శిక్షలు అమలు చేస్తేనే తప్పుడు పనులు చేయాలంటే వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ ,ప్రజాసంఘాల నాయకులు బిసి సిటిజన్ ఫోరం ప్రెసిడెంట్ జనార్ధన్ జేఏసీ అధ్యక్షులు సందెల వెంకన్న , డిసి జేఏసీ సెక్రెటరీ చిలకమారి శ్రీనివాస్ హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ గందె శ్రీనివాస్ రాధిక,జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, ప్రజాసంఘాల నాయకులు సీనియర్ నాయకులు గడప రాజు మేకల రవీందర్ ప్రియదర్శిని, ప్రవీణ్,క్రాంతి,సొల్లు బాబు శోభ ఎండి బాబర్ ,ఎండి ఫరీదా తోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని జలాభిషేకం

**జమ్మికుంట, జూలై 15 (సింగిడి):** వరుణ దేవుని కృపా కటాక్షం కోసం మహిళలు పెద్ద మొత్తంలో జలాభిషేకం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల గోవిందా పూర్ గ్రామానికి చెందిన మహిళలు వరుణ దేవుని కృపా కటాక్షం లేకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని భావించి ప్రతి ఇంటి నుండి నీళ్లను తీసుకొని వచ్చి నవగ్రహాలతో పాటు పోచమ్మ తల్లి దేవాలయంలో జలాభిషేకం నిర్వహించారు. వరుణుడు కరుణించి వర్షం కురిపించాలని కోరుతూ ప్రత్యేక పూజలు మొక్కులు చెల్లించుకున్నారు.



# నిమ్మగూడెం భూములు ప్రజలవే..

### కొంటే నష్టమే..

### ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ నాయక్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జూలై 15 (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలం నిమ్మగూడెంలో గిరిజనులు, దళితులు, బలహీన వర్గాలు దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములను కొందరు గిరిజనేతరులు పట్టాల పేరుతో ఆక్రమించుకునే కుట్ర జరుగుతోందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ ఆరోపించారు. ఈ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ, 1953-56 కాలం నుంచి నిమ్మగూడెం గ్రామ రైతులే ఈ భూములను సాగు చేసుకుంటున్నారని, రెవెన్యూ శాఖ నిర్వహించిన సర్వేలో కూడా ఇదే విషయం నిర్ధారణ అయిందన్నారు. కాస్తు కాలంలో గ్రామ రైతుల పేర్లే నమోదై ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాస్తు కాలం రద్దు కావడంతో నిజామాబాద్‌కు చెందిన కొందరు ముక్తేదారులు, ప్రభావశీల వ్యక్తులు రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ఈ భూములపై హక్కులు చెలాయించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వాల శ్రీనివాసరావు, వాల చక్రధర్ రావు, వాల అన్నపూర్ణాబాయి, వాల వెంకటేశ్వరరావు, అజంనగర్‌కు చెందిన కందుల శంకరయ్య, కందుల రాజేశ్వరి, కందుల బానమ్మ తదితరులు గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సాగులో ఉన్న ఒక్క ఎకరం భూమిని కూడా



వదులుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ పీకా కిరణ్ మాట్లాడుతూ, గతంలో విప్లవ ఉద్యమాల ద్వారా పేదలకు పంపిణీ చేసిన భూముల్లో ఇప్పుడు ముక్తేదారులు చొరబడుతున్నారని ఆరోపించారు. భూముల కోసం పోరాడిన నిమ్మగూడెం గ్రామానికి చెందిన 18 మంది రైతులపై కేసులు నమోదు చేశారని, అయినప్పటికీ ప్రజల భూములను కాపాడేందుకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పట్టణ ప్రాంతానికి చెందిన కొందరు బ్రోకర్లు రైతులకు డబ్బు ఆశ చూపించి భూములు కొనుగోలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, వారి మోసపూరిత చర్యలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. "నిమ్మగూడెం భూములు ప్రజలవేనని ఎవరైనా కొనుగోలు చేసినా చివరికి వాటిని ప్రజలకే తిరిగి పంచుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కుల సంఘాల జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ రామగిరి రాజు, లింగమల్ల సదవలి రావు, రాజబాపు, మండల చైర్మన్ ముక్కెర వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పల్లె ప్రశాంత్

**జమ్మికుంట జులై 15 (సింగిడి):** హైదరాబాద్ లోని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యలయంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ అధ్యక్షతన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమీటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా బీఎస్పీ సెంట్రల్ కోఆర్డినేటర్ అతార్ సింగ్ రావు, విశిష్ట అతిధిగా సెంట్రల్ కోఆర్డినేటర్ సురేష్ ఆర్య గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అతార్ సింగ్ రావు రాష్ట్ర కమీటీ సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పల్లె ప్రశాంత్ ని ప్రకటించారు. ఈ సందర్భంగా అతార్ సింగ్ గారు మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి, యూపీ మాజీ ముఖ్యమంత్రి బెహన్ జీ మాయావతి గారి ఆదేశానుసారం యువతకు పార్టీలో విస్తృత అవకాశాలు కల్పించాలని గుర్తుచేశారు. ఆ క్రమంలోనే గత కొన్ని సంవత్సరాలుగా బీఎస్పీ పార్టీలో అంకితభావంతో పనిచేస్తున్న పల్లె ప్రశాంత్ ప్రత్యేకంగా అభినందించారు. బీఎస్పీ పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఇతర కులాల్లోని పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంవత్సరాలు మాయావతి గారి నాయకత్వం లో పనిచేస్తుందని గుర్తుచేశారు. ఓబీసీ వర్గాలను, యువకులను, విద్యావంతులను పార్టీకి జోడించబంలో పల్లె ప్రశాంత్ కృషి చేయాలని ఉపదేశించారు. తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన పల్లె ప్రశాంత్ ని రాష్ట్ర



ఉపాధ్యక్షుడు శ్రీరాం కృష్ణ, జోన్ చీఫ్ ఇంచార్జులు దాగిల్ల దయానందరావు, నిషాని రామచంద్రం, బోడపట్ల ఈశ్వర్ లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జోన్ ఇంచార్జులు, పార్లమెంట్ ఇంచార్జులు, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నల్లాల శ్రీనివాస్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రశాంత్ మరియు పలు జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## 40 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంల పంపిణీ



**మహాముత్తారం, జూలై 15 (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొర్లకుంట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 40 మంది విద్యార్థులకు బుధవారం స్పోర్ట్స్ యూనిఫాంలను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శిరీష అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి కె. సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు కుసుమ కృష్ణమోహన్, మీనం సతీష్ కుమార్ తమ దాతృత్వంతో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలు అందించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువులో ప్రతిభ కనబరచాలని, తల్లిదండ్రులు పిల్లల విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉపాధ్యాయులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ కృష్ణమోహన్, మీనం సతీష్ కుమార్, సమ్మయ్య, స్వాతి, మౌనిక, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం 40 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలను పంపిణీ చేశారు.

## రైలు కిందపడి కేబుల్ ఆపరేటర్ ఆత్మహత్య



**జమ్మికుంట, జులై 15 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసం ఉంటున్న దాసరి రామ్మూర్తి గౌడ్(51) అనే వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత కొద్ది మాసాల నుండి కుటుంబ సమస్యల వల్ల బాధపడుతూ తీవ్ర మనస్తాపం చెందారని ఈ తరుణంలో ఆ బాధ తట్టుకోలేక రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కేబుల్ ఆపరేటర్ మృతి చెందడంతో పెద్ద మొత్తంలో కేబుల్ ఆపరేటర్స్ సంతాపం వ్యక్తం చేశారు. మృతుడికి భార్య ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు.

## భూ రీ-సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,జూలై 15 (సింగిడి):** పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం పరిశీలించారు. అనంతరం నిట్టూరు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలును పరిశీలించారు. భూ రికార్డులను కచ్చితంగా నమోదు చేయాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా రీ-సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థుల ప్రాథమిక విద్యా నైపుణ్యాల అభివృద్ధి, మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాలల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.


# రాష్ట్రస్థాయి క్రిడల్లో సత్తాచాటిన పోలీస్‌లు

- తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో 11 పతకాలతో విశిష్ట ప్రతిభ
- పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్, జులై15(సింగిండి):** 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడలు--క్రీడోత్సవంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన అధికారులు, సిబ్బంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొత్తం 11 పతకాలు సాధించి జోన్-3లో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. కమిషనరేట్ క్రీడాకారులు 2 స్వర్ణ, 4 రజత, 5 కాంస్య పతకాలు గెలుచుకుని విశేష ప్రతిభ కనబరిచారు.

**పతక విజేతలు:**

పీసీ పి. రాజు 90 కిలోల బాడీ బిల్డింగ్‌లో స్వర్ణ పతకం.
ఏఆర్‌పీసీ ఎస్. నరేందర్ 85 కిలోల బాడీ బిల్డింగ్‌లో రజత పతకం.
పీసీ ఎం.డి. వహాజుద్దీన్ 80 కిలోల బాడీ బిల్డింగ్‌లో రజత పతకం.
ఏఆర్‌పీసీ ఎ. శంకర్ యోగా విభాగంలో స్వర్ణ పతకం.
ఏఆర్‌పీసీ వి. సాయి మాధవ్ , ఆర్మ్ రెజ్లింగ్‌లో రజత, 55 కిలోల బాక్సింగ్‌లో కాంస్య పతకం.
పీసీ జె. శ్రీనివాస్ 81 కిలోల జూడోలో కాంస్య పతకం.
డబ్ల్యూపీసీ ఎ. స్వప్న 65 కిలోల ఆర్మ్ రెజ్లింగ్‌లో రజత పతకం.



డబ్ల్యూపీసీ ఎం. అరుణ 77 కిలోల బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్ విభాగాల్లో మూడు కాంస్య పతకాలు సాధించారు. జోన్-3 పతకాల పట్టికలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ 11 పతకాలతో తొలి స్థానంలో నిలవగా, సిద్ధిపేట కమిషనరేట్ 5, రాజన్న సిరిసిల్ల 3, కామారెడ్డి 2, మెదక్ 2 పతకాలు సాధించాయి. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ పతక విజేతలను అభినందించారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించడం పోలీసు సిబ్బందికి ఆదర్శమని పేర్కొన్నారు. క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, నిరంతర సాధనతోనే ఈ విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరింత ప్రతిభ కనబర్చి కమిషనరేట్‌కు మరిన్ని విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

సింగిడి
Singidi
గురువారం 16-7-2026

# నగర ప్రజలకు అందుబాటులోకి
# నూతన జిల్లా డిజిటల్ గ్రంథాలయం

**చివరి దశ పనులను పరిశీలించిన కమిషనర్**

**త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

**నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్, జులై 15(సింగిడి):** పోటీ పరీక్షల అభ్యర్థులు, విద్యార్థులు, పాఠకుల సౌకర్యార్థం అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న నూతన జిల్లా డిజిటల్ గ్రంథాలయ భవనాన్ని త్వరలో ప్రజల వినియోగంలోకి తీసుకువస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనాన్ని బుధవారం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆయన సందర్శించి, తుదిదశ నిర్మాణ పనులు, రంగుల పూత, రక్షణ కంచెలు తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు.

మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రంథాలయంలో విద్యార్థులు, నిరుద్యోగ యువత, పాఠకులకు అనుకూలంగా అన్ని వసతులు కల్పించాలని, నాణ్యమైన ఫర్నిచర్ ఏర్పాటు చేసి ప్రశాంతమైన అధ్యయన వాతావరణాన్ని సిద్ధం చేయాలని సూచించారు. డిజిటల్ గ్రంథాలయాన్ని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ తనిఖీలో సహాయ ఇంజినీర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## లింగాపూర్ మోడల్ స్కూల్‌లో విషాదం..
## 9వ తరగతి విద్యార్థి మృతి

**గోదావరిఖని, జూలై 15(సింగిడి):** రామగుండం మండలం లింగాపూర్ మోడల్ స్కూల్‌లో 9వ తరగతి విద్యార్థి వెంచర్ల సాత్విక్ క్రికెట్ ఆడుతుండగా బాల్ బావిలో పడటంతో దానిని తీసుకురావడానికి వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. మరో విద్యార్థి శ్రీకర్‌ను స్కూల్ పీఈటీ శ్రీనివాస్ సాహసోపేతంగా రక్షించారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సాత్విక్ మృతదేహాన్ని వెలికితీయగా, స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యమే ఘటనకు కారణమంటూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కన్న రుణం తీర్చుకున్న... కూతురు

**తండ్రి చితికి నిప్పుపెట్టిన చిన్న కూతురు ప్రీతి**



**జమ్మికుంట, జులై 15 (సింగిడి):** అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేసిన కన్న కూతురు తండ్రి అకాల మృత్యువాత పడటంతో బాధాతప్తమైన హృదయంతో తండ్రి చితికి నిప్పు పెట్టి కన్న రుణం తీర్చుకుంది ఓ కూతురు. జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో స్థానిక కేబుల్ ఆపరేటర్ దాసరి రామ్మూర్తి గౌడ్ ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రామ్మూర్తి మృతితో ఆయన భార్య సుజాత, ఇద్దరు కుమార్తెలు తీవ్రశోకసంద్రంలో మునిగిపోయారు. తండ్రి మరణాన్ని తట్టుకోలేక చివరి కోరికను తీర్చేందుకు చిన్న కుమార్తె సాయి ప్రీతి చితికి నిప్పంటించి అంత్యక్రియలు నిర్వహించడం అక్కడున్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. ఈ హృదయవిదారక దృశ్యం చూసిన బంధువులు, గ్రామస్థులు భావోద్వేగానికి గురయ్యారు.

## రోడ్లపై గోవులను వదిలేస్తే గోశాలకు తరలిస్తాం

**కౌన్సిలర్ ఒగ్గు రమేష్**

**గోవుల యజమానులు బాధ్యతయుతంగా వ్యవహరించాలి**

**జమ్మికుంట, జులై 15 (సింగిడి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గోవులను విచ్చలవిడిగా రోడ్లపై వదిలేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ అన్నారు. మంగళవారం రాత్రి 28వ వార్డులో ఒక ఆవు రోడ్డుపై ప్రసవ వేదనతో కొట్టుమిట్టాడుతుండగా స్థానికులు సమాచారం అందించారు. వెంటనే కౌన్సిలర్ ఒగ్గు రమేష్ ఘటనాస్థలికి చేరుకుని, మున్సిపాలిటీ సిబ్బందిని, పశువైద్య అధికారిని (వెటర్నరీ డాక్టర్) అక్కడికి రప్పించి ఆవుకు సురక్షితంగా ప్రసవం జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఒగ్గు రమేష్ మాట్లాడుతూ, గోవుల యజమానులు తమ పశువులను బాధ్యతగా సంరక్షించాలని, రోడ్లపై విచ్చలవిడిగా వదిలేయవద్దని సూచించారు. లేనిపక్షంలో సంబంధిత గోవులను గోశాలకు తరలించే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రతతో పాటు పశువుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగి శ్రీకాంత్ .మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడిగా బండారి సదానందం

**నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్**



**జమ్మికుంట, జులై 15 (సింగిడి):** హుజరాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బండారి సదానందం ను కరీంనగర్ జిల్లా చేనేత సెల్ జిల్లా అధ్యక్షునిగా నియమించారు. రాష్ట్ర చేనేత సెల్ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ బుధవారం సిద్దిపేట పట్టణంలో నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా బండారి సదానందం మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్ దుద్దిల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం తోపాటు నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నియామకానికి సహకరించిన చేనేత సెల్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రామచంద్రం కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, బీసీ నాయకులు కన్నబోయిన మహేందర్, హుజురాబాద్ మెడికల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సంగం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

**కరీంనగర్ రూరల్ పోలీసుల కేసు నమోదు**

**పోస్టుమార్టం అనంతరం మృతదేహం కుటుంబ సభ్యులకు అప్పగింత**



**కరీంనగర్, జులై15(సింగిడి):** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. రూరల్ పోలీసుల వివరాల ప్రకారం.. బొమ్మకల్‌లోని సెల్ఫీ నగర్‌లో అద్దె ఇంట్లో నివాసముంటున్న సాహు రాజు (48) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. బుధవారం ఉదయం ఆయన భార్య కూలి పనికి, పిల్లలు కళాశాలకు వెళ్లగా, అనంతరం ఇంటికి వచ్చిన పిల్లలు తలుపు తెరవకపోవడంతో తల్లికి సమాచారం ఇచ్చారు. ఆమె వచ్చి స్థానికుల సహాయంతో తలుపులు తెరిచి చూడగా రాజు ఉరివేసుకున్న స్థితిలో కనిపించాడు. వెంటనే ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భార్య సాహు గీతాంజని ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం పూర్తయ్యాక కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రాథమిక విచారణలో అనారోగ్యం కారణంగా జీవితంపై విసుగుచెంది సాహు రాజు ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసిందని కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## అనంతగిరి ముత్యాల పోచమ్మతల్లిని దర్శించుకున్న వెలిచాల

**ప్రజల సుఖశాంతి, రైతులకు సమృద్ధి పంటల కోసం ప్రత్యేకపూజలు**



**కరీంనగర్, జులై 15(సింగిడి):** ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలోని ప్రసిద్ధ ముత్యాల పోచమ్మ తల్లి దేవాలయంలో కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యులు వెలిచాల రాజేందర్ రావు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న ఆయన కరీంనగర్ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని ప్రార్థించారు. ఆలయ పూజారులు వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయగా, అనంతరం శాలువాతో సత్కరించి అమ్మవారి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పంజాల శ్రీనివాస్, సంపత్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొని రాష్ట్ర ప్రజల సంక్షేమం, సుభిక్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్

**ఇద్దరికి జైలు శిక్ష**



**గోదావరిఖని, జూలై 15(సింగిడి):** రామగుండం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 11 మందిని కోర్టులో హాజరు పరచగా, 9 మందికి మొత్తం రూ. 15,500 జరిమానా విధించారు. ఇద్దరు ఆటో డ్రైవర్లకు జైలు శిక్ష పడింది. ఒకరికి ఒక రోజు, మరొకరికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేయగా, వారిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు హెచ్చరించారు. హెల్మెట్ ధరించడం, వాహన పత్రాలు వెంట ఉంచుకోవడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, జూలై 15 (సింగిడి):** రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖనిలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ (బాయ్స్--1)ను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలోని మౌలిక వసతులను పరిశీలించిన ఆయన, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలి

• అదనపు కలెక్టర్ రవి



**కమలాపూర్ ,జులై 15 (సింగిడి):** భూముల రి సర్వేకు రైతులు సహకరించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ రవి అన్నారు. మండలంలోని మాదన్న పేట గ్రామంలో గ్రామ సర్పంచ్ కత్తి రమేష్ అధ్యక్షతన బుధవారం భూముల రీ సర్వే పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం భూ సమస్యలు తీర్చడానికి భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. ఈ భూ భారతి వల్ల రైతుల భూములను ఆధునిక టెక్నాలజీతో సాటిలైట్ వ్యవస్థ ద్వారా భూముల రీ సర్వే చేస్తారని తెలిపారు. ఎప్పుడో 1936లో భూములకొలతలు వేసి హద్దులు నిర్ణయించారని నేటి వరకు మళ్లీ భూముల సర్వేలు జరగలేదన్నారు. రైతులకు ఎలాంటి భూ సమస్యలు కొలతలు, రిజిస్ట్రేషన్, హద్దులు లాంటివి లేకుండా భూ రీ సర్వేలు జరుగుతాయని దానికి రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ తౌటం రోహిత్ నేత, తహసిల్దార్ సురేష్ ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ ,మార్కెట్ డైరెక్టర్ యాకోబు పాషా, ఆర్ ఐ అమరెందర్, సర్వేయర్ గోపికృష్ణ, ఉప సర్పంచ్ రాజయ్య, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి

• జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**సంగారెడ్డి బ్యూరో, జూలై 15 (సింగిడి):** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం(ఎస్ఐఆర్)ను విజయ వంతంగా నిర్వహించి, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించేందుకు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని వివరించి, రాజకీయ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన ఏర్పడిందని, అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ వంద శాతంపూర్తయ్యిందన్నారు. ఇప్పటివరకు సగటున 55 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తైందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా నారాయణఖేడ్‌లో 73 శాతం, ఆందోల్‌లో 65 శాతం, జహీరాబాద్‌లో 61 శాతం, సంగారెడ్డిలో 54 శాతం, పటాన్ చెరులో 35 శాతం డిజిటైజేషన్ పూర్తయిందన్నారు. నిర్ణీత సమయంలోగా జిల్లాలో డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తిచేసే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడంతో పాటు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లాలో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లను చైతన్యపరిచి బి ఎల్ వో లకు సహకరించేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఆర్డీఓ రాజేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తార కళాశాల 49వ వార్షికోత్సవం



**సంగారెడ్డి బ్యూరో, జూలై 15 (సింగిడి):** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో కళాశాల యొక్క 49వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపారు. తారా ప్రభుత్వ కళాశాల జులై 15 1977లో కళాశాల దాత శ్రీమతి తారా స్వరూప్ ఆనాడు రెండు లక్షల కార్పస్ పండును కట్టి, 23 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగిందని, నాడు ఏర్పడిన ఆ కళాశాల నేడు మహావృక్షమై అనేక మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యను అందించడంలో సరస్వతి మందిరం గా వెలుగుందుతుందని పేర్కొన్నారు. ఆనాడు బిఏ మరియు బీకాం అనే రెండు గ్రూపులు 232 విద్యార్థులతో ప్రారంభమైన కళాశాల నేడు 46 కోర్సులు మరియు 10 పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం తో ఒక మినీ యూనివర్సిటీగా వెలుగొందుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో ఏ ప్లస్ గ్రేడ్ పొందిన కళాశాలలో తారా కళాశాల ఒకటని, తెలంగాణలోని 10 ప్రభుత్వ కళాశాలలో కళాశాల ఒకటని పేర్కొన్నారు. తారా ప్రభుత్వ కళాశాలకు రాష్ట్రస్థాయిలోనే కాకుండా, జాతీయస్థాయిలో మంచి గుర్తింపు ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా లైన్స్ క్లబ్ ఆదర్శ అధ్యక్షుడు లయన్ విజయేందర్ రెడ్డి, రీజినల్ చైర్మన్ లయన్ వెంకన్న, రీజినల్ కార్యదర్శి లయన్ వెంకటేశం, సంగారెడ్డి జిల్లా లైన్స్ క్లబ్ ఆదర్శ కార్యదర్శి లయన్ రామప్ప, సభ్యులు లయన్ ప్రకాష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల, కళాశాల వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందము, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిర్‌మెన్ (మెడికల్ అసిస్టెంట్), అగ్నివీర్‌వాయు నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి**




**హనుమకొండ,జులై 15 (సింగిడి):** భారత వైమానిక దళం ఎయిర్‌మెన్ (మెడికల్ అసిస్టెంట్)అగ్నివీర్‌వాయు (కంబాటెంట్) పోస్టుల భర్తీకి ఇంటేక్ 02/2027 కోసం నియామక ప్రక్రియను ప్రారంభించిందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన యువత ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భారత వైమానిక దళంలో సేవలందిం చాలని ఆమె కోరారు. ఈనియామకాలకు సంబంధించిన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ జూలై 6, 2026 ఉదయం 11 గంటలకుప్రారంభమైన దని, జూలై 26, 2026 రాత్రి 11:00 గంటలకు ముగుస్తుందని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ https://iafrecruitment. cdac.in ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అగ్నిపథ్ పథకం కింద ఎంపికైన అగ్నివీర్‌వాయు అభ్యర్థులు నాలుగు సంవత్సరాల పాటు సేవలందిస్తారని, అనంతరం ప్రతిభ ఆధారంగా ఎంపికైన వారిలో 25 శాతం మందికి భారత వైమానిక దళంలోశాశ్వతనియామకం కల్పించబడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న విద్యార్హతలు,వయోపరిమితి, ఎంపిక విధానం, వైద్యప్రమాణాలుతదితర అర్హతలను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకునితాత్కాలిక అడ్మిట్ కార్డు పొందిన అభ్యర్థులు మాత్రమే ఎంపికపరీక్షకుహాజరయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. హనుమకొండ జిల్లాలోని అర్హులైన యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని భారత వైమానిక దళంలో సేవలందించే అవకాశం పొందాలని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు కార్పొరేటర్లు



**గోదావరిఖని, జూలై 15(సింగిడి):** రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ కార్పొరేటర్ ధారంగుల కుమార్, 26వ డివిజన్ కార్పొరేటర్ భగవత్ నరసింహ సారయ్య నాయక్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సమక్షంలో వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతోందని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో ప్రజలకు సేవలందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## లింగాపూర్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సస్పెండ్



**గోదావరిఖని, జూలై 15(సింగిడి):** రామగుండం మండలం లింగాపూర్ తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో విద్యార్థి సాత్విక్ మృతి ఘటనపై విద్యాశాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఘటన సమయంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న జె. శ్రీనివాస్‌ను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ పాఠశాల విద్యా సంచాలకులు డా. ఇ. నవీన్ నికోలస్, ఐఏఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఆడుకుంటుండగా బంతి బావిలో పడటంతో దానిని తీసుకొచ్చే ప్రయత్నంలో సాత్విక్ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలడంతో, తెలంగాణ సివిల్ సర్వీసెస్ నిబంధనల మేరకు జె. శ్రీనివాస్‌పై క్రమశిక్షణా చర్యలు ప్రారంభించి సస్పెన్షన్ విధించారు. విచారణ పూర్తయ్యే వరకు ఆయన సస్పెన్షన్‌లో కొనసాగనున్నారు.

# ఇంట్లోనే తాజా వెల్లుల్లిని పండించవచ్చు!

మార్కెట్లో వెల్లుల్లి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇలాంటి సమయంలో మనకు అవసరమైన వెల్లుల్లిని మనమే పండించుకుంటే డబ్బు ఆదా అవ్వడమే కాకుండా, రసాయనాలు లేని స్వచ్ఛమైన ఆహారాన్ని పొందవచ్చు. ఇందుకోసం ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లను ఎలా ఉపయోగించాలో సరైన పద్ధతి ఇక్కడ ఉంది. అవును మీరు విన్నది నిజమే..పెరుగుతున్న వెల్లుల్లి ధరల నేపథ్యంలో, ఇంట్లోనే ప్లాస్టిక్ బాటిళ్లలో వెల్లుల్లిని పండించడం ఒక అద్భుతమైన ఆలోచన. దీనికోసం పెద్ద తోట లేదా ఖరీదైన కుండీలు అవసరం లేదు. కేవలం 1 లేదా 2 లీటర్ల ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు ఉంటే సరిపోతుంది.

ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు1 లేదా 2 లీటర్లవి తీసుకోవాలి. సారవంతమైన మట్టి, వర్మీ కంపోస్ట్ లేదా పశువుల ఎరువు అవసరం. పెద్ద పరిమాణంలో ఉన్న వెల్లుల్లి రెబ్బలు తీసుకోవాలి. ముందుగా ప్లాస్టిక్ బాటిల్‌ను శుభ్రం చేసి, దాని పైభాగం (మూత ఉండే వైపు) కత్తిరించాలి. బాటిల్ అడుగున, చుట్టూ చిన్న రంధ్రాలు చేయాలి. ఇది అదనపు నీరు బయటకు వెళ్లడానికి, వేర్లకు గాలి అందడానికి సహాయపడుతుంది.



ఇప్పుడు బాటిల్‌లో మట్టి, కంపోస్ట్ మిశ్రమాన్ని బాటిల్‌లో నింపాలి. మట్టి మరీ గట్టిగా కాకుండా వదులుగా ఉండేలా చూసుకోవాలి. వెల్లుల్లి పాయ నుండి పెద్ద రెబ్బలను వేరు చేయాలి. రెబ్బ మొన (గాశీఆత్వస వఆస) పైకి ఉండేలా చూస్తూ, 1-2 సెంటీమీటర్ల లోతులో మట్టిలో నాటాలి.


నాటిన తర్వాత కొద్దిగా నీటిని చిలకరించాలి. ఈ బాటిల్‌ను రోజుకు కనీసం 4-6 గంటల ఎండ తగిలే చోట (బాల్కనీ లేదా కిటికీ దగ్గర) ఉంచాలి. మట్టి ఎండిపోయినప్పుడు మాత్రమే నీరు పోయాలి. ఎక్కువ నీరు పోస్తే వెల్లుల్లి కుళ్ళిపోయే ప్రమాదం ఉంది. నాటిన కొన్ని వారాల్లోనే ఆకులు పెరుగుతాయి. ఇవి 6 అంగుళాల పొడవు ఉన్నప్పుడు కోసి కూరలు, చట్నీల్లో వాడుకోవచ్చు. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.

ఆకులు పసుపు రంగులోకి మారి ఎండిపోవడం ప్రారంభించినప్పుడు (సుమారు 4-5 నెలల తర్వాత), వెల్లుల్లి గడ్డలు సిద్ధమయ్యాయని అర్థం. అప్పుడు వాటిని జాగ్రత్తగా బయటకు తీసి నీడలో ఆరబెట్టుకోవాలి. ఇలా రీసైక్లింగ్, గార్డెనింగ్ కలయికతో ప్లాస్టిక్ బాటిళ్లలో వెల్లుల్లి పెంచడం అనేది ఒక గొప్ప లైఫ్ హ్యాక్. ఇది మీ వంటగది అవసరాలను తీర్చడమే కాకుండా, పర్యావరణానికి మేలు చేస్తూ మీ ఇంట్లో పచ్చదనాన్ని కూడా నింపుతుంది.



# జీవపరిణామ సిద్ధాంతకర్త డార్విన్

డార్విన్ పేరును తలుచుకుంటే ఎవరికైనా వెనువెంటనే గుర్తుకు వచ్చేది పరిణామ సిద్ధాంతం. భూమిపై జీవజాలము ఏ విధంగా పరిణామక్రమం చెందినది అనే విషయముపై పరిశోధనలు చేసి, జీవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు ఆయన. ప్రకృతిలో జీవజాతులు వేటికవే ఏక కాలంలో రూపొందినట్లు ఎంతో కాలం నుండి నమ్ముతూ వస్తున్న ప్రజానీకానికి - అదంతా వాస్తవం కాదని ఒక మాతృక నుంచి సకల జీవరాశులు క్రమానుగతంగా పరిణామం చెందుతూ ఏర్పడతాయని, ఈ చర్య అనంతంగా కొనసాగుతూ ఉంటుందని మొట్ట మొదటి సారిగా వివరించినవాడు చార్లెస్ డార్విన్ మాత్రమే. వానరుని నుంచి నరవానరుడు, నరవానరుని నుంచి నరుడు పరిణామ పరంగా ఉద్భవించాడని తెలిపి సంచలనం రేపిన ప్రకృతి శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. చార్లెస్ రాబర్ట్ డార్విన్ (ఫిబ్రవరి 12, 1809 -- ఏప్రిల్ 19, 1882) ఇంగ్లాండుకు చెందిన ప్రకృతివాది.





డార్విన్ 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లండులోని ష్రూస్‌బరీలో జన్మించాడు. వైద్యుడైన తండ్రి అన్ని సదుపాయాలూ సమకూర్చినా చదువులో రాణించలేదు. ఆయనను మంద బుద్ధిగా ఉపాధ్యాయులు భావించేవారు. ఆయన చిన్ననాటి నుండి కీటకాలను, ఖనిజాలను సేకరిస్తూ రసాయనిక శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ ఉండేవాడు. 16 యేండ్ల వయస్సులో వైద్య విద్యను చదవటం కోసం ఆయనను ఎడిన్ బర్గ్ విశ్వ విద్యాలయంలో చేర్పించారు. కాని మత్తు మందులు లేకుండా చేస్తున్న ఆపరేషన్లను చూచి, ఆ చిత్రహింసకు ఆయన కలత చెంది వైద్య విద్యపై మనసు పెట్టి చదవలేక పోయాడు. ఏదో ఒక డిగ్రీ సంపాదించాలనే తండ్రి కోరికపై కేంబ్రిడ్జ్‌లో తత్త్వశాస్త్ర అధ్య అధ్యయనంలో చేరినా అక్కడా అదే పరిస్థితి. అక్కడి ప్రొఫెసర్ ఓసారి అతడికి 'బీగల్' అనే ఓ నౌక కెప్టెన్ కు పరిచయం చేశాడు. వివిధ దేశాల్లో, దీవుల్లో ఉండే జీవుల పరిశీలనకు అవకాశం ఉంటుందనే ఆలోచనతో డార్విన్ తన తండ్రి వద్దంటున్నా వినకుండా ఆ ఓడ ఎక్కేశాడు. ఆ నౌకాయానంలో డార్విన్ అనేక ప్రాంతాల్లో మొక్కలు, రాళ్లు, శిలాజాలు, కీటకాలు, జంతువులను పరిశీలించి చాలా నమూనాలను సేకరించి ఇంటికి పంపుతూ వచ్చాడు. ఆ పరిశీలనల ఆధారంగానే జీవజాతుల పరిణామ క్రమంపై పుస్తకం రాశాడు. 150 సంవత్సరాల క్రితం రాసిన ఈ గ్రంథం ఇప్పటికీ ప్రామాణికంగా నిలిచి ఉంది. జీవుల్ని ఏదో అతీత శక్తి ఏకకాలంలో సృష్టించ.లేదని, అవి వివిధ దశల్లో స్వాభావిక ఎంపిక ద్వారా పరిణామం చెందాయని డార్విన్ సిద్ధాంతం చెబుతుంది. ఇది ఇప్పటి మైక్రో బయాలజీ, జెనిటిక్స్, మాలిక్యులర్ బయాలజీలను సంఘటిత పరచడంలోనూ, డీఎన్ఏ పరీక్షల్లోనూ ప్రముఖ పాత్ర వహిస్తోంది.

చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం భూమి మీది జీవుల పరిణామ క్రమాన్ని తెలియజేస్తుంది. ఆధునిక జీవ శాస్త్రంలో "డార్వినిజం" చాలా మార్పు తెచ్చింది. మూఢ నమ్మకాలను విభేదించడంలో కూడా డార్వినిజం కీలక పాత్ర పోషించింది. మనిషి ఒక రకమైన కోతి జాతి నుంచి పరిణామం చెందుకుంటూ వచ్చాడని, మనిషిని దేవుడు సృష్టించలేదన్న సిద్ధాంతాన్ని తెర మీదకు తెచ్చింది. ఇప్పుడు కూడా సృష్టివాదం పేరుతో డార్వినిజాన్ని వ్యతిరేకించే వాళ్ళు ఉన్నారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం మార్క్సిస్ట్ చారిత్రక భౌతికవాద రచనలకి కూడా ఊపిరి పోసింది. మలేషియా నుంచి రసెల్ వాలేస్ (1823- 1913) అనే వ్యక్తి పంపిన సిద్ధాంత వ్యాసం డార్విన్ వ్యాసం ఒకే విధంగా ఉన్నాయి. డార్విన్ 1844లో తన రచనను, వాలేస్ పంపిన వ్యాసాన్ని లియన్ సొసైటీ జర్నల్‌కు అందచేశాడు. 1858 జూలై 15న శాస్త్రవేత్తల సమావేశం జరిగింది. ఇరువురి వ్యాసాలు పరిశీలించారు. 1844లో డార్విన్ మొదలు పెట్టగా, వాలేస్ 1858లో రాశాడు. కనుక డార్విన్ ముందు రాసినట్టు నిర్ధారించారు.

ప్రస్తుతం ప్రపంచంలో కనబడుతున్న రకరకాల ప్రాణులు మొదటి నుంచీ లేవనేది ఈ సిద్ధాంతం యొక్క ప్రధానమైన వాదన. కుక్కలూ, నక్కలూ, తోడేళ్ళూ ఒక జాతివనీ, పిల్లులూ, చిరత పులులూ, పెద్ద పులులూ, సింహాలూ మరొక జాతికి చెందినవనీ, గుర్రాలూ, గాడిదలూ, జీబ్రాలూ ఒకలాంటివే. గతంలో వీటికి తలొక "పూర్వీకుడూ" ఉండి ఉండాలి. ఇంకా వెనక్కెళితే ఈ "ఆదిమ" శునకానికీ, మార్జాలానికీ, అశ్వానికీ జన్మనిచ్చిన మరేదో మృగం ఉండి ఉంటుంది. ఇంకా ప్రాచీన యుగంలో ఈ క్షీరదాలకీ, తక్కిన చేపలూ, తాబేళ్ళూ, జలచరాలూ, పక్షులూ అన్నిటి ఆవిర్భావానికీ దారితీసిన ప్రాణి ఏదో ఉండే ఉంటుంది. వీటిలో కొన్ని శాకాహారులుగా, మరికొన్ని మాంసాహారులుగా రూపొందడానికి భౌతిక ప్రేరణలూ, పర్యావరణ పరిస్థితులే కారణాలు అయి ఉంటాయి. ఇన్నిరకాల ప్రాణులు "వాటంతట అవే" ఎలా ఉద్భవిస్తాయని వీరి వాదన సాగిపోతుంది. ఉదాహరణకు ఆఫ్రికాలో పుట్టుకొచ్చిన మానవ జాతి క్రమంగా ఉత్తర దిశగానూ, తక్కిన ప్రాంతాలకీ విస్తరించిందని శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. ఉష్ణోగ్రత దృష్ట్యా తొలి మానవులు నల్లని రంగులో ఉండి ఉంటారని అనుకోవచ్చు. ఉత్తరాన ఎండపొడ తక్కువగా పడే ప్రాంతాలకు వెళ్ళినవారి చర్మం తెల్లగా మారక తప్పలేదు. పూర్తిగా నల్లరంగులో ఉన్న ఒక మానవ సమూహం తెల్లగా మారి పోవడానికి 20 వేల సంవత్సరాలు సరిపోతాయని అంచనా. తక్కిన జంతువుల సంగతి ఎలా ఉన్నా, ఒక్క మనిషి జాతినే తీసుకుంటే, చర్మం రంగూ, ముఖ కవళికలూ అన్నీ మెల్ల మెల్లగా మారడానికి జీవపరిణామ ప్రక్రియలే కారణమని రుజువు అవుతోంది. సరిగ్గా ఆ సమయంలోనే ఆల్ఫ్రెడ్ రస్సెల్ వాలెస్ అనే మరో శాస్త్రవేత్త కూడా డార్విన్ చెప్పిన సిద్ధాంతాన్నే వెలువరించాడు. డార్విన్ కు ఉత్తరం కూడా రాసాడు. 1858 లో వీరిద్దరూ సంయుక్తంగా ఒక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. కూడా! 1859 లో ప్రపంచ ప్రసిద్ధి పొందిన "ది ఆరిజన్ ఆఫ్ స్పీసిస్ ఆఫ్ నేచురల్ సెలక్షన్" పుస్తకాన్ని చార్లెస్ డార్విన్ వెలువరించాడు. ఈ పుస్తకం విడుదలైన రోజునె అన్ని ప్రతులూ అమ్ముడు పోయి సరికొత్త రికార్డును సృష్టించింది.

పరిణామ సిద్ధాంతం జీవజాతుల మధ్య సంఘర్షణ ఉంటుంది. సజాతి సంఘర్షణ, విజాతి సంఘర్షణ, ప్రకృతిలో సంఘర్షణ. ఈ సంఘర్షణలో నెగ్గినవే ప్రకృతి ఎన్నిక చేసిన సార్థకమ జీవులు. ఇవే మనుగడను సాగిస్తాయి. ఈ జీవులలోని వైవిద్యాలే తరాలు మారుతూ పోగా కొత్త జాతుల ఉత్పన్నానికి మూలాధారాలు అవుతాయి. ఇది సంక్షిప్తంగా డార్విన్ పరిణామ వాదం. అయితే సృష్టి సిద్ధాంత వాదులు ఈయన వాదనను సమర్థించరు. అయితే బైబిల్ లో చెప్పినట్లు ఏడు రోజుల లోనే సమస్త సృష్టి, సకల జీవ జలాలు రూపొందించ బడినాయని చెబితే మాత్రం నమ్మడం కష్టం.

చార్లెస్ డార్విన్ స్వంత దేశమైన బ్రిటన్ లో డార్వినిజం ఎన్నో ప్రశంశలు అందుకుంది. డార్వినిజం ప్రపంచంలో ఎంతో మంది భౌతిక శాస్త్రవేత్తలని, జీవ శాస్త్రవేత్తలని ప్రభావితం చేసి అధునిక భౌతిక శాస్త్ర విజ్ఞానాన్ని ఎన్నో మలుపులు తిప్పింది. అయితే కొన్ని క్రైస్తవ, ఇస్లామిక్ దేశాలలో డార్వినిజం చాలా వివాదాస్పద మయ్యింది. సృష్టి వాదాన్ని వ్యతిరేకించడం దైవ ద్రోహం అని మతవాదుల వాదన. కొన్ని ఇస్లామిక్ దేశాలలో ఈ సిద్ధాంతాన్ని నిషేదించారు. ఈ సిద్ధాంతం తప్పని, జీవ పరిణామక్రమం జరగలేదని వాదించే వారు కూడా ఉన్నారు.ఈయన 74 యేండ్ల వయస్సులో మృతి చెందాడు. సర్ ఐజాక్ న్యూటన్ సమాధి దగ్గరే ఆయన కూడా సమాధి చేయ బడింది. డార్విన్ లేకపోయినా ఆయన ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతం ఎప్పటికీ నిలిచే ఉంటుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# ప్రతి నెలా రూ.9,250 ఆదాయం..!

## ఈ పోస్ట్ ఆఫీస్ పథకంలో ఒక్కసారి డిపాజిట్ చేస్తే చాలు..

**స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గులకు దూరంగా ఎటువంటి రిస్క్ లేకుండా ప్రతి నెలా స్థిరమైన ఆదాయం పొందాలనుకుంటే పోస్ట్ ఆఫీస్ వారి 'నెలవారీ ఆదాయ పథకం' ఒక అద్భుతమైన ఎంపిక. ఇందులో ఒకేసారి పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు 7.4% వార్షిక వడ్డీ రేటుతో ప్రతి నెలా రూ.9,250 వరకు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చు. 5 సంవత్సరాల కాలపరిమితి పూర్తయిన తర్వాత మీ మొత్తం పెట్టుబడి సురక్షితంగా తిరిగి అందుకోవచ్చు.**



మీరు ఎటువంటి రిస్క్ లేకుండా ప్రతి నెలా స్థిరమైన ఆదాయం పొందాలనుకుంటే పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ అకౌంట్ (POMIS) మీకు ఖచ్చితంగా సరిపోతుంది. ప్రభుత్వం 7.4% ఆకర్షణీయమైన వార్షిక వడ్డీ రేటును అందిస్తోంది. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే స్టాక్ మార్కెట్ పెరిగినా లేదా తగ్గినా, మీ ఆదాయంపై ఎలాంటి ప్రభావం ఉండదు. ప్రభుత్వ హామీతో మీ పెట్టుబడి 100% సురక్షితంగా ఉంటుంది.

మీరు మీ జీవిత భాగస్వామితో లేదా మరెవరితోనైనా కలిసి ఒక జాయింట్ ఖాతా తెరిచి, ఇద్దరూ కలిసి రూ.15 లక్షలు జమ చేస్తే, 7.4% వడ్డీ రేటుతో వార్షిక వడ్డీ రూ.1,11,000 అవుతుంది. ఈ మొత్తాన్ని 12 నెలలుగా విభజిస్తే, ప్రతి నెలా మీ ఖాతాలో రూ.9,250 జమ అవుతుంది. మరోవైపు మీరు కేవలం రూ.9 లక్షలు పెట్టుబడి పెడితే, మీకు సంవత్సరానికి రూ.66,600 వడ్డీ లభిస్తుంది.

ఈ పథకంలో మీరు మీ డబ్బును 5 సంవత్సరాల పాటు డిపాజిట్ చేయాలి. కానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు - 5 సంవత్సరాల కాలం పూర్తయిన తర్వాత మీ పెట్టుబడి (మూలధనం) పూర్తిగా సురక్షితంగా తిరిగి పొందవచ్చు. ఆ తర్వాత మీరు కావాలనుకుంటే ఈ డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు లేదా అదే పథకంలో మళ్లీ పెట్టుబడి పెట్టి మీ నెలవారీ ఆదాయాన్ని కొనసాగించవచ్చు.

ఈ పథకం సురక్షితమైన పెట్టుబడిని కోరుకునే ప్రతి భారతీయుడి కోసం ఉద్దేశించినది. దీనిలో మీరు ఒకే ఖాతాను తెరవవచ్చు. గరిష్టంగా 3 మంది కలిసి ఉమ్మడి ఖాతాను కూడా నిర్వహించవచ్చు. ఇంతే కాకుండా, మీ ఇంట్లో 10 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు ఉంటే, తల్లిదండ్రులు కూడా వారి పేరు మీద ఖాతా తెరిచి వారి భవిష్యత్తు కోసం పొదుపు చేయడం ప్రారంభించవచ్చు. ఖాతా తెరవడం చాలా సులభమైన ప్రక్రియ. ఇందుకోసం మీరు మీ సమీపంలోని పోస్ట్ ఆఫీస్‌కు వెళ్లి అక్కడ జనరల్ సేవింగ్స్ ఖాతాను తెరవాలి. కొత్త ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్ తప్పనిసరి అని గుర్తుంచుకోండి.

# అక్షయ తృతీయ స్పెషల్.. ?

## 50 వేల వరకు ఆఫర్లతో ఓలా సోనా వీకెండ్



అక్షయ తృతీయ సందర్భంగా ప్రముఖ విద్యుత్ వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ 'ఓలా సోనా వీకెండ్' ను ప్రకటించింది. తమ పోర్ట్‌ఫోలియోలోని అన్ని వాహనాలపై రూ.50 వేల వరకు డిస్కౌంట్‌ను అందిస్తోంది. కొత్త వాహనాల కొనుగోలుపై రూ.40 వేల వరకు ప్రయోజనాలతో పాటు బ్యాంకు ఆఫ్ బరోడా, స్కాపియా ఫెడరల్, యస్ బ్యాంకు, ఐడీఎఫ్‌సీ, హెచ్ఎస్‌బీసీ క్రెడిట్ కార్డు వినియోగదారులకు రూ.10 వేల అదనపు డిస్కౌంట్ అందిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఆఫర్లు ఈ శని, ఆదివారం మాత్రమే అందుబాటులో ఉంటాయి.

**ఆఫర్లలో భాగంగా..**



జెన్ 3 ఎస్1 ఎక్స్ X (2kWh), రోడ్‌స్టర్ ఎక్స్ (2.5 kWh) విద్యుత్ వాహనాల ప్రారంభ ధర రూ.49,999 గా ప్రకటించింది. Roadster X+ 9.1 kWh విద్యుత్ బైక్‌పై ఏకంగా రూ.50 వేల డిస్కౌంట్ ప్రకటించింది. దీంతో ఈ వాహనం రూ.1,39,999 కే పొందొచ్చు. అంతేకాకుండా ఈ ఆఫర్లలో కొనుగోలు చేసిన వాహనాలకు 8 ఏళ్ల పాటు బ్యాటరీ వారెంటీని అందిస్తామని ప్రకటించింది. ఈ రెండు రోజుల్లో వాహనాలు కొనుగోలు చేసిన వారిలో లక్కీ డ్రా విజేతకు ఓలా సోనా స్పెషల్ ఎడిషన్‌ను బహుమతిగా అందిస్తామని ప్రకటించింది. 4680 భారత్ సెల్‌తో రూపొందించిన రోడ్‌స్టర్ ఌం 9.1 కొనుగోలు గడువును పొడిగించింది.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త.. డీఏ పెంపు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది (ణూా ఎఅఎవ). దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో రెండు శాతం పెంపు నిర్ణయంతో బేసిక్ పేలో డీఏ షేర్ మరింత పెరగనుంది. ఈ



పెంపు 2026 జనవరి ఒకటి నుంచి వర్తిస్తుంది. అలాగే 50.46 లక్షల మంది ఉద్యోగులు, 68.27 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. ఖజానాపై రూ.6,791 కోట్ల అదనపు భారం పడనుంది.

అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా కలిగిన నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హార్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

స్టాక్ మార్కెట్
Stock Market

# 18శాతం పెరిగిన కాగ్నిజెంట్ సీఈఓ వేతనం




ప్రముఖ ఐటీ సేవల కంపెనీ కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ 2025 ఆర్థిక సంవత్సరంలో 10.7 మిలియన్ డాలర్ల వేతనాన్ని అందుకున్నారు. అమెరికాకు చెందిన స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ఈ విషయాన్ని కంపెనీ వెల్లడించింది. 2024తో పోలిస్తే ఆయన వేతనం 18 శాతం పెరగడం గమనార్హం. వాస్తవానికి సీఈఓ రవికుమార్‌కు ఇవ్వాల్సిన వేతనం 19 మిలియన్ డాలర్లు మాత్రమే. కానీ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ఆయన వేతనాన్ని 21.5 మిలియన్ డాలర్లుగా కాగ్నిజెంట్ పేర్కొంది. స్టాక్ యూనిట్ల రూపంలోనే అధిక వేతనాన్ని ప్రకటించింది. భవిష్యత్తులో కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకున్నదాని ఆధారంగా ఈ మొత్తం సర్దుబాటు అవుతుంది. కాగా, 2024తో పోలిస్తే ఆయన మూల వేతనం 8% పెరిగి 1.3 మిలియన్ డాలర్లకు చేరింది. పరిమిత స్టాక్ అవార్డు కింద 4.99 మిలియన్ డాలర్లు, వార్షిక నగదు ప్రోత్సాహం ద్వారా 4.99 మిలియన్ డాలర్ల వేతనాన్ని కంపెనీ అందించింది. ప్రముఖ టెక్ సంస్థ ఇన్ఫోసిస్‌లో సుదీర్ఘకాలం పనిచేసిన తర్వాత 2023లో రవికుమార్ కాగ్నిజెంట్‌లో చేరారు. గతేడాది కాగ్నిజెంట్ ఆదాయం 19.7 బిలియన్ డాలర్ల నుంచి 21.1 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ ఏడాదిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఌ×) రంగంలో అగ్రగామిగా ఎదగాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం 16-7-2026

## సింగరేణి భరోసా యాత్ర కాదు...
# కాంగ్రెస్‌కు బతుకు తెరువు యాత్ర

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**



**భూపాలపల్లి (సింగిడి):** భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీరు మంగళవారం గేట్ మీటింగ్ లో మాట్లాడిన తీరు హాస్యస్పదంగా ఉందన్నారు. గత ఐదేళ్లు పర్యాటక మంత్రి, ఇప్పుడు కోల్ మినిస్టర్ గా ఉండి తెలంగాణకు ఒరుగబెట్టింది ఏమిటో తెలపాలన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ, టీబీజీకేఎస్ అధికారంలో ఉన్నప్పుడు సింగరేణి విషయంలో కేంద్ర ప్రభుత్వం విధానాలు చూస్తే సింగరేణి అందకారంలోకి పోతుందని తమ పార్టీ ఎమ్మెల్యేలం, మంత్రులం అంతా కలిసి బొగ్గు బ్లాక్ లన్ని సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక ధర్నాలు రాస్తారోకోలు చేశామన్నారు. సింగరేణికి తాడిచర్ల-2 గని కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్నావు. అది గతంలోనే సింగరేణికి కేటాయించిన సంగతి తెలుసుకోవాలన్నారు. 2013లో కేటాయించిన ఆ బొగ్గు బ్లాక్ ను కేసీఆర్ పదేళ్ల కాలంలో ఆ ఫైళ్లను ప్రైవేటుపరం కాకుండా పెండింగ్లో పెట్టడం ద్వారా నేడు అది సింగరేణికి దక్కిందన్నారు. గత 16 నెలల కాలంగా సింగరేణిలో రెగ్యులర్ మెడికల్ బోర్డు లేదని, 3,000 మంది కార్మికులు మెడికల్ బోర్డు కోసం వెయిట్ చేస్తున్నారని, వారందరికీ మెడికల్ బోర్డు నిర్వహించి 100శాతం అన్ ఫిట్ చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న డి పెండెంట్ లందరికీ ఉద్యోగాలు ఇస్తే భరోసా ఇచ్చినట్లే. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన రూ. 54 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా చూడాలి. సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతిని అరికడతనని కార్మికుల మనోధైర్యాన్ని ఇచ్చారా...? బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం సింగరేణి భరోసా యాత్రను నిర్వహిస్తున్నావు...? తప్ప కార్మికుల ప్రయోజనాల కోసం కాదు. సింగరేణిని కేసిఆర్ దోచుకుతిన్నాడు అనడం సిగ్గు చేటు. కెసిఆర్ పాలనలో సింగరేణి కార్మికులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం పదవి చేపట్టిన కేసీఆర్ సింగరేణి సంస్థలు కాపాడుకోవాలని లక్ష్యంతో కార్మికులకు 32శాతం లాభాల వాటను ఇచ్చాడనీ, బీఆర్ఎస్ హయాంలో రామప్ప కాలనీలో కార్మికుల కుటుంబాలు నివసించ డానికి 2వేల డబుల్ బెడ్ రూములు, నిర్మించామన్నారు. కేంద్ర మంత్ర కిషన్ రెడ్డి నువ్వు కేటీకే-8 ఇంక్లైన్ కు నిన్న పోయావు కదా...? రామప్ప కాలనీ నీకు కనబడలేదా...? అదేవిధంగా సింగరేణి కార్మికుల కోరిక మేరకు ఇంటింటికి గోదావరి శుద్ధ జనాలను అందించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్న విషయాన్ని గుర్తుం చుకో..! కిషన్ రెడ్డి గత చరిత్రను తెలుసుకొని మాట్లాడాలి. నువ్వు చేసేది సింగరేణి భరోసా యాత్ర కాదని, కాంగ్రెస్ కు బ్రతుకు తెరువును చూపిస్తున్న యాత్ర అని స్పష్టంగా కార్మికులకు అర్థమవుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ యొక్క పంపులను ఆన్ చేసి రైతులకు నీళ్ళు ఇవ్వండి.

పంపులు ఆన్ చేస్తే ప్రాజెక్ట్ కి ఏమైనా జరిగిన మా బిఆర్ఎస్ పార్టీ 28 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్ళీ రాజకీయాలు చెయ్యం అని సవాలు విసిరితే ఒక్కరూ కూడా సవాలు స్వీకరించలేదు. మాకు రాజకీయాలు ముఖ్యం కాదు మాకు రైతుల ప్రయోజనాలు ముఖ్యం అని తెలిపారు.

# సర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి కోదాడ, (సింగిడి)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, పెండింగ్‌లో ఉన్న మ్యాపింగ్‌ను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ బీఎల్ఓలను ఆదేశించారు. బుధవారం నాగార్జునసాగర్‌లోని 7, 10, 12 వార్డుల్లో బీఎల్ఓలు చేపడుతున్న సర్ ప్రక్రియ, ఓటర్ల మ్యాపింగ్ విధానాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్ఓలు నిర్వహిస్తున్న నమోదును పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒక బి ఎల్ ఓ తో మాట్లాడుతూ "మీ వార్డులో మొత్తం ఎన్ని ఓటర్లు ఉన్నారు? ఎన్ని ఫారాలు జనరేట్ అయ్యాయి? ఎన్ని మ్యాపింగ్ చేశారు? ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి?" అని ప్రశ్నించారు. దీనికి బీఎల్ఓ సమాధానంగా మొత్తం 961 ఓటర్లు ఉండగా, 593 మంది మ్యాపింగ్ పూర్తి చేశామని, మిగిలిన వాటిని త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న ప్రతి ఓటరును గుర్తించి ఎలాంటి ఆలస్యం లేకుండా సర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. డోర్ లాక్ కారణంగా ఇంట్లో లేని ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి సంబంధించిన డోర్ నంబర్ నమోదు చేస్తూ ఓటర్ల మ్యాపింగ్ చేయాలని చెప్పారు. అన్‌మ్యాపింగ్ అయిన ఓటర్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, వారి ఓటరు గుర్తింపు కార్డు నంబర్ ఉంటే నమోదు చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఒక వ్యక్తికి ఒక్క ఓటు మాత్రమే ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మ్యాపింగ్ పూర్తయిన తర్వాత నమోదు వివరాలను సక్రమంగా రికార్డు చేయాలని తెలిపారు. ఎవరైనా ఓటరు తమ EPIC నంబర్ చెబితే వెంటనే ఆన్‌లైన్‌లో పరిశీలించి ఓటరు వివరాలు నిర్ధారించవచ్చని కలెక్టర్ వివరించారు. 10వార్డులో ఒక ఓటరు తన ఎపిక్ కార్డు తీసుకొచ్చి కలెక్టర్ కు ఇవ్వగా కలెక్టర్ వెంటనే ఎపిక్ ద్వారా ఆన్లైన్లో చెక్ చేసి తన ఓటు ఉందని చెప్పారు. మరణించిన వారి ఓట్లను తొలగించేందుకు మరణ ధృవీకరణ పత్రం ఆధారంగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. 109 పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి, అక్కడి బీఎల్ఓను వార్డులో మొత్తం ఓటర్లు, మ్యాపింగ్ పూర్తయిన వారి సంఖ్య, పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివాహం అనంతరం కొత్త ప్రాంతంలో స్థిరపడిన మహిళలు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, ఇంకా గుర్తింపు కాని ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా గుర్తించాలని సూచించారు. అన్‌మ్యాపింగ్ జాబితాలో ఉన్న వారి వివరాలను కార్యాలయం నుంచి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు తెలియజేసి అవసరమైన సమాచారం సేకరించి సర్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ బీఎల్ఓలకు ఆదేశించారు. అర్హులైన వారు ఓటరు జాబితాలో ఉండేలా, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు మున్సిపల్ కమిషనర్ సి హెచ్ సైదులు ,తహసిల్దార్ ఖాసీం, మున్సిపల్ చైర్ పర్సన్ మానస స్వర్ణ సుమన్ , కౌన్సిలర్ వినిష, డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి, ఆర్ ఐ సందీప్, అధికారులు, బి ఎల్ వో లు , సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు .

## ప్రకృతి పద్ధతిలో రైతులు వ్యవసాయం చేయాలి



**కమలాపూర్, కోదాడ, (సింగిడి)** ప్రకృతి వ్యవసాయంలో భాగంగా మండలంలోని శీలంపల్లి గ్రామంలో నేషనల్ మిషన్ ఆఫ్ నాచురల్ ఫార్మింగ్ పథకంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ ఓ తిరుపతి మాట్లాడుతూ మండలంలో శీలంపల్లి గ్రామం నేషనల్ మిషన్ ఆఫ్ నాచురల్ ఫార్మింగ్ పథకం కింద ఎన్నికైనట్లు తెలిపారు. ఇందులో భాగంగా 125 మంది రైతులు ఈ పథకం కోసం ఎన్నికయ్యారు. ఈ 125 మంది రైతులు వారి పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయం చేయాలన్నారు. ముఖ్యంగా బీజామృతం, జీవామృతం, ఘనజీవామృతం, నీమాస్త్రం, దశపర్ణి కషాయం మొదలగు కషాయాల యొక్క తయారీ విధానం రైతులకు వివరించారు. వీటిని మన పొలంలో వాడి భూసారాన్ని పెంచడమే కాకుండా నేటి కాలుష్యాన్ని వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం ఎల్ నినో ఎఫెక్ట్ ఎక్కువ ఉండటం వలన వర్షాలు చాలా తక్కువ పడతాయని, అందువల్ల వరి సాగు చేసే రైతులు బోరు బావి కింద మాత్రమే చాలా తక్కువ పెట్టుబడులతో వరి పండించాలని మిగతా ప్రాంతంలో వర్షాధార పంటలైన కంది, పెసర, మినుము మొదలగు అపరాల పంటలు, నూనె గింజ పంటలను సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాసాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ మునగాలా, కెవికె ఫెసిలిటేటర్ రాజేందర్, షఫిక్ రహమాన్, సీఆర్పీలు అనురాగ్, రాము, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధిలో అన్నప్రసాద వితరణ



**కోదాడ, (సింగిడి):** తెలంగాణ శబరిమలగా పేరొందిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం 27వ వారానికి చేరుకుంది. ఈ వారానికి మంగ్రాజుపల్లికి చెందిన యర్రావు సతీష్--రేణుక, నిక్షిత దాతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, జగిని ప్రసాద్, కావటి మణికంఠతో పాటు భక్తులు పాల్గొని అయ్యప్పస్వామిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు.

## కప్ప కప్ప నీళ్లాలు..కురవాలి వానలు



**నూతనకల్,కోదాడ, (సింగిడి)** అదును దాటుతోంది. ఇప్పటికే వేసిన విత్తనాలు మొలకెత్తక ఎండిపోయాయి. తిరిగి మరోసారి విత్తనాలు విత్తేవా చినుకు జాడలేదు. దీంతో వరుణుడి కరుణ కోసం గ్రామస్తులు కప్పలకు పెళ్లి చేశారు. బుధవారం మండల పరిధిలోని బిక్కుమళ్ల గ్రామంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ నేపథ్యంలో వానలు కురవాలని కోరుతూ మహిళలు,గ్రామస్తులు కప్పలకు పెళ్లి చేసి కప్పతాముడు ఆడుతూ రంగులు చల్లుకుంటూ ఊరేగించారు. ఉయ్యాలో ఉయ్యాల పాట పాడుతూ వానలు కురవాలని పూజలు చేశారు.

# 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**కలెక్టర్ చంద్రశేఖర్**

**నల్లగొండ ప్రతినిధి, (సింగిడి):** 2027 విద్యాసంవత్సరం లో జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష (జేఎన్వీఎస్‌టీ-2027) ద్వారా 6వ తరగతిలో ఉచిత నివాస ప్రవేశాలకు అర్హులైన వారినుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ సహాయం పొందే (ఎయిడెడ్), లేదా గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం (2026-27 విద్యా సంవత్సరంలో) 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆయన తెలిపారు.? ఆసక్తి ఉన్న అర్హులైన విద్యార్థులు ఈ నెల 31లోగా www.navodaya.gov.in ద్వారా ఉచితంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, నవంబర్ ,28 ,2026 న (28.11.2026 - శనివారం) ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. నల్గొండ జిల్లాలోని అర్హులైన గ్రామీణ మరియు పట్టణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలోని విద్యాశాఖ అధికారులందరు ప్రస్తుత విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేసి 6వ తరగతిలో నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందేందుకు అవగాహన కల్పించాలని కోరారు.

# వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలి

**తాడిచెర్ల డేంజర్ జోన్ భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి: కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి ప్రతినిధి, (సింగిడి):** ఈ నెలాఖరు లోగా వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి హ్యాండోవర్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఆర్ అండ్ బి, వైద్య కళాశాల, టిజిఎంఐడిసి అధికారులతో నిర్మాణంలో ఉన్న సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చేసి, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. మిగిలిన పనులపై ప్రత్యేక దృష్టి సారించి, రోజువారీ ప్రగతిని సమీక్షిస్తూ ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. విద్యుత్, నీటి సరఫరా, అంతర్గత రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలను సమయానికి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. విభాగాల మధ్య సమన్వయం పెంచుకుని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హాస్టల్ నిర్మాణ పనులను కూడా సెప్టెంబర్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం తాడిచెర్ల డేంజర్ జోన్‌లో భూ సేకరణ విచారణ ప్రక్రియపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 17 నుండి నుండి డేంజర్ జోన్ పరిధిలోకి వచ్చే ప్రతి ఇంటిని తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. నిర్మాణాల విచారణ కోసం ఐదు ప్రత్యేక టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి టీమ్‌కు నాయబ్ తహసిల్దార్ పర్యవేక్షణ ఉంటుందని, గిర్దావర్, సీనియర్ లేదా జూనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పాలన అధికారి, జెన్కో ఏఈలు సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. ఎలాంటి వత్తిళ్లు, పైరవీలు లేకుండా విచారణను నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. డేంజర్ జోన్‌లోని ప్రతి ఇంటిని తనిఖీ చేసి చెక్‌లిస్ట్ ప్రకారం కుటుంబ వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని, ప్రతిరోజు పూర్తి చేసిన ఫారాలను కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఆర్వో వసంత కుమారి, డీపీఓ శ్రీలత, కాటారం ఆర్డీఓ రవీందర్, విద్యుత్ శాఖ డీఈలు పాపిరెడ్డి, జగదీష్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, మల్హర్ తహసిల్దార్ రవికుమార్, సర్వే టీమ సభ్యులు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా వెంకటేశ్వర రావు, కెపిసి ప్రత్యేక ఇంజినీర్ శివ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంల పంపిణీ



**మహాముత్తారం, (సింగిడి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొర్లకుంట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 40 మంది విద్యార్థులకు బుధవారం స్పోర్ట్స్ యూనిఫాంలను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శిరీష అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి కె. సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు కుసుమ కృష్ణమోహన్, మీనం సతీష్ కుమార్ తమ దాతృత్వంతో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలు అందించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువులో ప్రతిభ కనబరచాలని, తల్లిదండ్రులు పిల్లల విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉపాధ్యాయులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు.

# ఆస్తి కోసం అఘాయిత్యం

**తండ్రిని చంపిన కొడుకు అరెస్ట్**



**మహాముత్తారం, (సింగిడి):** ఆస్తి వివాదం నేపథ్యంలో కన్నతండ్రిని గొడ్డలితో హత్య చేసిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఈ ముత్తారం మండలం మహబూబ్‌పల్లిలో ఈ ఘటన ఈ నెల 13 తెల్లవారుజామున జరిగింది. పరారీలో ఉన్న నిందితుడిని బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. మహబూబ్‌పల్లికి ఇల్లెందుల వర్గన రత్నం సారయ్య (65)కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య మృతి చెందిన అనంతరం కుదురుపల్లి గ్రామానికి చెందిన పొషక్కను రెండో వివాహం చేసుకున్నారు. పెద్ద కుమారుడు రవీందర్‌కు వివాహం జరిగినప్పటికీ, సుమారు ఆరు సంవత్సరాల క్రితం భార్య విడిచి వెళ్లడంతో తండ్రి వద్దనే ఉంటున్నాడు. కొంతకాలంగా తండ్రి--కొడుకుల మధ్య ఆస్తి పంపకాల విషయంలో వివాదం కొనసాగుతోంది. ఈ విషయమై పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగినప్పటికీ, సారయ్య ఆస్తి పంపకాలు నిరాకరించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో తండ్రిని హత్య చేస్తే ఆస్తి మొత్తం తనకే దక్కుతుందని ఉద్దేశంతో రవీందర్ పథకం రచించినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నెల 13వ తేదీ తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో సారయ్య ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గొడ్డలితో తలపై బలంగా నరికి హత్య చేశాడు. ఘటన సమయంలో పక్కనే నిద్రిస్తున్న పొషక్క మేల్కొనడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్రగాయాల పాలైన సారయ్యను భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ సూచనల మేరకు కాటారం సీఐ నాగార్జునరావు, శ్రీ ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం ఉదయం సుమారు 11 గంటలకు యామన్‌పల్లి శివారులోని అటవీ ప్రాంతంలో రవీందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు తన తండ్రిని ఆస్తి వివాదం కారణంగానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన గొడ్డలి, ఘటన సమయంలో ధరించిన దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపర్చగా, న్యాయమూర్తి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించి నిందితుడిని పట్టుకున్న కాటారం సీఐ నాగార్జునరావు, ఎస్సై రమేష్‌తో పాటు పోలీసు సిబ్బందిని కాటారం డీఎస్పీ సూర్యనారాయణ అభినందించారు.

# రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



**భూపాలపల్లి ప్రతినిధి, (సింగిడి):** రీ సర్వేతో అన్ని రకాల భూ సమస్యలు పరిష్కారమవుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. బుధవారం ఘనపూర్ మండలం చెల్పూర్ రైతు వేదిక, ధర్మరావుపేటలో నిర్వహించిన భూముల రీ సర్వే గ్రామ సభల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూముల రీ సర్వేద్వారా క్షేత్రస్థాయిలో ఆక్రమించిన అంశాలను బయటికి తీసి హద్దులు వేయడం జరుగుతుందని తెలిపారు. సర్వేలో రైతులందరూ పాల్గొనాలని సూచించారు. ఎన్నో ఏళ్లుగా దున్నుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం స్పష్టమైనటువంటి ఆదేశాలతో సర్వే నిర్వహించి మోకా మీద దున్నుకుంటున్న రైతులందరికీ పాసుబుక్కులు ఇచ్చి రైతు బీమా, రైతుభరోసా పంట రుణాలు ఇచ్చే విధంగా చేసేందుకు ఈ సర్వే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే షెడ్యూల్ ప్రకారం ముందస్తుగా గ్రామాలలో టామ్ టామ్ ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. రీ సర్వే కార్యక్రమంకు జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. లైసెన్స్ సర్వేలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇచ్చామని వారందరూ సర్వేలో పాల్గొంటున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహణపై లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నో ఏళ్ల నాటి భూ సమస్యలు కూడా సర్వే ద్వారా పరిష్కారం అవుతాయని అందరూ సహకరించాలని సూచించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు యితే సర్వే చేస్తారని తెలిపారు. సర్వే నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని తెలిపారు. గ్రామంలో ఉన్న అన్ని భూములకు రీ సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మన జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ గ్రామ సభల్లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో హరికృష్ణ, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీఓ భాస్కర్, సర్పంచులు, కావటి రజిత, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంపై మాజీ ఎమ్మెల్యే ఫిర్యాదు



**భూపాలపల్లి, (సింగిడి)** భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఫిర్యాదు చేశారు. గత రెండు రోజుల క్రితం హైదరాబాదు ప్రెస్ మీట్ కార్యక్రమంలో రాష్ట్రంలో రాబోయే సూపర్ ఎల్ నినో మరియు కరువు పరిస్థితులపై ప్రభుత్వం ఎలాంటి ఏర్పాట్లు చేస్తుందని ఒక జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు బహిరంగంగా సమాధానమిస్తూ.. ఈ కరువు సమస్యలు తీరాలంటే ప్రతిపక్ష నాయకులు కేసీఆర్, హరీష్ రావు కుటుంబ సభ్యులు మరియు రైతుల రక్తాన్ని తెలంగాణ పొలాల్లో చల్లాలని వ్యాఖ్యానించడం సిగ్గుచేటు, అంతేకాకుండా ఈ ప్రతిపక్ష నాయకులు తమ ఒంటికి బండ రాయి కట్టుకొని కాళేశ్వరం ప్రాజెక్టులో దూకి చావాలని అప్పుడే తెలంగాణకు పీడ నుండి శాశ్వతంగా విముక్తి లభిస్తుందని ప్రత్యక్షంగా ఒక ముఖ్యమంత్రి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కాబట్టి భూపాలపల్లి పోలీస్ స్టేషన్ కి వెళ్లి సిఐ కి స్వయంగా ఫిర్యాదు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలంటూ ఫిర్యాదు చేసినాము.


## రైతులు తక్కువ నీటి వినియోగ పంటలు వేయాలి



**కమలాపూర్, (సింగిడి):** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సూపర్ ఎల్-నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీంతో భూగర్భ జలాలు తగ్గిపోవడం, సాగునీటి కొరత, విద్యుత్ సరఫరాపై ఒత్తిడి వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వ్యవసాయ విస్తరణ అధికారి పల్లా జయప్రకాశ్ రైతులకు బుధవారం వంగపల్లి గ్రామ రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో సూచించారు. ఈ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలన్నారు. పంటల వైవిధ్యీకరణ పాటించడం ద్వారా వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా చిరుధాన్యాలు (మిల్లెట్స్), పప్పుధాన్యాలు, నూనెగింజల పంటల వంటి తక్కువ నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయాలని రైతులను కోరారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ నీటిని పొదుపుగా వినియోగించడం ద్వారా పంటలను రక్షించుకోవడంతో పాటు ఆదాయాన్ని కూడా స్థిరంగా కొనసాగించవచ్చని ఆయన తెలిపారు.

## ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్‌పై
# అనుచిత వ్యాఖ్యలు సహించం

**మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మ దహనం.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**



**కోదాడ /అనంతగిరి, (సింగిడి):** మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ అనంతగిరి మండల కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మను దహనం చేసి, అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. రాజకీయ ఉనికి కోసం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చౌకబారు విమర్శలకు దిగడం సరికాదన్నారు. ప్రజల చేతిలో తిరస్కరణకు గురైన నాయకులు కూడా అభివృద్ధిని చూడకుండా వ్యక్తిగత దూషణలకు రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్యానికి హానికరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గత 30 నెలల్లో కోదాడ నియోజకవర్గంలో రూ. 1,938.41 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పనులు జరిగాయని, అనంతగిరి మండలంలో ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణాలు కొనసాగుతుండటమే కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి, మంత్రిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని, కోదాడ నియోజకవర్గంలో ఎక్కడికి వచ్చినా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య, మండారి వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, ఖాజాండర్ రెడ్డి, స్వరూప్ రెడ్డి, బాబు నాయక్, కోటేశ్వరరావు, రామకోటయ్య, రాఘవరెడ్డి, బాబురావుతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం
16-7-2026

# అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉండాలి

**నియోజకవర్గాల వారీగా హెల్ప్‌డెస్క్‌ల వివరాలు విడుదల చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్**



**సంగారెడ్డి బ్యూరో, (సింగిడి** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ( ఎస్ ఐ ఆర్ )లో భాగంగా అర్హులైన ప్రతి ఓటరు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఆలస్యం చేయకుండా సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ ( బి ఎల్ ఓ ), బీఎల్‌వో సూపర్‌వైజర్ లేదా సమీప హెల్ప్‌డెస్క్‌లో అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటర్లకు మరింత సౌలభ్యం కల్పించేందుకు జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బి ఎల్ ఓ లు, బి ఎల్ వో సూపర్వైజర్లు, హెల్ప్ డెస్క్‌లో నియమించబడిన సిబ్బంది పేర్లు, హోదాలు, మొబైల్ నంబర్లను ప్రజల వినియోగార్థం విడుదల చేసినట్లు తెలిపారు. ఓటర్లందరూ తమకు అందించిన ఎన్యూమరేషన్ ఫారాలను పూరించి, సంబంధిత అధికారులకు అందజేసి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు
.

**హెల్ప్ డెస్క్‌ల వివరాలు,**
**సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ వివరాలు:**

జిల్లా స్థాయి హెల్ప్‌డెస్క్
జిల్లా ఎన్నికల అధికారి ఓ కలెక్టర్ కార్యాలయం, సంగారెడ్డి
జి. ప్రశాంత్ (ఆపరేటర్), డీఆర్డీఓ కార్యాలయం
సెల్: 8106046979
35–నారాయణఖేడ్ నియోజకవర్గం
సబ్ కలెక్టర్ కార్యాలయం, నారాయణఖేడ్ వి. ప్రవీణ్, CO – 9494168579
తహసీల్దార్ కార్యాలయం, నారాయణఖేడ్ – ఎం. శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ – 9381588201
ఎం. సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ – 9177324845
మున్సిపల్ కమిషనర్ కార్యాలయం, నారాయణఖేడ్ –కృష్ణ, వార్డు ఆఫీసర్ – 9652132943
తహసీల్దార్ కార్యాలయం, కంగ్టి – కె. సంజీవ్, CO – 9959990003
కల్హేర్ –– తహసీల్దార్ కార్యాలయం, లక్ష్మణ్, జి.పి.ఓ.,–9581082080
మనూర్ తహసిల్దార్ కార్యాలయం – జి. విఠల్ రెడ్డి, CO –9398484128
తహసీల్దార్ కార్యాలయం, నాగల్‌గిద్ద – ఈ. సునీత, రెవెన్యూ అసిస్టెంట్ – 7671832733
తహసీల్దార్ కార్యాలయం, నిజాంపేట్ – మనోహర్, గిర్దావర్ – 8096661403
తహసీల్దార్ కార్యాలయం, సిర్గాపూర్ – రామకృష్ణ, FTS – 7660918609
తహసీల్దార్ కార్యాలయం, శంకరంపేట్ (A) – వీరమణి, జూనియర్ అసిస్టెంట్ – 9553332868
లిలి36–అందోల్ (ఎస్సీ) నియోజకవర్గంలిలి
ఆర్డీఓ కార్యాలయం, అందోల్–జోగిపేట్ – ఎం. మహిపాల్, జూనియర్ అసిస్టెంట్ – 9177363464
తహసీల్దార్ కార్యాలయం, అల్లాదుర్గం – పి. సాయిలు, జూనియర్ అసిస్టెంట్ – 8121238427
తహసీల్దార్ కార్యాలయం, అందోల్ – వినయ్, ఆపరేటర్ – 6300335220
తహసీల్దార్ కార్యాలయం, చౌట్కూర్ – సత్యనారాయణ, GPO – 9912367393
తహసీల్దార్ కార్యాలయం, మునిపల్లి –– చందు, ఆపరేటర్ – 9948434188
తహసీల్దార్ కార్యాలయం, పుల్కల్ –– జి. వంశీకృష్ణ, రికార్డు అసిస్టెంట్ –– 9550365624
తహసీల్దార్ కార్యాలయం, రాయికోడ్ – సుధాకర్, ఆపరేటర్ – 9441851322
తహసీల్దార్ కార్యాలయం, రేగోడ్ – రాములు, GPO – 9676184247
తహసీల్దార్ కార్యాలయం, టేక్మాల్ – ఉదయ్ తేజ, జూనియర్ అసిస్టెంట్ – 9492093208
తహసీల్దార్ కార్యాలయం, వట్‌పల్లి – ఆనంద్, ఆపరేటర్ – 9014930161
ఎంపీడీఓ కార్యాలయం, అందోల్ – రవిశంకర్, ఆపరేటర్ – 9493978145
మున్సిపల్ కార్యాలయం, అందోల్–జోగిపేట్ – లక్ష్మీనారాయణ, ఆపరేటర్ – 9492651600
38–జహీరాబాద్ (ఎస్సీ) నియోజకవర్గంలి
ఆర్డీఓ కార్యాలయం, జహీరాబాద్ – అనిత, జూనియర్ అసిస్టెంట్ – 7995034779
తహసీల్దార్ కార్యాలయం, జహీరాబాద్ – విజయమ్మ, జూనియర్ అసిస్టెంట్ – 9959229159
మున్సిపల్ కార్యాలయం, జహీరాబాద్ – మైతాబ్, జూనియర్ అసిస్టెంట్ – 9010209162
తహసీల్దార్ కార్యాలయం, న్యాల్‌కల్ – రాజేందర్, రికార్డు అసిస్టెంట్ – 6303529975
తహసీల్దార్ కార్యాలయం, కోహీర్ – మాన్ సింగ్, జూనియర్ అసిస్టెంట్ – 8074834183
తహసీల్దార్ కార్యాలయం, ఝరాసంగం – ఐజాజ్, జూనియర్ అసిస్టెంట్ – 9959898706
తహసీల్దార్ కార్యాలయం, మొగుడంపల్లి – విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ – 9848169844
లిలి39––సంగారెడ్డి నియోజకవర్గం
ఆర్డీఓ కార్యాలయం, సంగారెడ్డి – మల్లేశం (EPIC) – 9908193082
తహసీల్దార్ కార్యాలయం, సంగారెడ్డి – జె. జ్యోతి – 9908083032
తహసీల్దార్ కార్యాలయం, కంది – రామాదేవి, సీనియర్ అసిస్టెంట్ – 9000516253
తహసీల్దార్ కార్యాలయం, కొండాపూర్ – సి. రమేష్ – 9985442495
తహసీల్దార్ కార్యాలయం, సదాశివపేట – అనంతయ్య, సీనియర్ అసిస్టెంట్ (EPIC) – 9666685757
మున్సిపల్ కార్యాలయం, సదాశివపేట – సరిత జూనియర్ అసిస్టెంట్ – 7396744800
మున్సిపల్ కార్యాలయం, సంగారెడ్డి –భవాని – 8790783438
శివానంద స్వామి 9491228388
మున్సిపల్ ఆఫీస్, సంగారెడ్డి – స్వాతి సీనియర్ అసిస్టెంట్ 7702797454
ఎంపీడీఓ కార్యాలయం, సంగారెడ్డి –జగన్– 9110588069
40–పటాన్‌చెరు నియోజకవర్గం
తహసీల్దార్ కార్యాలయం, పటాన్‌చెరు – టి. శ్రీనివాస్ 9010849975
తహసీల్దార్ కార్యాలయం, అమీన్‌పూర్ – అమరేందర్ రెడ్డి – 08455–295005
తహసీల్దార్ కార్యాలయం, రామచంద్రాపురం – దశరథ్, జూనియర్ అసిస్టెంట్ – 9949644171
తహసీల్దార్ కార్యాలయం, గుమ్మడిదల – శివశంకర్, జూనియర్ అసిస్టెంట్ – 9052299687
తహసీల్దార్ కార్యాలయం, జిన్నారం – మహ్మద్ మౌలాలి – 9000213155
డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, సర్కిల్–47, అమీన్‌పూర్ (CMC) – గోపాల్ – 9440954722
డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, సర్కిల్–46, పటాన్‌చెరు (CMC) – నవోద్ రెడ్డి – 9948727432
మున్సిపాలిటీ, ఇస్నాపూర్ – డి. శ్రీనివాస్ 9866485654
మున్సిపాలిటీ, ఇంద్రేశం – కవిత – 9000934461
మున్సిపాలిటీ, జిన్నారం –ఎం. రత్నమణిలిలి
మున్సిపాలిటీ, గడ్డపోతారం – నవీన్ – 9642687472
మున్సిపాలిటీ, గుమ్మడిదల – సాయి – 8143656334
ఎంపీడీఓ కార్యాలయం, పటాన్‌చెరు – వెంకటేశం – 9908299986

హెల్ప్ డెస్క్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ఓటర్లందరూ తమకు అందిన ఎన్యూమరేషన్ ఫారాలను అన్ని వివరాలతో పూరించి, సంబంధిత బీఎల్‌వో, బీఎల్‌వో సూపర్‌వైజర్ లేదా సమీప హెల్ప్‌డెస్క్‌లో నిర్ణీత గడువులోగా అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థుల భద్రతకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణకు వినతి....**



**సుల్తానాబాద్, (సింగిడి):** కేరళ మోడల్ హైస్కూల్ ఎదుట రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి విద్యార్థుల భద్రతకు చర్య లు తీసుకోవాలని పాఠశాల యాజమాన్యం, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు కోరారు. ఈ మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, కమి షనర్ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. పాత జెండా ప్రాంతంలోని ప్రధాన రహదారిపై ఉన్న పాఠశాలకు ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తుండగా, ఇసుక ట్రాక్టర్లు, ఇతర వాహనాలు అధిక వేగంతో వెళ్తుండటంతో ప్రమాద భయం నెలకొంటుందని తెలిపారు. పాఠశాల వేళల్లో విద్యార్థులు రహదారి దాటే సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రాణ భద్రత దృష్ట్యా పాత జెండా జంక్షన్‌కు ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు, "స్కూల్ జోన్–గో స్లో" హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కార్మిక కుటుంబాల ఆరోగ్య సంరక్షణకు ప్రాధ్యానం

**ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**అర్జీ–2 ఏరియా అధికార ప్రతినిధి ఎన్.వేణుగోపాల్**



**యైటింక్లయిన్ కాలనీ, (సింగిడి):** బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో సంస్థలో పని చేస్తున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు యాజమాన్యం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి సంస్థ రామగుండం రీజియన్–2 ఏరియా అధికార ప్రతినిధి, పర్సనల్ విభాగం హెచ్‌వోడీ ఎన్.వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో సంస్థలో పని చేస్తున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు యాజమాన్యం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. కార్మికులు సంక్షేమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్థానిక సీఈఆర్ క్లబ్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన మాతా రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద ఆధ్వర్యంలో ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డా. విశ్వనాథ్ మహర్షి పర్యవేక్షణలో శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో రక్తపోటు, మధుమేహం, కీళ్ల నొప్పులు, నడుము నొప్పులు, అస్తమా, చర్మవ్యాధులు తదితర దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు తెలిపారు. గతంలో నిర్వహించిన శిబిరాలకు హాజరై చికిత్స పొందుతున్న వారు తప్పకుండా హాజరుకావాలని, అలాగే కొత్తగా వైద్యం పొందాలనుకునే సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన జడ్పీ సీఈవో

**భీమదేవరపల్లి (సింగిడి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములుక నూర్, ముస్తాఫాపూర్ గ్రామాల్లో వివిధ ప్రభుత్వ పథకాల కింద జరుగుతున్న అభివృద్ధి పనులను జడ్పీ సీఈఓ బి. శేషాద్రి బుధవారం పరిశీలించారు. మహిళా సంఘాల భవనాలు, కమ్యూనిటీ టాయిలెట్లు, సేంద్రీయ ఎరువుల యూనిట్ల పనులను తనిఖీ చేసి, నాణ్యతతో పాటు గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధిలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారు లు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, సర్పంచ్ జాలి ప్రమోద్‌రెడ్డి, ఉపసర్పంచ్ కాసగోని మమతతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం జనరల్ ఆసుపత్రిలో సిరంజీల కొరత..!

**45 రోజులుగా సరఫరా లేక రోగుల ఇబ్బందులు**
**బయట కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆరోపణలు**




**కొత్తగూడెం, (సింగిడి):** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నామని ప్రభుత్వం ప్రకటిస్తున్న నేపథ్యంలో, కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సిరంజీల కొరత తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గత 45 రోజులుగా సిరంజీల సరఫరా లేకపోవడంతో, చికిత్స కోసం వచ్చే రోగులు అవసరమైన సిరంజీల ను ఆసుపత్రి వెలుపల ఉన్న ప్రైవేట్ మెడికల్ షాపుల నుంచి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు రోగులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగా అన్ని వైద్య సేవలు, మందులు, అవసరమైన వైద్య సామగ్రి అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వైద్య పరికరమైన సిరంజీ కూడా అందుబాటులో లేకపోవడం వల్ల పేద రోగులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని అంటున్నారు. సిరంజీల కొరతపై ఆసుపత్రి అధికారులకు పలుమార్లు సమాచారం ఇచ్చినా ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని, దీనివల్ల ప్రతిరోజూ చికిత్స కోసం వచ్చే వందలాది మంది రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి, సిరంజీల కొరతను తక్షణమే నివారించి, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉచిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, రోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉచిత చేప పిల్లల పథకాన్ని పునరుద్ధరించాలి

**20న జిల్లా కలెక్టరేట్ల ముందు మహాధర్నాలు**
**మత్స్యకారుల జీవిత భద్రతకు**
**రూ.20 లక్షల బీమా కల్పించాలి**
**టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ**




**పెద్దపల్లి రూరల్, (సింగిడి):** రాష్ట్ర ప్రభుత్వం 2026–27 బడ్జెట్‌లో మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని తెలంగాణ మత్స్యకారులు,మత్స్య కార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ విమర్శించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా అమలవుతున్న ఉచిత చేప,రొయ్య పిల్లల పంపిణీ పథకానికి ఈ ఏడాది బడ్జెట్‌లో నిధులు కేటాయించక పోవడం వల్ల వేలాది మంది మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, లేదంటే చేప పిల్లల కొనుగోలుకు అవసరమైన నిధులను నేరుగా మత్స్య సహకార సంఘాల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. నగదు బదిలీ ద్వారా అవినీతికి పూర్తిగా అడ్డుకట్ట పడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 20న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు మహాధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. మత్స్యకారులు, సహకార సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మత్స్య వృత్తి అత్యంత ప్రమాదకరమైనదని, ప్రతి నెల పలువురు మత్స్యకారులు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని బాలకృష్ణ తెలిపారు. అందువల్ల మత్స్యకారుల కుటుంబాలకు రూ. 20 లక్షల జీవిత బీమా,ఎక్స్‌గ్రేషియా అమలు చేయాలని,గత పదేళ్లుగా పెండింగ్‌లో 986 కుటుంబాలకు ఉన్న బీమా, ఎక్స్‌గ్రేషియా నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని సుమారు 10 లక్షల మంది మత్స్యకారుల సంక్షేమం కోసం కనీసం రూ. 3,000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి జిల్లా,మండల కేంద్రంలో ఆధునిక చేపల హోల్‌సేల్,రిటైల్ మార్కెట్లను నిర్మించి దళారీ వ్యవస్థను అరికట్టాలని అన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్, టీఎంకేఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిరి శ్రీకాంత్ మాట్లాడుతూ,గతంలో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు,రొయ్య పిల్లలు పంపిణీ చేసేదని,ఈ సంవత్సరం ఆ పథకాన్ని నిలిపివేయడం మత్స్యకారులకు తీవ్ర అన్యాయమని అన్నారు. ప్రతి మత్స్య సహకార సంఘానికి చేప పిల్లల కొనుగోలుకు నేరుగా నగదు బదిలీ చేయాలని, కేరళ రాష్ట్రంలో అమలులో ఉన్న విధంగా తెలంగాణలో కూడా మత్స్యకారులకు రూ. 20 లక్షల బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు 90 శాతం సబ్సిడీతో టూ వీలర్లు, ఫోర్ వీలర్లు అందించాలని,మహిళా మత్స్య సహకార సంఘాలకు ప్రస్తుతం ఉన్న రూ. 3 లక్షల రివాల్వింగ్ ఫండ్‌ను రూ. 10 లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. జూలై 20న జిల్లా కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాలో మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బోయిరి భాస్కర్, సేలూరి మదనయ్య,బోయిరి సారయ్య,కారి రాములు,బోయిరి రాజనర్సులు,బోయిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను 3 నుండి 5 రెట్లు పెరిగే ప్రమాదం

**'క్యూర్ బిల్లు 2026' పై కాలనీల ఫెడరేషన్ ఆందోళన**




**రాజేంద్రనగర్, (సింగిడి):** ప్రభుత్వం ప్రతిపాదించిన 'తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్) బిల్లు – 2026' పై బండ్లగూడ జాగీర్, కిస్మత్‌పూర్, హైదర్‌షాకోట్ వార్డుల (121, 122, 123) 'అల్ కాలనీస్ ఫెడరేషన్' ప్రతినిధులు పలు అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, విజయ్ పద్మనాభన్‌లు బుధవారం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్‌ను కలిసి ఈ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. పాత వార్షిక అద్దె విలువ విధానాన్ని రద్దు చేసి, కొత్తగా 'క్యాపిటల్ వేల్యూ సిస్టం' (భూమి రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువ ఆధారిత పన్ను విధానం) తీసుకురావడం వల్ల ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెట్ రేట్ల పెరుగుదల దృష్ట్యా ఆస్తి పన్ను ఏకంగా 3 నుండి 5 రెట్లు పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం రూ. 4,500 పన్ను చెల్లిస్తున్న 150 చదరపు గజాల సామాన్య ఇళ్లకు, ఈ కొత్త విధానం అమలులోకి వస్తే ఏకంగా రూ. 17,000 నుండి రూ. 22,000 వరకు పన్ను భారం పడే అవకాశం ఉందని వారు లెక్కలతో సహా వివరించారు. ఏటా ఆస్తి పన్ను పెంపును 20–30% మించకుండా గరిష్ట పరిమితి విధించాలి. సీనియర్ సిటిజన్లకు, తాము స్వయంగా నివసించే ఇళ్లకు , 100 చదరపు గజాల లోపు ఉన్న చిన్న ఇళ్లకు పన్ను మినహాయింపులు ఇవ్వాలి. వసూలైన అదనపు పన్ను ఆదాయంలో కొంత భాగాన్ని ఆయా కాలనీల అభివృద్ధికి కేటాయించాలి. నిధుల వినియోగంలో స్థానిక రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లను భాగస్వామ్యం చేయాలి. ఒకే విండో ద్వారా చెల్లింపులు జరిపేలా సింగిల్ బిల్లింగ్ పోర్టల్ తీసుకురావాలి. ఉచిత తాగునీటి పథకాలపై ఆడిట్ నిర్వహించాలి. పన్ను బకాయిలపై విధించే పెనాల్టీ వడ్డీని 12% కి పరిమితం చేయాలి. ప్రజా సూచనలు, సలహాలకు చివరి తేదీ అయిన జూలై 24, 2026 లోపు ఈ మార్పులను ముసాయిదా బిల్లులో చేర్చి, సవరించిన బిల్లును చట్టంగా తీసుకురావాలని ఫెడరేషన్ కోరింది. దీనిపై ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ సానుకూలంగా స్పందించారని, స్థానిక కాలనీల సమస్యలు, అభ్యంతరాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఫెడరేషన్ ప్రతినిధులు తెలిపారు.

# గుడిసెవాసుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

**కలెక్టర్ కోయ శ్రీహర్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయాలి**
**అర్హులైన ఒక్క లబ్ధిదారుడూ మిగలకుండా సర్వే నిర్వహించాలి**



**పెద్దపల్లి రూరల్, (సింగిడి):** జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాల సర్వేను వేగవంతంగా పూర్తి చేసి,అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి,గుడిసెవాసుల సర్వేపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు సంబంధించిన సర్వే ప్రక్రియను గెజిటెడ్ అధికారుల ద్వారా వేగవంతంగా పూర్తి చేయాలని, రేపటిలోపు గుడిసెవాసుల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా టార్పాలిన్ కవర్ల కింద నివసిస్తున్న అత్యంత నిరుపేద కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని,అర్హులైన ఒక్క కుటుంబం కూడా సర్వేలో మిగలకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షిస్తూ తొలి విడతలో బేస్‌మెంట్ దశలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గోడల నిర్మాణం పూర్తయిన ఇళ్లను ఆగస్టు 15వ తేదీలోగా, పైకప్పు,స్లాబ్ పూర్తయిన ఇళ్లను ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయిలో నిర్మించి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. ఎల్–1 జాబితాలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు వెంటనే పరిపాలన అనుమతి ఉత్తర్వులు జారీ చేయాలని సూచించారు. మిగిలిన జాబితాలకు సంబంధించిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు,ఎల్–3 జాబితాలోని ఆర్‌సీసీ డాబా గల ఇళ్ల వివరాలను సర్వే చేసి ఆన్‌లైన్ వ్యవస్థలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు సంచాలకులు రాజేశ్వర్,ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జననాయకుని జన్మదిన వేడుకలు..

**ఘనంగా గోపగాని సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలు..**
**పెద్దపల్లి జిల్లా వ్యాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ**



**పెద్దపల్లి రూరల్, (సింగిడి** కాల్వా శ్రీరాంపూర్ మండలంలో ప్రజా నాయకుడు ఎవరని అడుగుతే ఆ గ్రామంలో చంటి పిల్లాడి నుండి ముసలి వారికీ గుర్తుకు వచ్చేది గోపగోని సార య్య పేరు వినబడుతుంది. ప్రజల కష్టాల్లో పాలుపంచు కొని,కుల మత భేదం లేకుండా ప్రజలతో మమేకమై గ్రామ ప్రజల అవసరాలు తీర్చే ఆపద్బాం ధవుడుగా పేరుగాంచారు. ఇటీవలే మాజీ జడ్పీటీసీ,మాజీ ఎంపీపీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపగాని సారయ్య గౌడ్ జన్మదిన వేడుకలను పెద్దపల్లి జిల్లా వ్యాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలతో పట్టణంలోని పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వ్యాన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బూత్కూరి తిరుపతి,మాజీ కార్యదర్శి ఎండి జహీర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సారయ్య గౌడ్‌కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం సారయ్య గౌడ్ ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా గోపగాని సారయ్య గౌడ్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకుని వ్యాన్ అసోసియేషన్ సభ్యులు ప్రేమాభిమా నాలతో జన్మదిన వేడుకలు నిర్వహించ డం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణ రావు నాయక త్వంలో వ్యాన్ అసోసియేషన్‌కు ఎల్లప్పు డూ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. సంఘం సంక్షేమం,అభివృద్ధికి తనవం తు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ, సారయ్య గౌడ్ ప్రజాసేవకు ఎప్పుడూ కట్టుబడి ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటారని కొనియాడారు. ఆయన మరెన్నో సంవత్స రాలు ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యాన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సురేష్,లారీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పూదరి శ్రీనివాస్, రాజబాబు, స్వామి,రమేష్, ఇర్ఫాన్,బండి రఘు, సిరాజ్,అరుణ్, ప్రభాకర్, చందర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి పంచాయతీలే కీలకం : కలెక్టర్ హరిత





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి):** గ్రామాల సమగ్ర అభివృద్ధి గ్రామపంచాయతీల ద్వారానే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ కె. హరిత పేర్కొన్నారు. బుధవారం పెంచికలపేట మండలం చెడ్వాయి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆమె పంచాయతీ రికార్డులు, వివిధ ప్రభుత్వ పథకాల కింద వచ్చిన నిధుల వినియోగాన్ని పరిశీలించారు. గ్రామపంచాయతీలకు కేటాయించిన నిధులను పారదర్శకంగా వినియోగించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుధ్య పనులు నిర్వహిస్తూ ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, ఉపయోగకరమైన వ్యర్థాలను సెగ్రిగేషన్ షెడ్కు పంపించాలని ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, పగటిపూట వీధి దీపాలు వెలగకుండా నియంత్రించి విద్యుత్‌ను ఆదా చేయాలని సూచించారు. ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేసి గ్రామపంచాయతీ ఆదాయాన్ని పెంచుకోవాలని, అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రతి లావాదేవీని పారదర్శకంగా నమోదు చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన గృహాల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు పాలకవర్గం సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఓ రైతు విద్యుత్ సరఫరా సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించా లని ఆదేశించారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో గ్రామ భద్రతకు బలోపేతం

**బూరుగుపల్లిలో 6 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన పెద్దకొడంగల్ ఎస్సై జి.అరుణ్ కుమార్**



**కామారెడ్డి రూరల్, (సింగిడి) :** కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా నేరాల నివారణ, గ్రామ భద్రతను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో బూరుగుపల్లి గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామంలో 6 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీటీవీ కెమెరాలను పెద్దకొడంగల్ ఎస్సై జి. అరుణ్ కుమార్, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎస్సై జి. అరుణ్ కుమార్ గారు మాట్లాడుతూ సీసీటీవీ కెమెరాలు గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు నేరాల నియంత్రణలో అత్యంత సమర్థవంతమైన సాంకేతిక సాధనంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. సీసీటీవీ కెమెరాలు గ్రామ భద్రతకు నిరంతరం నిఘా ఉంచే "మూడో కన్ను" వంటివని, గ్రామంలోకి వచ్చే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించ డంలో, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో, అలాగే ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను త్వరితగతిన గుర్తించి పట్టుకోవడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నేరాల దర్యాప్తులో సీసీటీవీ దృశ్యాలు పోలీసులకు బలమైన సాక్ష్యాలుగా ఉపయోగపడతాయని, తద్వారా నేరస్థుల్లో భయం పెరిగి నేరాల నియంత్రణకు దోహదపడుతుందని వివరించారు. అలాగే గ్రామ భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు కూడా పోలీసులకు భాగస్వాములై సహకరించినప్పుడే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎస్సై పేర్కొన్నారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా నిధులు సమకూర్చి సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రతి గ్రామం కూడా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గ్రామ సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. చివరగా, బూరుగుపల్లి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేసిన గ్రామ సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ భద్రత కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావడం ఆదర్శప్రాయమని కొనియాడారు. బూరుగుపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని ఇతర గ్రామాలు కూడా ప్రజల భాగస్వామ్యంతో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేపట్టి భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు-పోలీసుల సమిష్టి సహకారంతోనే నేరరహిత, సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎస్పీ పేర్కొన్నారు.

# హిందుత్వ నినాదాల వివాదం ఆటో డ్రైవర్‌పై దాడి

**హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్‌పై దాడి ఆరోపణలు**
**హిందుత్వ నినాదాల వివాదం నేపథ్యంలో**
**కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన బాధితుడు..**
**అండగా ఉంటామని హామీ**



**కరీంనగర్, (సింగిడి)::** ఆటోపై హిందుత్వ నినాదాలు రాసుకున్నందుకు తనపై దాడి చేసి, ఆటోను ధ్వంసం చేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డారని వనపర్తి జిల్లాకు చెందిన ఆటో డ్రైవర్ చంచరి భరత్ కుమార్ ఆరోపించాడు. ఈ ఘటన హైదరాబాద్‌లోని మెహిదీపట్నం పరిధిలో ఈ నెల 13న జరిగినట్లు తెలిపాడు. భరత్ కథనం ప్రకారం, ప్రయాణికుడిని తీసుకెళ్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ఆటోను అడ్డగట్టి, వెనుక భాగంలో ఉన్న హిందుత్వ నినాదాలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ దుర్భాషలాడారని, ఆటో వెనుక కవర్‌ను చించివేసి, ఇకపై అలాంటి నినాదాలు రాస్తే హైదరాబాద్‌లో ఆటో నడపనివ్వబోమని బెదిరించారని పేర్కొన్నాడు. అనంతరం అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఓ ఎస్ఐ ఫోన్ చేసి, ఫిర్యాదు వచ్చిందని, వెంటనే స్టేషన్‌కు రావాలని, లేకపోతే ఆటోను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారని భరత్ ఆరోపించాడు. ఈ ఘటన అనంతరం హిందుత్వవాదుల సహకారంతో భరత్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తనను బెదిరించి ఆటోను ధ్వంసం చేసిన వారిపై, అలాగే తనతో అనుచితంగా వ్యవహరించిన పోలీసు అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. తదుపరి భరత్‌ను వెంట తీసుకుని హిందుత్వవాదులు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసి ఘటన వివరాలను తెలియజేశారు. బాధితుడి వాదనను విన్న మంత్రి భరత్‌కు పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దెబ్బతిన్న ఆటో స్థానంలో కొత్త ఆటో కొనుగోలు చేసేందుకు అవసరమైన సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే ఘటనపై హైదరాబాద్ పోలీసు కమిషనర్‌తో మాట్లాడి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకునేలా చూస్తానని తెలిపారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**తిమ్మాపూర్ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో పాటు రాజకీయ తీర్మానాలను ఆమోదించిన మండల కార్యవర్గ సమావేశం**



**కరీంనగర్, (సింగిడి):** ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లు గడిచినా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ కూడా ప్రజలను నిరాశపరిచిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి విమర్శించారు. తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని సాయిరాం గార్డెన్‌లో బుధవారం నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో తిమ్మాపూర్ మండల అభివృద్ధిపై రాజకీయ తీర్మానం ఆమోదించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా మండల అభివృద్ధిపై తగిన దృష్టి సారించలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

**తీర్మానంలోని ప్రధాన డిమాండ్లు:**
అన్ని గ్రామాల్లో శాశ్వత పంట కొనుగోలు కేంద్రాలు, మండల కేంద్రంలో అత్యాధునిక మార్కెట్ యార్డు ఏర్పాటు.,
కోతుల బెడద నివారణకు చర్యలు, రైతులకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు. ఎల్ఎండీ పరిధిలోని ఫిలిగ్రీ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి కళాకారులకు ఉపాధి కల్పించడం. సామాన్యులకు అందుబాటులో ఇసుక లభించేలా పారదర్శక విధానం అమలు చేసి మండల అవసరాలకు రూ. 1,000కే ఇసుక అందించడం.
**ఎల్ఎండీ కాలనీ వద్ద చేపల మార్కెట్, శీతల గిడ్డంగి ఏర్పాటు.**
ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం.
నిలిచిపోయిన విద్యుత్ ప్రాజెక్టుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదా రైతులకు భూములు తిరిగి అప్పగించడం.
**సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం.**
కరీంనగర్--హైదరాబాద్ రాజీవ్ రహదారిలో అలుగునూర్ నుంచి గుండ్లపల్లి వరకు వేగ నియంత్రణ చర్యలు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు.
వర్షాభావ పరిస్థితుల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించడం. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తోందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేర్చడమే తిమ్మాపూర్ మండల బీజేపీ లక్ష్యమని మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర్ చారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి జి. తిరుపతి రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ సౌజన్య కిషోర్‌తో పాటు పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు పాల్గొన్నారు.
**బీజేపీ నాయకుడు దరిపెల్లి సతీష్ కుటుంబానికి పరామర్శ..**
ఇటీవల దరిపెల్లి సతీష్ కుమారుడు అజయ్ మృతిచెందిన నేపథ్యంలో బీజేపీ తిమ్మాపూర్ మండల నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా నాయకులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, రావుల శంకర్ గౌడ్ తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు.

# సింగరేణిని కాపాడింది బీజేపీయే : చందుపట్ల సునీల్‌రెడ్డి



**మంథని, (సింగిడి)::** సింగరేణి భవిష్యత్తు, కార్మికుల సంక్షేమం, మంథని అభివృద్ధే లక్ష్యంగా బీజేపీ చేపట్టిన సింగరేణి భరోసా యాత్ర ప్రజల్లో కొత్త ఆశలు నింపిందని మంథని బీజేపీ రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. మంగళవా రం రామ్‌రెడ్డి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ సహా పలువురు నేతలు ఈ యాత్రలో పాల్గొని కార్మికులు, ప్రజలకు భరోసా ఇచ్చారని తెలిపారు. మంథనికి బొగ్గు, గోదావరి జలాలు, ఇసుక వంటి వనరులు ఉన్నా పరిశ్రమలు, ఉపాధి లేక వెనుకబడిందన్నారు. కాళేశ్వరం, సింగరేణి వంటి కీలక ప్రాజెక్టులు ఇక్కడే ఉన్నా స్థానిక యువతకు ఉద్యోగాలు దక్కలేదని విమర్శించారు. మంథని నుంచి మంత్రులు, స్పీకర్లు, ప్రధాని స్థాయికి ఎదిగిన నేతలు ఉన్నా అభివృద్ధి జరగకపోవడం దురదృష్టకరమన్నారు. ఒకప్పుడు 1.40 లక్షల మంది పనిచేసిన సింగరేణిలో ఇప్పుడు 35 వేల మంది మాత్రమే ఉన్నారని చెప్పారు. దీనికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలే కారణమన్నారు. 51 శాతం వాటా ఉన్న రాష్ట్రప్రభుత్వం సింగరేణిని బలోపేతం చేయకుండా ఆదాయ వనరుగా మాత్రమే చూసిం దని, జెన్‌కో బకాయిలు చెల్లించకపోవడంతో కార్మికుల జీతాలు, బోనస్‌లపై ప్రభావం పడిందని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2013 తర్వాత జరిగిన పరిణామాలు గుర్తు చేసుకో వాలన్నారు. బొగ్గు కుంభకోణం తర్వాత సుప్రీంకోర్టు వేలం తప్పనిసరి చేసినా, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రం తాడిచెర్ల బ్లాక్-2ను ప్రైవేట్ టెండర్లు లేకుండా నేరుగా సింగరేణికి కేటా యించిందని తెలిపారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కేటాయింపుతో మంథనిలో మైనింగ్, అనుబంధ పరిశ్రమలు, స్కిల్ సెంటర్లు వచ్చి రామగుండం, మంచిర్యాల తరహా అభివృద్ధి సాధ్యమవుతుందన్నా రు. ఏఎమ్మార్ సంస్థ స్థానికుల భూములు తీసుకుని ఉద్యోగాలు ఇవ్వడం లేదని, వెంటనే స్పందించక పోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. సింగరేణిని కా పాడటం, కార్మికుల ప్రయోజనాలు, యువతకు ఉద్యోగాలు కల్పించడం బీజేపీ లక్ష్యమని స్పష్టం చేశారు. బీజేపీ నాయకులు కొండపాక సత్యప్రకాష్, బోగోజు శ్రీనివాస్, సిలివేరి సతీష్ పాల్గొన్నారు.

## చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడిగా బండారి సదానందం

**నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్**



**జమ్మికుంట, (సింగిడి):** హుజరాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బండారి సదానం దం ను కరీంనగర్ జిల్లా చేనేత సెల్ జిల్లా అధ్యక్షునిగా నియమించారు. రాష్ట్ర చేనేత సెల్ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ బుధవారం సిద్దిపేట పట్టణంలో నియామ క పత్రం అందించారు. ఈ సందర్భంగా బండారి సదానందం మాట్లాడు తూ తన నియమకానికి సహకరించిన రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి కరీంన గర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్ దుద్దిల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం తోపాటు నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నియామకానికి సహకరించిన చేనేత సెల్ రాష్ట్రకార్యదర్శి కూరపాటి రామచంద్రం కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, బీసీ నాయకులు కన్నబోయిన మహేందర్, హుజురాబాద్ మెడికల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సంగం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ 23 మంది ఇన్చార్జిల నియామకం

**పేట నియోజకవర్గ ఇన్చార్జిగా గవినోళ్ల శ్రీనివాస్ నియామకం**




**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):** తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్రవ్యాప్తంగా సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసే క్రమంలో నియోజ కవర్గ ఇంచార్జిల నియామకాలను చేపట్టింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత రాష్ట్రంలోని 23 మంది నియోజకవర్గ ఇంచార్జ్ లను నియమించారు. ఈ నియామకాలలో భాగంగా నారాయణపేట నియోజక వర్గ ఇంచార్జిగా గవినోళ్ల శ్రీనివాస్‌ను నియమించారు. ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడు తూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, తెలంగాణ ఆత్మగౌరవం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నారాయణపేట నియోజక వర్గంలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు, అభిమాను లందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గవినోళ్ల శ్రీనివాస్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## కాంగ్రెస్ గూటికి చేరిన మలపాటి సర్పంచ్



**కామారెడ్డి ప్రతినిధి, (సింగిడి)::** ఎల్లారెడ్డి సెగ్మెంట్లోని లింగంపేట్ మండలం మలపాటి గ్రామ సర్పంచ్ అశ్విని రాజు, ఉపస ర్పంచ్ కొమ్ముల సాయిలుతో పాటు వార్డు సభ్యుడు కంపె శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ కంపె రాజయ్య, కామ గోపాల్, కంపె సాయిరాంలు బుధవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ సమక్షంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు.


## ర్యాగట్లపల్లిలో ఓటరు సమగ్రసవరణ విజయవంతంగా పూర్తి



**బిక్కనూరు, (సింగిడి):**
బిక్కనూరు మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామంలో చేపట్టిన ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం బుధవారం విజయవంతంగా పూర్తయింది. గ్రామంలోని మొత్తం 642 మంది ఓటర్ల వివరాల సవరణ ప్రక్రియను బీఎల్ఓ నాగి రాణి రమేష్ కృషితో పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతానికి సహకరించిన సూపర్వైజర్ పరమాత్మ గౌడ్, జీపీఓ రాజుకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగన్నగారి నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విధులను సమర్థవంతంగా నిర్వహించిన బీఎల్ఓ నాగి రాణి రమేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా నాగన్నగారి నరేందర్ రెడ్డి, నడిపి మల్లారెడ్డి, మంగళరాజు, లింగాపురం పోచయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు గుడిసె శ్యామల, సంజీవులు తదితరులు బీఎల్ఓ నాగి రాణి రమేష్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

## అనంతగిరి ముత్యాల పోచమ్మను దర్శించుకున్న వెలిచాల

**ప్రజల సుఖశాంతి, రైతులకు సమృద్ధి పంటల కోసం ప్రత్యేక పూజలు**



**కరీంనగర్, (సింగిడి)::** ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలోని ప్రసిద్ధ ముత్యాల పోచమ్మ తల్లి దేవాలయంలో కరీంన గర్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యులు వెలిచాల రాజేందర్ రావు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అమ్మవారిని దర్శించు కున్న ఆయన కరీంనగర్ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని ప్రార్థించారు. ఆలయ పూజారులు వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయగా, అనంతరం శాలువాతో సత్కరించి అమ్మవారి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పంజాల శ్రీనివాస్, సంపత్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొని రాష్ట్ర ప్రజల సంక్షేమం, సుభిక్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ఎఐటియుసి జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి

**అధ్యక్ష కార్యదర్శులు దేశం సైదులు, అమీర్ పిలుపు**



**కల్వకుర్తి (సింగిడి): :** కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో ప్రతి ఆటో డ్రైవర్ కు 12 వేల రూపాయలు ఇవ్వాలని ఏఐటియూసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ (ఎఐటియుసి) కల్వకుర్తి మండల అధ్యక్ష కార్యదర్శులు దేశం సైదులు, అమీర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో కార్మికులకు ప్రతి సంవత్సరానికి 12 వేల రూపాయలు చెల్లిస్తానని నేటికీ కూడా ఆ హామీని నెరవేర్చడం లేదని అన్నారు. ఆటో డ్రైవర్ల పై ఆర్టీవో పోలీసుల వేధింపులు కూడా ఆపాలని అన్నారు. జూలై 26వ తేదీన తాడూరు మండల కేంద్రంలో ఎఐటియుసి జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు పెద్ద ఎత్తున కార్మికులు హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు పులిజాల పరశురాం, నాయకులు రాజేష్, మహేష్, యాదగిరి, అక్బర్, మజీద్, శేఖర్, జనార్దన్, బాలస్వామి, రవీందర్, బాబా తదితరులు పాల్గొన్నారు.

ప్రభాతనవ
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం
16-7-2026

# డంపింగ్ యార్డ్‌ను శాశ్వతంగా ఎత్తివేయండి

**26న జరిగే మేధావుల సదస్సును విజయవంతం చేయండి**

**డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి**





**జవహర్ నగర్, (సింగిడి):** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డంపింగ్ యార్డ్ ను జవహర్ నగర్ నుండి శాశ్వతంగా ఎత్తివేయాలని ఈనెల 26న జరిగే మేధావుల సదస్సును విజయవంతం చేయండని డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్షావలి పిలుపునిచ్చారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో ఈనెల 26వ తేదీన డంపింగ్ యార్డ్ పై జరిగే మేధావుల సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ సన్నాహ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ షేక్షావలి, కోశాధికారి శివ బాబు కో కన్వీనర్ ప్రవీణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ను ఆనుకొని ఉన్న కార్మిక నగర్లో సామాన్య పేద ప్రజలు నివాసమంటున్నారని పేద ప్రజల నివాసాల నుండి బలవంతంగా వెళ్లగొట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ క్రమంలో భాగంగా దౌర్జన్యాలకు బెదిరింపులకు పాల్పడడమే కాకుండా అర్ధరాత్రి దుర్గంధం వెదజల్లే చెత్త మురుగు నీరు తొలగించే పైపును పగలగొట్టి కక్షపూరితంగా కార్మిక నగర్ వాసుల ఇళ్లల్లోకి ప్రధాన రహదారిపై మురికి నీళ్లు పారేటట్లు చేస్తున్నారని, ఈ చర్య మానవత్వానికే మాయని మచ్చ అన్నారు. గాఢ నిద్రలో ఉన్న చిన్న పిల్లలు వృద్ధులు మహిళలను భయపెట్టడాన్ని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డంపింగ్ యార్డ్ ను శాశ్వతంగా ఎత్తివేయాలని ప్రజా ఆందోళనలు ఉద్యమాలు చేస్తున్న క్రమంలో ప్రజలపై ఎలాంటి అనైతిక చర్యలకు పాల్పడినా సహించేది లేదని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య భద్రత, మనిషి జీవించే హక్కులో భాగంగా జరుగుతున్న నష్టాన్ని పూడ్చాలని ఈ మేరకు డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఉద్యమిస్తున్న మాకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, ఉపసర్పంచ్ రావాల్కోల్ నరసింహ గౌడ్, అనంతలక్ష్మి, టిఆర్ఎస్ మేక లలితా యాదవ్, టీజేఎస్ భద్రకాళి, ఆంజనేయులు, సిపిఐ తోటపల్లి శంకర్, సిపిఐ ఎంఎల్ గద్దం సదానందం, చంద్రన్న, ప్రసాద్, జయ, పెరక సునీత, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మహమ్మద్ పాషా మియా, మోహిన్, డి. స్వరూప, లక్ష్మీబాయి, జయసుధ, జావేద్, టి. కలేశా, విజయ్, అల్లూరి సావిత్రి, కే. వేణు కార్మిక నగర్ కు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకుల పాలక మండళ్ల నియామకాలపై కాంగ్రెస్ నాయకులతో సమావేశం



**కీసర, (సింగిడి):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలోని కిష్టాపూర్ డివిజన్, అత్వెల్లిలోని జీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సహకార బ్యాంకుల పాలక మండళ్ల ఏర్పాటుకు సంబంధించి ముఖ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార బ్యాంకులకు చైర్మన్‌లు, డైరెక్టర్లను నామినేటెడ్ విధానంలో నియమిస్తూ పాలక మండళ్లను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సహకార బ్యాంకులకు పాలక మండళ్ల ఏర్పాటు ప్రక్రియపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పాలక మండళ్లలో చైర్మన్, డైరెక్టర్ పదవులను ఆశిస్తున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు, పేర్లను స్వీకరించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సమావేశానికి పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చింతకుంట్ల విజయరమణరావు, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మెన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, జిల్లా ఓబీసీ ఛైర్మెన్ రవి ముదిరాజ్, ఆర్టిఏ మెంబెర్ జైపాల్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యాక్షులు వేముల మహేష్ గౌడ్, అలియా బాద్ మున్సిపల్ చైర్మన్ శిరీష రెడ్డి, బాలు రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి సత్యనారా యణ, డిసిసి ప్రధాన కార్యదర్శి బీపీటీ రాజు, నాగారం మాజీ చైర్మన్ మల్లేష్ యాదవ్, కిష్టాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాపరాజు, గుండ్ల పోచంపల్లి డివిజన్ అధ్యక్షుడు సురేం దర్ ముదిరాజ్, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడు విగ్నేశ్వర రెడ్డి, మేడ్చల్ నియోజ కవర్గం డివిజన్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయ కులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ నాయకులు, సహకార సంఘాల ప్రతిని ధులు, పదవులు ఆశిస్తున్న అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు పగలగొట్టకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో యూజీడీ పనులు చేపట్టాలి

**కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి**



**మిర్యాలగూడ (సింగిడి):** మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డ్ సబ్ జైల్ రోడ్లో సమస్య తీవ్రతను గుర్తించి కౌన్సిలర్ శ్రీమతి నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి బుధవారంఅండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఫ్యూ-2 ప్లాంటును త్వరగా అందుబాటులోకి తెస్తామని వెల్లడి చేశారు. ఈ విషయంపై కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్ రెడ్డి తక్షణమే స్పందించారు. ఈ డ్రైనేజీ పనులను అత్యంత త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ ఈ పనులలో ఏవైనా సాంకేతిక లేదా జటిలమైన సమస్యలు ఎదురైతే, వాటిని స్థానిక శాసనసభ్యులు దృష్టికి తీసుకెళ్లి, తగిన నిధులు మరియు అనుమతులతో సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వారి వెంట 17వ వార్డు కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, రఫీ, పండు, రంగయ్య మరియు యూజీడీ విభాగపు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్గీకరణ నిర్ణయాన్ని తీసుకోవాలి




**నల్లగొండ ప్రతినిధి, (సింగిడి)::** ఎస్సీ వర్గీకరణ అమలుతో మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని మాల సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. వర్గీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, పార్లమెంట్‌లో తగిన చట్టపరమైన మార్పులు చేసే వరకు తమ శాంతియుత ఉద్యమాన్ని కొనసాగిస్తా మని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ వల్ల దళితుల ఐక్యత దెబ్బతింటోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎస్సీ జాబితాలో ఉన్న 1,108 కులాలకు, తెలుగు రాష్ట్రాల్లోని 59 ఎస్సీ కులాలకు సమాన అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రిజర్వేషన్ల ఫలితాలు కొద్దిమందికే పరిమితమవు తున్నాయని పేర్కొన్నారు. సామాజిక న్యాయం అనేది కేవలం రిజర్వేషన్లకే పరిమితం కాకుండా, దేశ సంపద పంపిణీ, పాలనలో భాగస్వామ్యం, మంత్రి పదవుల కేటాయింపు వంటి అన్ని రంగాల్లోనూ ప్రతిబింబించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదే స్ఫూర్తితో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీరం సతీష్ కుమార్, ఈద అంజయ్య, మానే కాశయ్య, బోగరి విజయ్ కుమార్, అనిమల్ల నరహరి, నానీ, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వ్యసనం... యువత భవిష్యత్‌ను నాశనం చేస్తుంది

- డ్రగ్స్ నివారించడానికి అధికారులు కృషి చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచన




**మేడ్చల్ కలెక్టరేట్, (సింగిడి):** మాదక ద్రవ్యాల వ్యసనం సమాజానికి, ముఖ్యంగా యువత భవిష్యత్తుకు తీరని నష్టాన్ని కలిగిస్తుందని శారీరక, మానసిక సమస్యలకు గురిచేస్తుందని డ్రగ్స్ నివారించడానికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్య నిర్మూలన సమావేశానికి అదనపు కలెక్టర్ హాజరైనారు. ఈసందర్భంగా జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని అందులో భాగంగా సంక్షేమ శాఖల అధికారులు ప్రతి నెల బాలుర హాస్టల్స్ లో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై వైద్య శాఖ వారు తగినవిధంగా అవగాహన కల్పించాలని అవసరమైన మేరకు వైద్య సదుపాయం కల్పించాలన్నారు. డ్రగ్స్ వాడకం తో కలిగే మానసిక, శారీరక సమస్యల పై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. పోలీసు శాఖ వారు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, సున్నితమైన ప్రదేశాలలో సమర్థవంతమైన నిఘాతో డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో, కాలేజీల పై ప్రత్యేక నిఘాతో పర్యవేక్షించాలన్నారు. సంబంధిత శాఖల వారు ప్రణాళిక కార్యాచరణ ఏర్పాటు చేసుకో వాలని తద్వారా నిర్వహించిన కార్యక్రమాల వివరాలను తమకు తెలియజేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లాను ముందుంచాల న్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి పద్మజా, డ్రగ్ ఇన్స్పెక్టర్ మౌనిక, అడిషనల్ డిసిపిలు కుత్బుల్లాపూర్ పురుషోత్తం, కూకట్ పల్లి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్



**దుబ్బాక (సింగిడి):** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను 100 శాతం పూర్తి చేసేలా బీఎల్ఓలు కృషి చేయాలని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ ఎ. మహేష్ కుమార్ సూచించారు. బుధవారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లి 4, 5 వార్డులు, చెల్లాపూర్ 2, 3 వార్డులు, మల్లయ్యపల్లి 1వ వార్డులో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలను నింపిన తర్వాత వాటిని తమ వద్ద ఉంచు కోకుండా తప్పనిసరిగా సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. ఫారాలను పూరించడంలో అధికారులు, మెప్మా సిబ్బంది పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహిస్తు న్నామని చెప్పారు. ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశం ఓటరు జాబితాను ప్రక్షాళన చేయడమే తప్ప అర్హులైన ఓటర్లను తొలగించడం కాదని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్కరూ తమ ఓటు హక్కును కోల్పోరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, బీఎల్ఓలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

**సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు**



**ఎల్బీనగర్, (సింగిడి):** యువతకు, రైతులకు, మహిళలకు, తెలంగాణ రాష్ట్రానికైనా ఎవరికైనా కూడా కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరగడంతో కేటీఆర్ పాత్ర కీలకమని మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం బడంగ్పేట్ సర్కిల్ మీర్పేట్ సంబంధించిన యువకులు, నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్కల కామేష్ రెడ్డి, అవినాష్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో కేటీఆర్ వెనకాల నడవలనే ఉద్దేశంతో అక్షయ్ గౌడ్, రాజు, కార్తీక్, మధు, ప్రణీత్, పల్లె కార్తిక్ గౌడ్, సూర్య చరణ్, వెంకీ, రోహిత్, ఎం ఆనంద్, గని, సాత్విక్, కార్తీక్, చరణ్, అఖిలేష్, విజయ్, శివ, రసూల్, చోటా, శివ, జగదీష్, ఆదిత్య, అన్వేష్, మందీప్, శ్రావణ్, దావీద్, శివ అందరు కూడా వారి వెనకాల ఉన్న టీంతో సహా బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. యువతకైనా, రైతులకైనా, మహిళలకైనా, తెలంగాణ రాష్ట్రానికైనా ఎవరికైనా కూడా కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరగడంతో కేటీఆర్ పాత్ర కీలకమని అన్నారు.
ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగులను ఊడగొట్టి సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని మాటిచ్చి, అధికారంలోకి రాగానే కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లతోనే ఉద్యోగాలు నింపి వాటినే డబ్బా కొట్టుకుంటున్నా డని, నిజానికి వాళ్ళు ఇచ్చింది 10వేలా ఉద్యోగాలే అన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ ఫండ్ రిలీస్ చేయకుండా కాలయాపన చేస్తూ ఈ పతకాన్ని తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దీప్ లాల్ చవాన్, బిరప్ప, సిద్దాల అంజయ్య, సునీతా బాల్రాజ్, మాధవి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాల్రాజ్, లక్ష్మణ్, లతా శేఖర్, చరణ్, సాయి, బిఆర్ఎస్వి స్టేట్ సెక్రటరీ షేర్ రామన్ పాల్గొన్నారు..

## మిథిలా నగర్‌లో రూ.40 లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మిథిలా నగర్‌లో ఎంతోకాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న రోడ్ల అభివృద్ధి పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బుధవారం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని పనులను ప్రారంభించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం (సీఎంసీ) నిధుల నుంచి రూ. 40 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ పనుల్లో రోడ్ నెం. 8 (వాటర్ ట్యాంక్ ఎదురుగా) రోడ్ నెం. 14 (నారాయణ స్కూల్ ఎదురుగా) రోడ్ల అభివృద్ధి చేపట్టనున్నారు. ఈ నిధులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక కృషి ఫలితంగా మంజూరైనట్లు స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా హన్మంతరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం అధ్యక్షులు సిద్ధనొల్ల సంజీవ్ రెడ్డి, బహదురుపల్లి అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, మిథిలా నగర్ కల్చరల్ అసోసియేషన్ (ఎంసీఏ ) సభ్యులు కృష్ణా రెడ్డి, ప్రవీణ్ జడ్డూ, జనార్ధన్ రెడ్డి, శివాజీ, భీమేష్, ధనుంజయ్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్, అలాగే విజయ్ రెడ్డి, బజ్జీ, నాగరాజు, సురేష్, సాత్విక్, విజయ్, వాలి, దిలీప్, తిరుమల, రాజశేఖర్, వెంకటేశ్వర్లు రెడ్డి, సందీప్, సతీష్, గోనా రెడ్డి, సంతోష్, సుబ్బు, సురేంద్ర, వెంకట్ రావు తదితరులు, ఆర్.కె. టౌన్‌షిప్, మిథిలా నగర్ మరియు శిల్పా లేఅవుట్ నివాసితులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జోనల్ కమిషనర్



**అల్వాల్, (సింగిడి):** ఎస్ఐఆర్ పారదర్శకంగా. ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జోనల్ కమిషనర్ సంచిత్ అగర్వాల్ కోరారు. ఓల్డ్ అల్వాల్ లోనిబూత్ నంబర్ 327 328 329 బూతులను మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ సంచిత్ అగర్వాల్ సర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వో ల సూపర్వైజర్ గణేష్ అల్వాల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి నాగేశ్వరరావు, రాజసింహారెడ్డి, నల్ల బలవంత రెడ్డి, జోనల్ కమిషనర్ మాట్లాడుతూ గడువులోగా పూర్తి చేయాలని కోరారు. షిఫ్టింగ్ ఓటర్ల గురించి డెత్ ఓటర్ల గురించి తగిన సలహాలను సూచనలను బిఎల్ఓ లకు తెలియజేశారు.

**నూతన కమిటీ సమాజాభివృద్ధికి**

## మరిన్ని సేవలు అందించాలి

**ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుక ఉపేందర్ రెడ్డి**



**ఎల్బీనగర్, (సింగిడి):** నూతన కమిటీ సభ్యులు సమాజాభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆర్కే పురం డివిజన్ పరిధిలోని శ్రీ రామకృష్ణాపురంలో ఉన్న కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, ఇన్‌కమ్ ట్యాక్స్ కాలనీలో జరిగిన ఎన్నికల్లో రాజే శ్రీ రామారావు ప్యానల్ చారిత్రాత్మక ఘన విజయం సాధించింది. సభ్యులు చూపిన విశ్వాసం, మద్దతుతో ప్యానల్‌లోని అభ్యర్థులందరూ అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. నూతన పాలకవర్గంలో అధ్యక్షుడిగా బి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా శ్రీ రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా రాజేశ్రీ రామారావు, కోశాధికారిగా ఎం. నరహరిరావు, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా గంధం వెంకట రమణ, ఎ. ఆంజనేయ ప్రసాద్, కోడాటి సీతారామారావు, అన్నపూర్ణ, కాదంబి కళ్యాణి నారాయణ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు కాలనీ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రతి సభ్యునికి సమాన సేవలు అందిస్తూ మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విజేతలను ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుక ఉపేందర్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అధికార పార్టీ అండదండలతో భూ ఆక్రమణలు



**నల్లగొండ ప్రతినిధి, (సింగిడి):** నల్లగొండ మండలంలోని చెన్నుగూడెం గ్రామంలో భూ వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. బాధితులు బుధవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుమారు 70 ఏళ్లుగా తమ ఆధీనంలో ఉన్న భూమిలోకి సర్పంచ్ మర్రి సతీష్, ఆయన వర్గీయులు అక్రమంగా చొరబడి జేసీబీల సహాయంతో భూమిలో ఉన్న బండరాలను తొలగించడంతోపాటు భూమిని చదును చేశారు. అక్కడ ఉన్న నిర్మాణాలను సైతం ధ్వంసం చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. ఈ ఘటనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన తమపై దాడులకు యత్నించారని, నిర్మాణాలు కూల్చివేస్తున్న సమయంలో 100 నంబర్‌కు ఫోన్ చేసినప్పటికీ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చిఎలాంటి చర్యలు తీసుకో కుండా వెనుదిరిగారని వారు వాపోయారు. అధికార పార్టీ అండదండలతోనే ఈ చర్యలు కొనసాగుతున్నాయని వారు ఆరోపించారు రూరల్ ఎస్ఐఅధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికా రులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బాధితులు మర్రి లింగయ్య, చంద్రయ్య, రాములు, యాదయ్య, ఐలయ్య, సైదులు, నరసింహ, శేఖర్, నరేష్ లు పాల్గొన్నారు.

singidinews@gmail.com

సిన్మా సింగిడి
Cinma Singidi

గురువారం
16-7-2026



మధ్య తరగతి జీవితాల కష్టాలు..

# మిస్టర్ మిడిల్ క్లాస్



ఎంత ధనవంతులైనా ఏదో ఒక సందర్భంలో మధ్య తరగతి జీవితాన్ని అనుభవించినవారే. ఆ జీవితాల వెనకుండే కష్టాల్ని వినోదాత్మకంగా తెరపైకి తీసుకు రావడం ఓ గొప్ప కళ అన్నారు నటుడు శ్రీకాంత్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'మిస్టర్ మిడిల్‌క్లాస్'. లయ కథానాయిక. జి. నాగేశ్వర్ రెడ్డి దర్శకుడు. జీకే, సీఎన్ నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుక జరిగింది. సినీ ప్రముఖులు వి. వి. వినాయక్, దశరథ్, కోన వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేడుకని ఉద్దేశించి శ్రీకాంత్ మాట్లాడుతూ 'వేంకటేశ్వర స్వామి పాత్ర లేకపోతే ఈ సినిమానే లేదు. అలాంటి గొప్ప పాత్రని రాజేంద్రప్రసాద్ చేశారు. ఈ సినిమా ప్రయాణం నా పాత రోజుల్ని గుర్తు చేసింది' అన్నారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 'ఇలాంటి గొప్ప పాత్ర చేసే అవకాశం రావడం నా అదృష్టం. శ్రీకాంత్‌తో 'క్షేమంగా వెళ్లి లాభంగా రండి' మొదలుకొని పలు విజయవంతమైన సినిమాలు చేశా' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 'శ్రీకాంత్‌తో సినిమా చేయడం నాకు ఎప్పుడూ హాయిగా ఉంటుంది. రాజేంద్రప్రసాద్ ఈ సినిమాకి వెన్నెముకలా నిలిచారు' అన్నారు. ఈ కార్యక్రమంలో నటులు అలీ, ధనరాజ్, పృథ్వీరాజ్, ఛాయాగ్రాహకుడు అంజి, సంగీత దర్శకుడు సాయికార్తీక్‌తో పాటు ఇతర చిత్రబృందం పాల్గొంది.

## వారణాసి కోసం నెలలుగా 14 పనిచేస్తున్నా...

రాజమౌళి టేకింగ్ డిఫరెంట్ అంటూ ప్రియాంక కామెంట్ రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ హీరోగా భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'వారణాసి'. మహేశ్‌కు జోడీగా ప్రియాంక చోప్రా మందాకిని పాత్రలో సందడి చేయనున్నారు. తాజాగా ఓ పాడ్ కాస్ట్‌లో ఆమె ఈ సినిమా గురించి మాట్లాడారు. నేను 14 నెలలుగా ఈ సినిమా కోసం పనిచేస్తున్నాను. సినిమాను తెరకెక్కించడానికి రాజమౌళి చాలా సమయం తీసుకుంటారనే సంగతి మనందరికీ తెలిసిందే. ప్రతి సన్నివేశాన్ని క్షుణంగా పరిశీలిస్తారు. ఈ సినిమాలో నేను అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ చాలా చేశాను. ప్రస్తుతానికి నేనింతకంటే ఎక్కువ చెప్పలేనని తెలిపారు. ఇటీవల కూడా వారణాసి గురించి ప్రియాంక మాట్లాడారు. తాను ఇప్పటివరకు చేసిన సినిమాలకు ఇది పూర్తి భిన్నమైనదని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ సినిమాలోని కీలక సన్నివేశాల షూటింగ్ పూర్తి చేసినట్లు రాజమౌళి తెలిపారు. అక్టోబరు నాటికి మొత్తం షూటింగ్ పూర్తవుతుందని వెల్లడించారు. ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలు పెట్టి, వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరి నుంచి ప్రమోషన్స్ ప్రారంభించే అవకాశం ఉంది. ఏప్రిల్ 7న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది



Priyanka Chopra

ప్రభాస్ అంటే..

## మాంచి భోజనం గుర్తుకొస్తుంది

### పూజా హెగ్డే ఆసక్తికర వ్యాఖ్య

స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే తాజాగా ప్రభాస్ గురించి చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్‌తో కలిసి రాధేశ్యామ్ సినిమాలో నటించిన రోజులను గుర్తు చేసుకుంటూ ప్రభాస్ వ్యక్తిత్వం, ఆయన ఆతిథ్యం గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.
ఇటీవల పూజా ఓ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పూజా హెగ్డే మాట్లాడుతూ.. 'ప్రభాస్ పేరు చెప్పగానే నాకు ముందుగా గుర్తొచ్చేది భోజనమే అని ఆయన భోజనాన్ని దొంగిలించాలనిపిస్తుందని అన్నారు. రాధేశ్యామ్ షూటింగ్ సమయంలో ఆయన పంపించే ఫుడ్ డబ్బా కోసం అందరం ఎదురు చూసేవారని.. నాకు కూడా ప్రతిరోజూ ఎంతో రుచికరమైన వంటకాలు పంపించేవారు' అని చెప్పారు.
ఆమె ఇంకా మాట్లాడుతూ.. 'రాధేశ్యామ్ షూటింగ్‌కు సంబంధించిన ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి. కానీ వాటిలో నాకు ఎక్కువగా గుర్తుండిపోయింది ప్రభాస్ పంపించే భోజనమే. ఆయన పంపించే డబ్బా ఎప్పుడూ ప్రత్యేకంగా ఉండేది. ఎంతో ప్రేమగా అందరికీ ఆహారం పంపించేవారు. నాకు కూడా చాలా రకాల వంటకాలు తినిపించారు. ఆ ఆతిథ్యాన్ని ఎప్పటికీ మర్చిపోలేను' అని తెలిపారు. ఇదిలాఉంటే.. ప్రభాస్ షూటింగ్ సెట్స్‌లో తన సమచర నటులు, సాంకేతిక నిపుణులకు ఇంటి భోజనం పంపించడం కొత్త విషయం కాదు. ఇప్పటికే సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్, శ్రద్ధా కపూర్, పృథ్వీ రాజ్ సుకుమారన్ వంటి స్టార్లు ఆయన ఆతిథ్యానికి ఫిదా అయ్యారు. ఇప్పుడు పూజా హెగ్డే కూడా అదే విషయాన్ని మరోసారి ప్రస్తావించడంతో ప్రభాస్ అభిమానులు రాజు ఎక్కడ ఉన్నా రాజేరా అంటూ ఈ వ్యాఖ్యలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

అల్లు అర్జున్‌తో మలయాళ దర్శకుడు

## బసిల్ జోసెఫ్ సినిమా



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్ సినిమా చేయబోతున్నారనే వార్తలు గత కొంతకాలంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఇప్పటివరకు ఈ ప్రాజెక్టుపై అధికారిక ప్రకటన రాకపోయినా, తాజాగా బసిల్ జోసెఫ్ చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఈ వార్తలకు మరింత బలం చేకూర్చింది.

బసిల్ జోసెఫ్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఐకాన్ అని రాసి ఉన్న క్యాప్ ఫొటోను షేర్ చేశారు. ఈ ఒక్క పోస్టే ప్రస్తుతం టాలీవుడ్, మాలీవుడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 'ఐకాన్' అనేది అల్లు అర్జున్‌కు అభిమానులు పెట్టిన బిరుదు కావడంతో, ఈ పోస్ట్ ఆయనతో చేయబోయే సినిమాపై పరోక్షంగా ఇచ్చిన హింట్ అని నెటిజన్లు భావిస్తున్నారు. అల్లు అర్జున్, బసిల్ జోసెఫ్ కలిసి సినిమా చేయనున్నారనే ప్రచారం చాలా రోజులుగా సాగుతోంది. ఇటీవల అల్లు శిరీష్ వివాహ వేడుకలో బసిల్ జోసెఫ్ పాల్గొనడం కూడా ఈ ఊహాగానాలకు మరింత బలం ఇచ్చింది. ఇద్దరి మధ్య కథా చర్చలు ఇప్పటికే జరిగినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

వంటలతో కాలక్షేపం చేస్తున్న ..

## మా ఇంటి బంగారం

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకుంటున్న మార్పులు అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఒకప్పుడు తనకు వంట చేయడం పెద్దగా రాదని, కిచెన్‌లో



గడపడం కంటే షూటింగ్‌లు, కెరీర్‌పైనే ఎక్కువ దృష్టి పెట్టేదానినని చెప్పిన సమంత.. ఇప్పుడు పూర్తిగా మారినట్టు కనిపిస్తుంది. ప్రస్తుతం ఆమె రాయలసీమ సంప్రదాయ వంటకాలను నేర్చుకోవడంలో ఆసక్తి చూపుతున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సమంత సన్నిహితుల సమాచారం ప్రకారం, ప్రస్తుతం ఆమె ఇంట్లోనే ఎక్కువ సమయం గడుపుతూ రాయలసీమ ప్రత్యేక వంటకాలను నేర్చుకుంటున్నారట. ఘాటు రుచులు, ప్రత్యేకమైన మసాలాలు, సంప్రదాయ తయారీ విధానాలతో ప్రసిద్ధి చెందిన సీమ వంటలను ఎంతో ఆసక్తిగా నేర్చుకుంటూ, స్వయంగా తయారు చేసి రుచి చూస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె ప్రశాంతమైన కుటుంబ జీవితాన్ని ఆస్వాదిస్తూ, ఇంటి వాతావరణంలో ఎక్కువ సమయం గడుపుతున్నారు. దీంతో గతంలో చేయలేకపోయిన ఎన్నో విషయాలను ఇప్పుడు ఆసక్తిగా నేర్చుకుంటున్నారని సమాచారం. ప్రస్తుతం ప్రెగ్నెంట్‌గా ఉన్న సమంత బయట కార్యక్రమాలను తగ్గించి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విరామ సమయంలో వంటపై దృష్టి పెట్టడం ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఆరోగ్యకరమైన, ఇంట్లో తయారైన ఆహారం ఈ సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తూ, పోషకాహారంతో కూడిన సంప్రదాయ వంటకాలను నేర్చుకుంటున్నారని సన్నిహితులు చెబుతున్నారు. తెలుగు కుటుంబంలో కొత్త జీవితాన్ని ప్రారంభించిన తర్వాత తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, స్థానిక వంటకాలపై సమంతకు మరింత ఆసక్తి పెరిగిందని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా రాయలసీమ వంటకాల ప్రత్యేక రుచిని ఆమె ఎంతో ఇష్టపడుతున్నట్లు సమాచారం. కుటుంబ సభ్యుల కోసం స్వయంగా వంట చేసి వడ్డించడం ద్వారా కొత్త ఆనందాన్ని పొందుతున్నారని తెలుస్తోంది. ఇటీవల విడుదలైన 'మా ఇంటి బంగారం' చిత్రంలో ఓ ఇంటి కోడలిగా సమంత ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. సినిమాలో కుటుంబానికి అండగా నిలిచే పాత్రలో కనిపించిన ఆమె.. ఇప్పుడు నిజ జీవితంలో కూడా కుటుంబంతో కలిసి గడుపుతూ, వంటకాలు నేర్చుకోవడం ద్వారా మరో కొత్త కోణాన్ని పరిచయం చేస్తున్నట్లు అభిమానులు భావిస్తున్నారు.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737